www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 15   సంచిక : 67   బుధవారం, డిసెంబర్ 03, 2025 ,   పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## పార్లమెంటులో సర్ ఆందోళనలు

- ఉభయసభల్లో చర్చకు పట్టు
- గందరగోళం మధ్య లోక్‌సభ నేటికి వాయిదా



2లో

## 50 రోజుల్లో 2వేల మంత్రాల పఠనం

- కాశీ కుర్రాడు వేదమూర్తికి మోడీ ప్రశంసలు



**న్యూఢిల్లీ, 2 :** ఏళ్ల పండితుడు వేదమూర్తి దేవావ్రత్ మహేశ్ రేఖీపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. దండక్రామ పారాయాణాన్ని పూర్తి చేసిన క్రమంలో ఆ కుర్రాడిని ప్రధా ని మెచ్చుకున్నారు. శుక్ల యజు ర్వేదంలోని మధ్యాంధినిలో ఉన్న సుమారు 2000 మంత్రాలను ఆ యువకుడు పారాయణం చేశారు.

మిగతా2లో...

## ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది


తెలంగాణ ఏర్పాటుకు పునాది పడింది ఇక్కడే

తెలంగాణ ఇచ్చిన మన్మోహన్ పేరుతో ఎర్త్ వర్సిటీ

గ్రామాల్లో మంచి సర్పంచ్‌నే ఎన్నుకోండి

మంత్రులతో కలిసి పనిచేసే వారినే ఆదరించండి

కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి సిఎం రేవంత్ శంకుస్థాపన



**కొత్తగూడెం,డిసెంబర్ 2 :** ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్.. అందుకే దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు.

మిగతా2లో...

## పవన్ వ్యాఖ్యలను వక్రీకరించవద్దు

- జనసేన పార్టీ ప్రకటన విడుదల



**అమరావతి,డిసెంబర్ 2 :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వస్తోన్న విమర్శలపై జనసేన పార్టీ స్పందించింది. రైతులతో ముచ్చటిస్తూ చెప్పిన మాటలను వక్రీకరిస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం దృష్ట్యా పవన్ కల్యాణ్ మాటలను వక్రీకరించవద్దని

మిగతా2లో...

## అమిత్ షాతో లోకేశ్ తదితరుల భేటీ

మొంథా తుఫాన్ నష్టంపై వివరణ

త్వరగా సాయం కోరిన లోకేశ్

ఏవియేషన్ సిటీపై జీఎంఆర్ అధికారులతో చర్చ



2లో

## రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

అదృశ్యంపై కేసులో సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,డిసెంబర్ 2 :** రోహింగ్యా శరణార్థులను వెనకేసుకుని వచ్చేలా పిటిషన్ దాఖలు చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. రోహింగ్యాల అదృశ్యంపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టుకీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి..

మిగతా2లో...

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు

- నేడు ప్రధానిని ఆహ్వానించనున్న సిఎం రేవంత్
- వివిధ రాష్ట్రాల బాధ్యతలు మంత్రులకు అప్పగింత




**హైదరాబాద్,డిసెంబర్ 2 :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు ప్రధాన మంత్రి మోదీ సహా అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించా రు. దిల్లీ వెళ్తోన్న సీఎం రేవంత్‌రెడ్డి.. బుధవారం ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీతో భేటీ కానున్నారు. 'తెలంగాణ రైజింగ్-2025' సదస్సుకు రావాలని ప్రధానిని ఆహ్వానించను న్నారు. అనంతరం పలువురు కేంద్రమంత్రు లనూ సదస్సుకు ఆహ్వానించాను న్నారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గే సహా ఇతర కేంద్రమంత్రులను ఆహ్వానించనున్నారు.

మిగతా2లో...

## పవన్ జీ క్షమాపణలు చెప్పండి



లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్

సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్,డిసెంబర్ 2 :** ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్

మిగతా2లో...

## హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ పోరుబాట

- ఎనిమిది బృందాలతో ఆయా ప్రాంతాల్లో పరిశీలన
- నేటి నుంచి రెండ్రోజులు ఎనిమిది బృందాల పర్యటన
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్ 2 :** గ్రేటర్ పరిధిలోని రూ. 5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకు నేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు

మిగతా2లో...

## నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

- సోనియా, రాహుల్‌లకు అండగా మనమంతా ఉన్నాం
- రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పదేళ్లు పాలించినా ఒక్క ఎయిర్‌పోర్ట్ రాలే
- అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం
- పిసిసి సమావేశంలో సిఎం రేవంత్ కీలక ప్రసంగం

2లో



## అధిష్ఠానం ప్రకటిస్తే డీకే శివకుమార్ సీఎం అవుతాడు : సిద్ధరామయ్య



**కర్ణాటక,డిసెంబర్ 2 :** కర్ణాటకలో సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డికే శివకుమార్ మధ్య సీఎం కుర్చీ కోసం రాజుకున్న వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో.. కాంగ్రెస్ పార్టీ నష్ట నివారణ చర్యలకు పూనుకుంది. బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ ఏర్పాటు చేసి ఐక్యతను చాటుకోవాలని సూచించింది. దాంతో ఇప్పటికే సిద్ధరామయ్య ఇంట్లో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ ముగిసింది. ఇవాళ డీకే శివకుమార్ రెండో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ కూడా నిర్వహించారు.ఆ సమావేశం అనంతరం సిద్ధరామయ్య మీడియా తో మాట్లాడుతూ.. పార్టీ అధిష్ఠానం ప్రకటిస్తే డీకే శివకుమార్ సీఎం అవుతాడని అన్నారు. మా ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని, ఇద్దరం కలిసికట్టుగా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని చెప్పారు. ఇద్దరికీ హైకమాండ్ ఆదేశాలే శిరోధార్యమని, ఎవరు

మిగతా2లో...

# అమిత్ షాతో లోకేశ్ తదితరుల భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2 :** మొంథా తుఫాన్ ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్నే మిగిల్చింది.. ఇప్పటికే ప్రాథమిక అంచనాలపై కేంద్రానికి నివేదిక చేరగా.. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో సమావేశమయ్యారు. మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ నష్టం జరిగిందని వివరించారు. ఈ నేపథ్యంలో తుపాను నష్టాలపై మంత్రి నారా లోకేష్ పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మంత్రి లోకేష్, రాష్ట్ర హోంమంత్రి అనిత ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావం, పునరావాస చర్యలు, నష్టపరిహారం అవసరాలపై సమగ్ర వివరాలు లోకేష్ అందించారు. తుపాను వల్ల మొత్తం రూ.6,352 కోట్ల నష్టం జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నివేదికలో పేర్కొంది.మొంథా తుపాను మొత్తం 3,109 ప్రభావిత గ్రామాల్లో ప్రభావం చూపించింది.. తుపాను తీరం దాటి సమయం: అక్టోబర్ 28 రాత్రి, కాకినాడ సమీపంలో గాలి వేగం గంటకు 100 కి.మీ వేగంతో ఉంది. అయితే, పునరావాస చర్యల్లో 1.92 లక్షల మందిని 2,471 శిబిరాలకు తరలించాం. తుఫాను అనంతరం ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున వెంటనే రూ.3,000 చొప్పున తక్షణ ఆర్థిక సాయం పంపిణీ చేసింది. అదేవిధంగా, కూలిన చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ, తాగునీటి సరఫరా వంటి అత్యవసర చర్యలు చేపట్టినట్లు లోకేష్ వివరించారు. అత్యవసర అవసరాల నిమిత్తం రూ.60 కోట్లు ప్రభుత్వ ఖజానా నుంచి విడుదల చేసినట్లు తెలిపారు. ఇదిలావుంటే దిల్లీలో ఏపీ మంత్రి లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరున్న జీఎంఆర్ సంస్థకు చెందిన సీనియర్ అధికారులతో మంత్రి లోకేశ్ మంగళవారం భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఎడ్యుసిటీని జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల.. విద్య, శిక్షణకు హబ్‌గా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి గేమ్ ఛేంజర్‌గా మారడంతో పాటు ఏపీ ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేయనుంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది కూడా పాల్వలంచోలనే అని అన్నారు. రాష్ట్ర ప్రజల చిరాకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. భద్రాచలం రాముల వారి సాక్షిగా చెబుతున్నా.. అన్ని జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. పాలనకు ఆయువుపట్టయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లా మంత్రుల చేతుల్లోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం అన్నారు. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు ఉండాలి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయని అన్నారు. రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం. సర్పంచ్ ఎన్నికల్లో మంత్రులు, తుమ్మల, భట్టి, పొంగులేటితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించే వారిని ఎన్నుకోండని సీఎం విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కు కంచుకోట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్ కు అండగా నిలబడిందన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడ్డవే పాల్వంచలోనేనని చెప్పారు. 60 ఏండ్లు ఉద్యమం నడవడానికి కారణం ఈ పాల్వంచనే అని చెప్పారు. కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమి ఇచ్చారని చెప్పారు. దేశంలో వ్యవసాయం అభివృద్ధికి కారణం కాంగ్రెస్ అన్నారు రేవంత్. నాగార్జున సాగర్,శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నెహ్రూ కట్టినవేనని తెలిపారు. ఈ పదేళ్లలో ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కృష్ణా,గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా తడవాలన్నారు. ఎడ్యుకేషన్ కు సంబంధించి ప్రతీ అవకాశాన్ని జిల్లాకు ఇస్తున్నామన్నారు. పదేండ్లు పాలించినోళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదన్నారు. సర్కార్ ఏ సంక్షేమ పథకం మొదలు పెట్టినా..ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని.. సన్నబియ్యం,రేషన్ పంపిణీ ఈ జిల్లా నుంచే ప్రారంభించామన్నారు. మీ ఓటే ఆయుధంగా మారి ప్రజాపాలన అందిస్తుందన్నారు. మంచోడినే సర్పంచ్ గా ఎన్నుకోవాలని.. మందుకో..డబ్బుకో ఓటేస్తే ఊరు మునుగుతుందని సూచించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల పొంగులేటి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపిలు పాల్గొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

**హైదరాబాద్,డిసెంబర్ 2 :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరి పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. సీఎం మాట్లాడుతూ.. గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు.. నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించడం మోదీ ప్రభుత్వ లక్ష్యపూర్వక చర్యే అని విమర్శించారు. ఓటు చోరీపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా విచ్చలవిడిగా కేసులు తెరపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విలువలను కాపాడే బాధ్యత అందరిదినని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు మద్దతుగా నిలబడే తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్దరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఆయన పునరుద్ఘాటించారు. మంగళవా రం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు. డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచ స్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ – 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు. కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమల ను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే అభివృద్ధి ప్రణాళికలపై మాట్లాడుతూ.. నాచారం ప్రాంతంలోని పరిశ్రమలను పట్టణం వెలుపలకు మార్చాలని, ఇందుతో మధ్యతరగతి కుటుంబాలు భూములు కొనుగోలు చేయగలవని, పేదలకు అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.తాను సీఎం అయ్యే ముందు కొంతమంది పై కోపం ఉన్నా, ఇప్పుడు పనిపై దృష్టి పెట్టి సైలెంట్‌గా ముందుకు సాగుతున్నానని చెప్పారు. కాంగ్రెస్‌లో విభిన్న మనస్తత్వాలు ఉన్నప్పటికీ, మంచి అభిప్రాయం, మంచి ఉద్దేశాలు మాత్రం ఏకం గా ఉండాలని సూచించారు. ఇక చివరలో.. రాహుల్ గాంధీని ప్రధాని చేయాల్సిన బాధ్యత మనదే. నేను సీఎం కావచ్చు, కానీ ఆ పదవులు పొందడం నిజమైన కష్టమే. ఆ విలువ మీకు తెలుసు. అందరం కలిసే పని చేసినప్పుడే కాంగ్రెస్ బలపడుతుందని అన్నారు. టిపిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజనిర్ధారణ బృందాలను నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్ఆర్ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు.ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు పర్యటించనున్నాయి. అక్కడ స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకొని వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచనున్నారు. వీటితో పాటు అక్కడి పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేమి చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాలం డిమాండ్లను ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు అక్కడ పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును ప్రభుత్వం కేటాయించిన తీరును వాటిని అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు కట్టబెట్టిన అంశాన్ని, వాటి ఉద్దేశాలను పార్టీ నేతల బృందాలు ప్రస్తావించనున్నాయి.డిసెంబర్ 3, 4 తేదీల్లో హిల్ట్ పాలసీ స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. ఇందులో భాగంగా..క్లస్టర్–1లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో మాజీమంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించనున్నారు.క్లస్టర్–2లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు.క్లస్టర్–3లో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి నేతృత్వంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుతో కూడిన బృందం మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తారు. క్లస్టర్–4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు.

# పార్లమెంటులో సర్ ఆందోళనలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 2 :** ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళనకు దిగడంతో పార్లమెంట్ ఉభయసభలు దద్దరిల్లాయి. ఓట్ చోరీ, గద్దీ చోరీ అంటూ ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు చేశారు. ఫలితంగా ఉభయసభల్లో గందరగోళం నెలకొన్నది. లోక్‌సభ ను కంట్రోల్ పెట్టేందుకు స్పీకర్ ఓంబిర్లా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో స్పీకర్ ముందుగా సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమైనా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో మధ్యాహ్నం 2 గంటల వరకు సభ వాయిదా పడింది. మధ్యాహ్నం రెండు గంటలకు సభ పునఃప్రారంభ మైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు. గందరగోళం కొనసాగింది. దాంతో స్పీకర్ సభను బుధవారానికి వాయిదా వేశారు. అంతకుముందు ప్రతిపక్ష సభ్యులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి ఓట్లు దోచిపెట్టే పని చేస్తున్నదని విమర్శించారు.

# 50 రోజుల్లో 2వేల మంత్రాల పఠనం

(మొదటి పేజీ తరువాయి)

వరుసగా 50 రోజుల్లో ఆ మంత్రాలను అతను వల్లించాడు. ఇదో గొప్ప ఘనత అని ప్రధాని మోదీ తన ప్రశంసలో పేర్కొన్నారు. రాబోయే తరాలు ఈ అద్భుత ఘనతను గుర్తుంచుకుంటాయని అన్నారు. భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఆ కుర్రాడు సాధించిన ఘనతను గర్విస్తారన్నారు. ఎటువంటి అవరోధాలు లేకుండా శుక్ల యుజుర్వేదంలోని 2 వేల మంత్రాలను ఆ యువకుడు పఠించినట్లు చెప్పారు. కాశీ నియోజకవర్గానికి చెందిన ఆ కుర్రాడు ఆ పవిత్ర పట్టణంలో అసాధారణ ఫీట్‌ను సాధించడం పట్ల సంతోషంగా ఉందని ప్రధాని అన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో మోదీ మెసేజ్ చేశారు. ఆ కుర్రాడికి సపోర్టు ఇచ్చిన కుటుంబసభ్యులకు, పండితులుకు, సంస్థలకు ప్రధాని థ్యాంక్స్ తెలిపారు. మరో వైపు హర్యానాలోని జాజర్‌లో ఉన్న సిద్ధ బాబా పాల్‌నాథ్ ఆశ్రమాన్ని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సందర్శించారు. ప్రాణ ప్రతిష్ట, ఆత్మ భండార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. సనాతన సంస్కృతి, మానవ పరిణామ క్రమంలో దాని ప్రభావాన్ని ఆయన తన ప్రసంగంలో తెలిపారు.

# పవన్ వ్యాఖ్యలను వక్రీకరించవద్దు

(మొదటి పేజీ తరువాయి)

జనసేన పార్టీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కోనసీమ జిల్లాలో దెబ్బతిన్న కొబ్బరి చెట్లను పరిశీలించేందుకు అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గోదావరి జిల్లాలు అన్నపూర్ణగా భాసిల్లుతున్నాయి. రాష్ట్రం విడిపోవడానికి కారణం వీటి పచ్చదనమే. నిత్యం పచ్చగా ఉంటుందని తెలంగాణ నాయకులంతా అంటారు. ఇప్పుడు కొబ్బరికి దిష్టి తగిలినట్లుంది అని పవన్ వ్యాఖ్యానించారు.

## రోహింగ్యాలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం పలకాలా?

(మొదటి పేజీ తరువాయి)

న్యాయస్థానం అసాధారణ రక్షణలు కల్పించాలా అని ప్రశ్నించింది. రోహింగ్యాలు అదృశ్యమవుతున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా 'వారికి రెడ్‌కార్పెట్ వేసి.. ఆహ్వానించాలని మీరు కోరుకుంటున్నారా' అని పిటిషనర్‌ను సూటిగా ప్రశ్నించింది. రోహింగ్యాలు సొరంగ మార్గాల ద్వారా భారత్‌లోకి వచ్చి.. ఆహారం, ఆశ్రయం వంటి హక్కులను డిమాండ్ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. 'ఉత్తర భారతదేశంలో మనకు చాలా సున్నితమైన సరిహద్దు ఉంది. చొరబాటుదారులు చట్టవిరుద్ధంగా ప్రవేశిస్తే.. వారిని ఇక్కడ ఉంచాల్సిన బాధ్యత మనకు ఉందా?' అని వ్యాఖ్యానించింది.

# తెలంగాణ....

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు పలువురు మంత్రులు గురువారం వివిధ రాష్ట్రాలకు వెళ్లి సీఎంలను ఆహ్వానించనున్నారు. రాష్ట్ర ఎంపీల బృందం.. దిల్లీ సీఎం, కేంద్రమంత్రులు, గవర్నర్లను ఆహ్వానించనుంది. ఈ మేరకు మంత్రులకు ఆహ్వాన బాధ్యతలను అప్పగించారు. ఇందులో భాగంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి – జమ్ముకశ్మీర్, గుజరాత్ రాష్ట్రాలకు వెళ్లి సిఎంలను ఆహ్వానిస్తారు. దామెదర్ రాజనర్సింహ – పంజాబ్, హరియాణాలకు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి – ఆంధ్రప్రదేశ్ శ్రీధర్‌బాబు – కర్ణాటక, తమిళనాడు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి – ఉత్తర్‌ప్రదేశ్, పొన్నం ప్రభాకర్ – రాజస్థాన్ కొండా సురేఖ – ఛత్తీస్‌గఢ్, సీతక్క – పశ్చిమ బెంగాల్, తుమ్మల నాగేశ్వరరావు – మధ్యప్రదేశ్, జూపల్లి కృష్ణారావు – అస్సాం, వివేక్ – బిహార్, వాకిటి శ్రీహరి – ఒడిశా, అడ్లూరి లక్ష్మణ్ – హిమాచల్‌ప్రదేశ్, మహ్మద్ అజారుద్దీన్ –మహారాష్ట్ర సీఎంను ఆహ్వానించనున్నారు.

# పవన్ జీ క్షమాపణలు చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయా లతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు.

# అధిష్ఠానం ప్రకటిస్తే డీకే శివకుమార్ సీఎం అవుతాడు : సిద్ధరామయ్య

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పుడు ఏ పదవిలో ఉండాలనే విషయాన్ని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని సిద్ధరామయ్య తెలిపారు.సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య సీఎం పదవి కోసం విభేదాలు నెలకొన్నాయని గత కొన్ని రోజులుగా ప్రచారం జరిగింది. ఒక దశలో సీఎం, డిప్యూటీ సీఎం సోషల్ మీడియాలో పోటీపోటీగా పోస్టులు పెట్టుకునే స్థాయికి గొడవ చేరింది. ఈ క్రమంలో రంగంలోకి దిగిన హైకమాండ్ ఆదేశాలతో నేతలిద్దరూ వెనక్కి తగ్గారు. హైకమాండ్ సూచన మేరకు బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లు నిర్వహించారు.

# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మగ్గిడి స్వరూప శ్రీనివాస్...!!


**మీ ఓటు ద్వారా గ్రామ అభివృద్ధి చేసే అవకాశం కల్పించండి.**



**గోదావరిఖని డిసెంబర్ 02 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో మూర్ మూర్ సర్పంచ్ అభ్యర్థిగా మగ్గిడి స్వరూప శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, అభిమానులు ర్యాలీగా భాగస్వామ్యం కావడంతో నామినేషన్ కేంద్రం వద్ద ఎన్నికల సందడి నెలకొంది. అభిమానులు ఘన స్వాగతం పలికారు.నామినేషన్ అనంతరం స్వరూప శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే నా ధ్యేయం. పారదర్శక పాలన, పేదల సంక్షేమం, ప్రాథమిక సౌకర్యాల కల్పన నా ప్రాధాన్యాలు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉంటాను. మీ ఆశీస్సులు, మీ ఓటు నాకు శక్తిగా నిలుస్తాయి" అని అన్నారు.ఈ సందర్భంగా మగ్గిడి స్వరూప శ్రీనివాస్ విజయం కోసం గ్రామ ప్రజలు, మహిళా సంఘాలు, యువత భారీ సంఖ్యలో హాజరై మద్దతు ప్రకటించారు.

# పారదర్శకమైన ప్రజాసేవ అందిస్తా...!!

**అంతర్గాం సర్పంచ్ అభ్యర్థి ఆలకుంట సంజీవ్.**





**గోదావరిఖని డిసెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)** అంతర్గం మండల కేంద్రంలో ఆలకుంట సంజీవ్ సర్పంచ్ నామినేషన్ దాఖలు చేశారు. సంజీవ్ తన అనుచరుల తో కలిసి నామినేషన్ వేశారు.మీడియాతో మాట్లాడారు. డిగ్రీ చేసిన తాను పారదర్శకమైన ప్రజాసేవ అందిస్తా అని తెలిపారు. అంతర్గాం గ్రామ అభివృద్ధికై అహర్నిశలు పాటుపడతా అని అన్నారు. తనని సర్పంచ్ గా ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాల అవకాశం కోసం కృషి చేస్తా అని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తా అని అన్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నిత్య పారిశుద్ధ్య కార్యక్రమాలు బలపరుస్తానని అన్నారు. అంతర్గత రోడ్లు, మంచినీటి సౌకర్యం, లైటింగ్ వ్యవస్థ మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు.

# ఏడవ వార్డు సభ్యునిగా నామినేషన్ దాఖలు చేసిన కుర్ర రిషి...!!

**ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తా.**



**గోదావరిఖని డిసెంబర్ 02 (పీపుల్స్ న్యూస్):** టి టి ఎస్ అంతర్గాం ఏడవ వార్డు సభ్యునిగా నామినేషన్ దాఖలు చేసిన కుర్ర రిషి. తన అనుచరులతో కలిసి అంతర్గాం మండల కేంద్రం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఏడవ వార్డు సభ్యునిగా ఎన్నికల నామినేషన్ దాఖలు చేసిన రిషి మాట్లాడుతూ నేను విద్యావంతున్ని,7 వార్డు కి పారదర్శకమైన ప్రజాసేవ అందిస్తా అని తెలిపారు. వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, అందరికీ అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తాను అని అన్నారు .సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నిత్య పారిశుద్ధ్య కార్యక్రమాలు చేస్తానని అన్నారు. అలాగే వార్డులో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకుంటా అని అన్నారు.

# "వెన్నెల" మనసుతో సర్పంచ్ నామినేషన్!!

**పారదర్శకమైన ప్రజాసేవ అందిస్తా**
**ఎల్కలపల్లి అభివృద్ధికై అహర్నిశలు పాటుపడతా**
**ఎన్టీపిసి సిఎస్ఆర్ నిధులు రాబట్టడానికి పోరాటం చేస్తా**
**రాజకీయాల్లో మహిళలను ఆదరించండి**
**వడ్లకొండ వెన్నెల సర్పంచ్ పోటీదారు**




**గోదావరిఖని డిసెంబర్ 02 (పీపుల్స్ న్యూస్)** వెన్నెల మనసుతో సర్పంచ్ నామినేషన్ దాఖలు చేశారు ప్రముఖ స్వచ్ఛంద సేవకురాలు, ఇది మన హక్కు నిర్వాహకురాలు వడ్లకొండ వెన్నెల తన అనుచరులతో కలిసి ఎల్కలపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ దాఖలు చేసిన ఆమె మీడియాతో మాట్లాడారు. డిగ్రీ చేసిన తాను పారదర్శకమైన ప్రజాసేవ అందిస్తా అని తెలిపారు. ఎల్కలపల్లి గ్రామ అభివృద్ధికై అహర్నిశలు పాటుపడతా అని అన్నారు. తనని సర్పంచ్ గా ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాల అవకాశం కోసం కృషి చేస్తా అని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఎన్టిపిసి సిఎస్ఆర్ నిధులు రాబట్టడం కోసం పోరాటం చేస్తానని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నిత్య పారిశుద్ధ్య కార్యక్రమాలు బలపరుస్తానని అన్నారు. అంతర్గత రోడ్లు, మంచినీటి సౌకర్యం, లైటింగ్ వ్యవస్థ మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాల్లో మహిళలను ఆదరించండి అని గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

# ప్రజల ఆశీర్వాదంతో నామినేషన్ దాఖలు చేసిన గీట్ల శంకర్ రెడ్డి..!!!







**టిటిఎస్ అంతర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా..**

**గోదావరిఖని డిసెంబర్,2 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టిటిఎస్ సర్పంచ్ అభ్యర్థిగా గిట్లా శంకర్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద ఎత్తున అనుచరులు, అభిమానుల నడుమ డబ్బు చప్పులతో బారి ర్యాలీగా బయలుదేరిన శంకర్ రెడ్డి, డప్పులు, వాయిద్యాలు, తన సన్మానాల మధ్య రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకొని నామినేషన్ పత్రాలు సమర్పించారు.నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన టి టి ఎస్ అంతర్గాం అభివృద్ధే నా ధ్యేయం. గ్రామ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తాను. పేదల సంక్షేమం, విద్య, రోడ్లు, తాగునీరు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెడతా. మీ ఆశీస్సులు నాకు బలం అంటూ గ్రామ ప్రజలను ఆశీర్వదించాలని కోరారు.ర్యాలీలో పాల్గొన్న స్థానిక యువకులు, పెద్దలు శంకర్ రెడ్డికి మద్దతు ప్రకటించారు. నామినేషన్ కేంద్రం వద్ద భారీ జనసమూహం, పూలమాలలు, జయజయధ్వానాలతో ఎన్నికల సందడి నెలకొంది.

# ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా జరగాలి...!!!

**అంతర్గం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్**
**నామినేషన్ కేంద్రాల పరిశీలించిన ఎమ్మార్వో..**
**ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు**
**అభ్యర్థులు, అందరూ సహకరించాలి.**

**గోదావరిఖని డిసెంబర్ 02 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం లో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, సమస్యలేకుండా సాగాలనే ఉద్దేశంతో అంతర్గాం తాహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మండల పరిధిలోని 04 నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో నామినేషన్ స్వీకరణ నిర్వహణ, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు.నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులను ప్రశ్నించిన తాహసిల్దార్, ఎన్నికల నియమాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అభ్యర్థులు, అనుచరులు ఎలాంటి అల్లర్లు, గుంపులు, శబ్ద పరికరాలు ఉపయోగించకుండా నియమావళిని పాటించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా జరగాలి. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు అభ్యర్థులు, అధికారులు అందరూ సహకరించాలి. ఎవరికీ అన్యాయం జరగకుండా నామినేషన్ ప్రక్రియను పర్యవేక్షిస్తాం అని తెలిపారు.పరిశీలనలో మండల అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.










# సర్పంచ్ నామినేషన్లతో అంతర్గాం లో మొదలైన రాజకీయ వేడి..!!









**గోదావరిఖని డిసెంబర్ 02 (పీపుల్స్ న్యూస్):** అంతర్గాం మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ 3 రోజుల నుండి ఉత్సాహంగా జరిగింది. ఉదయం నుంచే అభ్యర్థులు తమ అనుచరులతో భారీ ర్యాలీలు, బైక్ ర్యాలీలతో నామినేషన్ కార్యాలయానికి తరలివచ్చారు. డప్పు చప్పుళ్ల వాయిద్యాలు, పూలమాలలు, ఆశీర్వాదాలతో రాజకీయ రంగు పులముకుంది.ఇప్పటి వరకు వచ్చిన సమాచారం ప్రకారం సర్పంచ్అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి కోసం మా సంకల్పం స్పష్టంగా ఉంది. ప్రజలు మాకు విశ్వాసం ఇచ్చారు. గ్రామాన్ని మోడల్ గ్రామంగా మారుస్తాం" అన్నారు.

ప్రజల మద్దతుతో శుభ పాలన అందించడానికి సిద్ధంగా ఉన్నాం" అని పేర్కొన్నారు.స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేసి ఎన్నికల పోటీని మరింత ఆసక్తికరంగా మార్చారు.నామినేషన్ కేంద్రం వద్ద పోలీసు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఏ అపశ్రుతి చోటు చేసుకోకుండా ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ బోయ వెంకట్ తెలిపారు. అలాగే అంతర్గాం ఎంపీడీవో వేముల సుమలత, అంతర్గాం ఎమ్మార్వో లు మండలంలోని నామినేషన్ సెంటర్లను పర్యవేక్షించారు.నామినేషన్ ప్రక్రియలో రద్దీని తగ్గించేందుకు అధికారులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.

# వ్యక్తి మృతికి కారణమైన నలుగురు నింధితులకు జీవిత ఖైది

**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 02, (పీపుల్స్ న్యూస్ ) :** ఓ వ్యక్తి మృతికి కారణమైన నలుగురు నింధితులకు జీవిత ఖైదితో పాటు ఒక్కొక్కరికి 1000 జరిమానా న్యాయస్థానం విధించింది. వివరాల ప్రకారం..... , జగద్గిరిగుట్టలోని లెనిన్ నగర్‌లోని గృహిణి బొగ్గోళ్ల జ్యోతి (21) నుండి పిసి 793 చిరంజీవి ద్వారా పిసి 793 ద్వారా ఫిర్యాదు అందింది. ఆమె తల్లిదండ్రులు పసుపుల ఆంజనేయులు , సరస్వతి, ఆమె అత్త లావని లెనిన్ నగర్‌లో నివసిస్తున్నారని ఆమె పేర్కొంది. 2021 ఆగస్టు 12న ఫిర్యాదుదారుడి తల్లికి గంగులు నుండి ఫోన్ కాల్ వచ్చింది, అతను, అతని తండ్రి మాసయ్య , కుటుంబ సభ్యులు ఆంజనేయులును కొడుతున్నారని, ఆంజనేయులు వల్లే గంగులు తల్లి చనిపోయిందని ఆరోపించారని తెలిపారు. ఫిర్యాదుదారు , ఆమె భర్త తన తండ్రిని కొట్టవద్దని కోరినప్పుడు, అతను మళ్ళీ ఫోన్ చేసి ఆంజనేయులు చేతులు, కాళ్ళు , దంతాలు విరిచినట్లు చెప్పాడు. కాల్ సమయంలో, వారు యాదమ్మ , ప్రవీణ్ పవన్ అలియాస్ లడ్డు "కొత్తండి రా, కొట్టండి రా" అని అరుస్తున్నట్లు వినిపించారు. గంగులు స్నేహితుడు శివ అలియాస్ చింటు ఫోన్ చేసి, ఆంజనేయులును చంపినట్లు తెలియజేసి, మృతదేహాన్ని తీసుకురావడానికి ఆటో తీసుకురావాలని కోరారు. ఫిర్యాదుదారు, ఆమె భర్త, ఆమె తల్లి , ఆటో డ్రైవర్ సుదర్శన్ సుమారు 03:00 గంటలకు దయానంద్ నగర్‌లోని సూరారంలోని మైసయ్య ఇంటికి చేరుకున్నారు, అక్కడ తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో ఆంజనేయులు చనిపోయి పడి



ఉన్నట్లు వారు కనుగొన్నారు. యాదమ్మ (మూడు నెలల క్రితం) అంతకు ముందు జరిగిన మరణంపై అనుమానం కారణంగా, గంగులు, శివ, యాదమ్మ, పవన్ అలియాస్ లడ్డు , ఇతరులు కుట్ర పన్ని ఆంజనేయులును హత్య చేశారని ఆరోపించారు. అందువల్ల, ఫిర్యాదుదారుడు అవసరమైన చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరారు.దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నింధితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. పోలీస్ ఇన్స్పెక్టర్ పి.రమణ రెడ్డి అన్ని సంబంధిత ఆధారాలను సేకరించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో పోలీసులు , అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి. విజయ రెడ్డి ప్రాసిక్యూషన్ సాక్షులను సంబంధిత మెటీరియల్ ఆధారాలను హాజరుపరిచారు. విచారణ పూర్తయిన తర్వాత కేసు విచారణ , పరిష్కారం కోసం మేడ్చల్‌లోని జి. భానుమతి 2వ ఎడీజే కోర్టు తీర్పును ప్రకటించి నింధితులకు శిక్ష విధించారు.

బుధవారం, డిసెంబర్ 03, 2025
హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక



# మీ ఓటుతో గ్రామ అభివృద్ధి చేసే అవకాశం కల్పించండి..!!!

**టీటీఎస్ అంతర్గాం సర్పంచ్ అభ్యర్థి ఆలకుంట మల్లేష్**





**గోదావరిఖని డిసెంబర్ 02 (పీపుల్స్ న్యూస్):**టీటీఎస్ అంతర్గాం సర్పంచ్ అభ్యర్థిగా ఆలకుంట మల్లేష్ నామినేషన్ దాఖలు చేశారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీగా మహిళలు యువతీ యువకులు కలిసి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం నామినేషన్ పత్రాలు సమర్పించారు. మీడియాతో మాట్లాడిన మల్లేష్ "మన గ్రామ అభివృద్దే నా ధ్యేయం. ప్రజల ఆశలను నెరవేర్చేలా, పారదర్శక పాలన అందించేలా కృషి చేస్తా. నీటిపారుదల, రోడ్లు, విద్య, ఉద్యోగావకాశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం నా సంకల్పం" అన్నారు.నామినేషన్ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై మల్లేష్‌కు మద్దతు తెలిపారు.

# గ్రామ అభివృద్ధికి పునాది సర్పంచ్ ఎన్నిక!!

**- నూటికి నూరు శాతం ఓటింగ్ తప్పనిసరి**
**- జంగపెల్లి సాగర్**



**గోదావరిఖని డిసెంబర్ 02 (పీపుల్స్ న్యూస్):** గ్రామ అభివృద్ధికి పునాది అయిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సామాజిక కార్యకర్త జంగపెల్లి సాగర్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, ముఖ్యంగా సర్పంచ్‌ను ఎన్నుకునే ప్రక్రియలో పౌరులందరూ చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సర్పంచ్ ఎన్నిక అనేది కేవలం ఒక తంతు కాదు, మన గ్రామం యొక్క తదుపరి ఐదేళ్ల అభివృద్ధిని నిర్ణయించే కీలకమైన ఘట్టం. మన తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారానికి సరైన నాయకుడిని ఎన్నుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది, అని సాగర్ తెలిపారు. ఎలాంటి భయాలు, ప్రలోభాలకు లొంగకుండా, గ్రామానికి సేవ చేయాలనే నిబద్ధత ఉన్న నిజాయితీ గల అభ్యర్థికి ఓటు వేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్క ఓటు గ్రామానికి మేలు చేస్తుందని గుర్తించాలి. యువత ఈ ఎన్నికల్లో మరింత చైతన్యంతో పాల్గొని, ఓటు వేయడం ద్వారా మార్పుకు నాంది పలకాలి అని ఆయన సందేశం ఇచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో నూటికి నూరు శాతం ఓటింగ్ నమోదయ్యేలా ప్రతి పౌరుడు కృషి చేయాలని జంగపల్లి సాగర్ కోరారు.

# ఆ జ్ఞాపకాలు కలకాలమెలా?!


దీర్ఘకాలిక జ్ఞాపకాలను ఏర్పరచడానికి మెదడులో దశల వారీగా చర్యలు జరుగుతాయి. ఇందులో పరమాణువులు క్రమపద్ధతిలో పనిచేస్తూ కొన్ని పొరలుగా వీటిని దాస్తాయి. మెదడులోని థలామస్, కార్టెక్స్, జీన్ రెగ్యులేటర్ల మధ్య సమన్వయం ద్వారా ఇది సాధ్యమవుతుందని న్యూయార్క్‌లోని రాక్‌ఫెల్లర్ విశ్వవిద్యాలయ పరిశోధన అధ్యయనం వెల్లడించింది.దీర్ఘకాలిక జ్ఞాపకాలను ఏర్పరచడానికి మెదడులో దశల వారీగా చర్యలు జరుగుతాయి. ఇందులో పరమాణువులు క్రమపద్ధతిలో పనిచేస్తూ కొన్ని పొరలుగా వీటిని దాస్తాయి. మెదడులోని థలామస్, కార్టెక్స్, జీన్ రెగ్యులేటర్ల మధ్య సమన్వయం ద్వారా ఇది సాధ్యమవుతుందని న్యూయార్క్‌లోని రాక్‌ఫెల్లర్ విశ్వవిద్యాలయ పరిశోధన అధ్యయనం వెల్లడించింది. వర్చ్యువల్ రియాలిటీ ద్వారా నేర్చుకోవడం అన్న సందర్భాన్ని వీళ్లు తీసుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక వ్యవస్థలోకి ఎలుకలను పంపి వాటిని గమనిస్తూ దీన్ని నిర్వహించారు.అక్కడి విషయాలను మెదడు ఎలా గ్రహించి, జ్ఞాపకం పెట్టుకుంటున్నది అన్న దాని మీద వీళ్లు పనిచేశారు. అంటే మెదడు ఒక సంఘటనను లేదా విషయాన్ని తీసుకోవడం, దాన్ని పదిల పరచడం లాంటి పనులు ఎలా చేస్తాయి, ఆ వ్యవస్థ పనితీరు ఏంటి అన్నది అర్థం చేసుకోగలిగారు. ఇక్కడ పనిచేసే ఒక్కో పరమాణువూ ఒక్కో కాల పరిమితికి సంబంధించిన సమాచారాన్ని భద్రపరుస్తుంది. అది తర్వాతి అణువుతో అనుసంధానమవుతూ ఉంటుంది. ఈ వరుసే దీర్ఘకాలిక జ్ఞాపకాలను ఏర్పరచడానికి సహకరిస్తుంది.మెదడులోని వివిధ ప్రాంతాల్లో ఉండే మాలిక్యులర్ టైమర్లు వీటిని యాక్టివేట్ చేస్తూ ఉంటాయి. అయితే ఏది చాలా రోజులు గుర్తు పెట్టుకుంటాం, ఏది కొంత కాలం తర్వాత మర్చిపోతాం అన్నదాన్ని మెదడులోని థలామస్ అనే ప్రాంతం బాధ్యత తీసుకుంటుంది. రోజువారీ సంఘటనలన్నీ వడబోసి కార్టెక్స్ అని పిలిచే మరో చోటికి పంపుతుంది. అక్కడ కొన్ని ఈ అణువుల్లో ఉన్న సమాచారం ద్వారా, రుచి, వాసన, లేదా అనుభూతి ద్వారా ఉత్తేజితమవుతాయి. అలా వాటిని జ్ఞప్తికి తెచ్చుకోగలుగుతాం.అయితే మెదడులోని మూడు ప్రత్యేక రకాల పరమాణువులు ఇలా జ్ఞాపకాలను దాచేందుకు కాకుండా, వాటిని తాజాగా ఉంచేందుకు పనిచేస్తాయని కూడా దీని ద్వారా కనిపెట్టారు. వీటిలో రెండు రకాలు థలామస్‌లో ఉంటే, ఒకటి మాత్రం కార్టెక్స్‌లో పనిచేస్తుంది. వీటి ద్వారా సరిగ్గా సంశ్లేషణ జరగకుండా, బలపడని విషయాలను మాత్రం మనం మర్చిపోతుంటామట. అయితే ఒక పని మళ్లీ మళ్లీ చేయడం ద్వారా కూడా అది దీర్ఘకాలిక జ్ఞాపకాల్లోకి వెళ్లిపోతుంది. ఈ రీసెర్చ్ అల్జీమర్స్‌లాంటి వ్యాధుల చికిత్సకు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి















**ముత్తంగిలో మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

**పటాన్ చెరు, డిసెంబర్ 02, (పీపుల్స్ న్యూస్ ) :** అభివృద్ధి కార్యక్రమాల అంశంలో పరిశ్రమలు తమ సామాజిక సేవ పథకం ద్వారా మరిన్ని నిధులు కేటాయించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగిలో శాండ్విక్ పరిశ్రమ సౌజన్యంతో కోటి రూపాయలతో చేపట్టిన ఆర్వో వాటర్ ఏటీఎం, బయో కంపోసిట్ కేంద్రం, అంగన్వాడి ప్రాథమిక పాఠశాలలపై ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్, సోలార్ స్ట్రీట్ లైట్స్, ఎలక్ట్రిక్ చెత్త సేకరణ ఆటోలను ఆయన ప్రారంభించారు. అనంతరం ముత్తంగి డిఎన్ కాలనీ నుండి పాశమైలారం 100 ఫీట్ల రహదారి వరకు రెండు కోట్ల పదిలక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి , బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముత్తంగి అభివృద్ధి కోసం శాండ్విక్ పరిశ్రమ అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమల సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, శాండ్విక్ పరిశ్రమ సిఎస్ఆర్ రెడ్డి రవి అరోరా, సీనియర్ నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం మండల ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే నా లక్ష్యం..!!





**ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్. సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సిబ్బందితో సమీక్ష.**

**గోదావరిఖని డిసెంబర్ 02 (పీపుల్స్ న్యూస్):** అంతర్గాం తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తిచేసుకున్న సందర్భంగా తూము రవీందర్ పటేల్ మంగళవారం ఎమ్మార్వో కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి సంవత్సరం కాలంలో నిర్వహించిన అభివృద్ధి, ప్రజాసేవ కార్యక్రమాలపై సమీక్ష చేపట్టారు.తాసిల్దార్ రవీందర్ పటేల్ మాట్లాడుతూ గత సంవత్సరంగా అంతర్గాం మండల ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన పరిపాలన అందించడానికి కృషి చేశాము. ప్రజల సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేందుకు కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాం. భూసంకల్పన, ఆదాయ ధృవపత్రాలు, కుల ధృవపత్రాలు, రేషన్ కార్డులు, రైతు సమస్యల పరిష్కారంలో గణనీయమైన పురోగతి సాధించాం" అని తెలిపారు.ప్రజల ఆశీర్వాదాలు, సిబ్బంది సహకారం, పై అధికారుల మార్గదర్శకాలు ఉన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు లోనూ ఇదే ధోరణిలో ప్రజాసేవలో ముందుండి పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే కార్యాలయం సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అలాగే తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తు్న గ్రామ పాలన అధికారి మద్రి శంకర్ కి "గ్రామ పాలన అధికారుల అసోసియేషన్" రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా, పెద్దపల్లి జిల్లా గ్రామ పాలన అధికారుల సమాఖ్య' అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మార్వో శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయాబ్ తహిసిల్దర్ , మల్యాల తిరుపతి, గిరిదావార్లు శ్రీమాన్, రమేష్, మరియు



ఇతర సిబ్బంది పాల్గొని సంతోషం వ్యక్తం చేసారు.

# జ్వరం వచ్చిన వారు త్వరగా కోలుకోవాలంటే ఏయే ఆహారాలను తినాలి..? వేటిని తినకూడదు..?

సీజన్లు మారినప్పుడు చాలా మంది సహజంగానే దగ్గు, జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యల బారిన పడుతుంటారు. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా వర్షం బాగా పడే సమయంలో చాలా మందికి జ్వరాలు కూడా వస్తుంటాయి. ముఖ్యంగా ఇలాంటి సమయాల్లో దోమలు అధికంగా వృద్ధి చెందుతాయి. దీంతో అవి కుట్టడం వల్ల వివిధ రకాల జ్వరాలు వస్తాయి. మలేరియా, డెంగీతోపాటు ఇతర విష జ్వరాలు కూడా వస్తుంటాయి.అయితే జ్వరం వచ్చినవారు డాక్టర్లు ఇచ్చే మందుల ను క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అవసరం అయితే హాస్పిటల్‌లో ఉండి చికిత్స తీసుకోవాలి. ఇక జ్వరం వచ్చిన వారు ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండాలి. అలాగే కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఆహారం విషయంలో జాగ్రత్తలను పాటిస్తే జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఆరోగ్యంగా ఉంటారు.డీహైడ్రేషన్ బారిన పడకుండా..జ్వరం వచ్చినవారు డీహైడ్రేషన్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. శరీరంలోని నీరు త్వరగా బయటకు వెళ్లిపోతుంది. ద్రవాలు త్వరగా తగ్గిపోతాయి. కనుక జ్వరం ఉన్నవారు నీళ్లను అధిక మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీని వల్ల ద్రవాలు సమతుల్యం అవడంతోపాటు శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు.ఇలాంటి సమయంలో కూల్ డ్రింక్స్, టీ, కాఫీ, మద్యం వంటి వాటిని తీసుకోకూడదు. ఇవి డీహైడ్రేషన్‌ను కలగజేస్తాయి. కనుక వీటికి దూరంగా ఉండాలి. నీళ్లను అధికంగా తాగాల్సి ఉంటుంది. నీళ్లను తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లిపోతాయి. దీంతో జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఇక జ్వరం ఉన్నవారు నారింజ పండ్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి,యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. దీంతో జ్వరం తగ్గిపోతుంది. మన శరీరంపై బ్యాక్టీరియా, వైరస్‌ల ప్రభావం తగ్గుతుంది. దీని వల్ల వ్యాధి నుంచి త్వరగా కోలుకుంటారు.యాక్టివ్‌గా మారుతారు. ప్రోటీన్లు..ఇక జ్వరం ఉన్నవారు చాలా నీరసంగా ఉంటారు. శరీరంలో శక్తి లేనట్లు అనిపిస్తుంది.అలసటగా కూడా ఉంటుంది. అలాంటి వారు ప్రోటీన్లు ఉండే ఆహారాలను తీసుకుంటే మేలు జరుగుతుంది. ప్రోటీన్ల వల్ల శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. నీరసం తగ్గిపోతుంది. ఇక ఇందుకు గాను పాలను తాగవచ్చు. అలాగే పప్పు దినుసులు, బీన్స్, బాదంపప్పు, వాల్ నట్స్, పిస్తా, జీడిపప్పు, పెరుగు వంటి వాటిని తీసుకుంటే మేలు జరుగుతుంది. అలాగే జ్వరం ఉన్నవారు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తీసుకుంటే మేలు జరుగుతుంది. ఇవి గుమ్మడి విత్తనాలు, అవిసె గింజలు, పొద్దు తిరుగుడు



విత్తనాలు, చియా సీడ్స్, అవకాడోలలో ఉంటాయి. కనుక వీటిని తింటుంటే ఫలితం ఉంటుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకోవచ్చు.వీటిని తినకూడదు..జ్వరం ఉన్న వారు వేపుళ్లు, కారం, మసాలాలు, కొవ్వులు ఉండే ఆహారాలను తినకూడదు. తాజా పండ్లు, కూరగాయలను తినాలి. వీలైనంత వరకు ద్రవాహారం తీసుకోవాలి. వెజిటబుల్ సూప్ తాగితే మంచిది. స్వీట్ కార్న్, టమాటా వంటి వాటితో సూప్‌లను తయారు చేసి తాగాలి. యాపిల్ పండ్లను తింటుండాలి. జ్వరం ఉన్నవారికి ఇవి కూడా మేలు చేస్తాయి. జ్వరం వచ్చినవారు తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తీసుకోవాలి. పలుచని మజ్జిగను తాగాలి.దీని వల్ల శరీరానికి ప్రో బయోటిక్స్ లభిస్తాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. జ్వరం త్వరగా తగ్గేలా చేస్తాయి. ఇలా ఆహారం విషయంలో పలు మార్పులు చేసుకుంటే జ్వరం వచ్చిన వారు త్వరగా కోలుకుంటారు. మళ్లీ యాక్టివ్‌గా మారి ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు సైతం పెరుగుతాయి.

# పరిశ్రమల సృష్టికర్త చంద్రబాబు



**అనంతపురం:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశ్రమల సృష్టికర్త అని బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. రొద్దం మండలంలోని సానిపల్లిలో వృద్ధులు, వికలాంగులకు ఇంటింటికి వెళ్లి పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందరేగా మంత్రి మాటాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెలా ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. కియా లాంటి పరిశ్రమలో వేలాది మంది నిరుద్యోగులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఎంఎసఎంఈలతో రాష్ట్రానికి కుప్పలు తెప్పలుగా పరిశ్రమలు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేస్తామనీ మంత్రి సవిత అన్నారు. సోమవారం రొద్దంలోని వెలుగు కార్యాలయంలో డివిజన్‌స్థాయి ఫిర్యాదుల దినోత్సవం నిర్వహించారు. ప్రజా సమస్యలపై వందలాది మంది తరలిరాగా మంత్రి ప్రతి ఒక్కరి సమస్య వింటూ సంబందిత శాఖాధికారులతో సమస్యకు పరిష్కారం చూపారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఆనంద్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, తహసీల్దార్ ఉదయశంకర్‌రాజు, ఎంపీడీఓ ఆనంద్ ప్రసాద్, టీడీపీ నాయకులు మాధవనాయుడు, వెంకటరామిరెడ్డి, వీరాంజనేయులు, హరీష్, పవన్, శ్రీనాథ్‌చౌదరి, అరుణ్‌కుమార్ రెడ్డి, అశ్వత్థనారాయణ, తిరుపాల్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ డ్యామేజ్ కేంద్రానికి నివేదిక సమర్పించిన మంత్రి లోకేష్, అనిత

**ఢిల్లీ:** ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రులు లోకేష్, వంగలపూడి అనిత కేంద్ర హోంమంత్రి అమిత్ షా, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో 'మోంథా' తుపాను సృష్టించిన బీభత్సానికి వాటిల్లిన నష్టంపై నివేదిక సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ కి తీవ్ర నష్టం మిగిల్చిన మొంథా తుపాను కారణ ంగా రాష్ట్రంలో అన్నిర ంగాలకు కలిపి రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వారు కేంద్రమంత్రికి వివరించారు. తుపాను కారణంగా ప్రజలు తీవ్ర మైన ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా మౌలిక సదు పాయాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నా యని చెప్పారు. మొంథా తుపాను వల్ల రాష్ట్రంలో మొత్తం 3,1 09 గ్రామాలు ప్రభా వితమయ్యాయని తెలిపారు. అక్టోబర్ 28వ తేదీ రాత్రి కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటిందని.. ఆ సమయంలో గంటకు 100 కి.మీ. వేగంతో గాలులు భారీవర్షం కురవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెనువెంటనే అప్రమత్తమై 1.92 లక్షల మందిని 2,471 పునరావాస శిబిరాలకు తరలించింది. వారికి అవసరమైన



ఆహారం, తాగునీరు, పాలు, ఇతర వస్తువులను అందించడంతో ప్రమాద తీవ్రతను తగ్గించినట్టు తెలిపారు.ప్రతి ప్రభావిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.3వేలు అందించామని.. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కూలిన చెట్ల తొలగింపు, తాత్కాలిక నివాస సౌకర్యాలు, నీటి సరఫరా పునరుద్ధరణ వంటి పలు చర్యలను చేపట్టిందని వివరించారు. తక్షణ సహాయం కింద రూ.60 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్టు స్పష్టం చేశారు. మొత్తం మీద రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.271 కోట్లు, గృహ నష్టం రూ.7 కోట్లు, రహదారులు, మౌలిక సదుపాయాలకు రూ.4,324 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.41 కోట్లు, నీటి వనరులు, నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.369 కోట్లు, శాశ్వత నిర్మాణాలకు రూ.1,302 కోట్లు, సామూహిక ఆస్తులకు రూ.48కోట్ల ఇలా మొత్తంగా రూ.6,356 కోట్ల నష్టం వాటిట్టు పేర్కొన్నారు. మార్గదర్శకాల ప్రకారం రూ.902 కోట్లు తక్షణ ఉపశమనం, తాత్కాలక పునరుద్ధరణ కోసం అర్హమైనవని.. ఈనెల 12వ తేదీన తాము సమర్పించిన నివేదికపై కేంద్రమంత్రుల బృందం () ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపిందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అమిత్ షాను కలిసిన వారిలో హోం మంత్రి అనిత, రాష్ట్రానికి చెందిన ఎంపీలు ఉన్నారు.

# రాజధానిలో రెండో విడత భూ సమీకరణకు ఆదేశాలు జారీ

**అమరావతి, డిసెంబర్ 02:** రాజధాని అమరావతి నిర్మాణానికి సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రాజధాని అభివృద్ధి కోసం రెండో విడత భూ సమీకరణ చేపట్టేందుకు ప్రభుత్వం ఇప్పటికే అనుమతించింది. అందుకు సంబంధించిన ఆదేశాలను మంగళవారం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ జారీ చేశారు. ఏడు గ్రామాల్లో మొత్తం 16,666.57 ఎకరాల పట్టా, అసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను



సీఆర్డీఏకు అప్పగిస్తున్నట్లు ఆ ఆదేశాల్లో స్పష్టం చేశారు.పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో.. వైకుంఠపురంలో 1,965 ఎకరాలు,పెదమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాలు పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమితోపాటు కర్లపూడి, లేమల్లే 2,603 ఎకరాలు పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమి సమీకరించనుంది.ఇక గుంటూరు జిల్లాలోని తుళ్లూరు మండలంలోని 3 గ్రామాల పరిధిలో.. వడ్డమానులో 1,763.29 ఎకరాల పట్టా, 4.72 అసైన్డ్ భూమి.. హరిశ్చంద్రాపురంలో 1,448.09 ఎకరాలు పట్టా, 2.29 అసైన్డ్ భూమి.. పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా భూమి సమీకరణ చేపట్టాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. 7 గ్రామాల్లో కలిపి 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించాలని సీఆర్ డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూ సమీకరణలో 3828.30 ఎకరాలు ప్రభుత్వ భూమి కూడా ఉంది

# విశాఖపట్నంలో వెంటనే ఆ నిర్మాణాలను కూల్చేయండి

**విశాఖపట్నం:** పడింది. ఈ విషయాన్ని ఏపీ అపార్ట్‌మెంట్స్ చట్టంలోని సెక్షన్-9 స్పష్టం చేస్తోందని హైకోర్టు ప్రస్తావించింది.విశాఖపట్నం ఈస్ట్ పాయింట్ కాలనీలోని మాధురి మనోర్ అపార్ట్‌మెంట్ ఉంది. అయితే జీవీఎంసీ అధికారులు అక్కడ స్టిల్ట్ ఫ్లోర్‌లో అక్రమంగా నిర్మించిన షాపుల్ని కూల్చివేయాలని నోటీసులు జారీ చేశారు. జీవీఎంసీ ఈ నోటీసుల్ని పలువురు సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. తమ ఆరు షాపులు సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లో ఉన్నాయని.. వాటికి తాము యజమానులమని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ షాపులను క్రమబద్ధీకరించుకోవచ్చని ఏపీ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం సెక్షన్ 455ఏ ప్రకారం కోర్టుకు వివరించారు. షాపులు క్రమబద్ధీకరించుకోవడానికి దరఖాస్తు అధికారుల పరిశీలనలో ఉందన్నారు. కానీ కోర్టు మాత్రం వారి పిటిషన్‌ను కొట్టివేసింది.విశాఖపట్నం డబుల్ డెక్కర్ బస్సులు ఆ స్టాప్ వరకు పొడిగింపువిశాఖ గ్లాస్




బ్రిడ్జ్ ప్రారంభం.. ఫుల్ థ్రిల్లింగ్ ఫ్లోర్‌లో షాపులు ఉన్నాయి.. 26 ఏళ్లుగా తమ ఆధీనంలో ఉన్నాయంటూ క్రమబద్ధీకరించాలని కోరడం సరికాదని హైకోర్టు తెలిపింది. ఇది చట్టబద్ధం కాదని.. జీవో 225 కూడా అనుమతించదన్నారు. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పు కూడా ప్రస్తావించారు. పార్కింగ్ ప్రాంతం అపార్ట్‌మెంట్ వాసుల అవసరాలకే ఉపయోగించాలని.. వాణిజ్య కార్యకలాపాలకు అమ్ముకోకూదని సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పిందని గుర్తు చేశారు. ఈ కేసులో అనధికార షాపుల్ని కూల్చివేయాలని హైకోర్టు అధికారుల్ని ఆదేశించింది. నాలుగు వారాల్లోగా ఆ ప్రాంతాన్ని పార్కింగ్‌కు వీలుగా మార్చేలా అప్పగించాలని ఆదేశించారు జస్టిస్ హరినాథ్. పిటిషనర్లు సమర్పించిన శాంక్షన్డ్ ప్లాన్ నిజమైనది కాదని, వ్యాజ్యం దాఖలు చేసేందుకు అనువుగా దానిని తయారు చేశారని జీవీఎంసీ తరఫు లాయర్ కోర్టుకు తెలిపారు. ఫ్యాబ్రికేట్ చేసిన శాంక్షన్డ్ ప్లాన్‌ను కోర్టుకు సమర్పించారని తప్పుపట్టారు.

# కూటమితోనే అభివృద్ధి

**శ్రీకాకుళం జిల్లా :** డబుల్ ఇంజన్ సర్కారు తోడ్పాటుతో ఏపీ రెట్టింపు వేగంతో మరింత అభివృద్ధి వైపు పయనిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా గార మండలంలో శనివారం ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపన కార్యక్రమాల్లో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు.తొలుత వమరవల్లి డైట్ పాఠశాలలో అదనపు భవనాలకు 2.4 కోట్లు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తయిన అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ తో కలసి ఆయన ప్రారంభించారు. నూతన భవనాల్లో ఏర్పాటు చేసిన వసతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మంది విద్యార్థులకు సేవలు అందే విధంగా పలు సూచనలు చేశారు. అదనపు తరగతి గదుల్లో బోధనా గదులు 2, స్మార్ట్ క్లాస్ గదులు 2, కంప్యూటర్ ల్యాబ్



కమ్ ఐటి ల్యాబ్, సైన్స్ ల్యాబ్, మ్యాథ్స్ ల్యాబ్ లాంగ్వేజ్ ల్యాబ్, సోషల్ సైన్సెస్ ల్యాబ్, వర్క్ ఎక్స్‌పీరియన్స్ కు ల్యాబ్, ఫిజికల్ లిటరసీ ల్యాబ్, గర్ల్స్ వాల్టింగ్ హాల్ లతో కలిపి ఈ భవనాలను 2.40 కోట్ల రూపాయలతో నిర్మించారు.భవనంలోని గదులు పరిశీలించిన కేంద్ర మంత్రి.. అందించిన వసతులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇదే ప్రాంగణంలో ఆడిటోరియం, రెండు డార్మిటరీలు గ్రౌండ్ ఫ్లోర్ లో అన్ని వసతులతో కూడిన 4 గదులు, మొదటి అంతస్తులో 4 గదుల డిజైన్ తో 6.06 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న భవన సముదా యానికి కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులు 40 లక్షలతో గార మండల కేంద్రంలో నిర్మించిన సచివాలయ భవనాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు.పార్క్ పరిసరాలను కలియతిరిగి నిర్మాణం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యంలో నియోజవర్గ కూటమి శ్రేణులు ఎక్కడికక్కడ ఘన స్వాగతాలు పలికారు. ఈ సంధర్భంగా పలు చోట్ల ఆలయాలను కేంద్ర మంత్రి సందర్శించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్‌తో గొడవ స్కూల్ బస్సుకు నిప్పంటించిన క్లీనర్.



**ప్రకాశం జిల్లా :** అర్ధవీడు మండలంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. స్కూల్ బస్సుపై క్లీనర్ పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అర్ధవీడు మండలం పాపినేని పల్లిలో మంగళవారం ఉదయం ఈ ఘటన జరిగింది.మంగళవారం ఉదయం ఆ స్కూల్ బస్సును నడుపుతున్న డ్రైవర్, క్లీనర్ మధ్య ఏదో విషయమై గొడవ జరిగింది. దీంతో క్లీనర్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. పెట్రోల్ తీసుకొచ్చి బస్సుపై వేసి నిప్పంటించాడు. దీంతో బస్సు మంటల్లో చిక్కుకుని పూర్తిగా కాలిపోయింది. అప్పటికింకా పిల్లలెవరూ బస్సు ఎక్కకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ నభికి మంటలు అంటుకుని స్వల్పంగా గాయాలయ్యాయి . అతడిని స్థానికులు వెంటనే సమీపంలోని హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు. పెట్రోల్ పోసి నిప్పంటించిన క్లీనర్ గోపాల్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# జగన్‌పై ఎమ్మెల్యే ఫైర్ రూ. వెయ్యి పెంచేందుకు ఆయనకు ఐదేళ్లు పట్టింది

**అనంతపురం:** పింఛన్ సొమ్ము రూ.వెయ్యి పెంచేందుకు జగన్‌కు ఐదేళ్ల పట్టిందని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ విమర్శించారు. రాజీవ్ కాలనీ పంచాయతీలోని మరాఠీకాలనీ, 16వ డివిజన్‌లోని బాబానగర్, 38వ డివిజన్‌లోని కోవూరు నగర్‌లో ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వంలో ర్యారష్టానికి ఎలాంటి పెట్టుబడులు రాలేదని, ఆఖరికి విశాఖపట్నంలో ప్రభుత్వ ఆఫీసులను తాకట్టు పెట్టారని, ఆయన మరోసారి సీఎం అయి ఉంటే రాష్ట్రాన్ని పూర్తిగా తాకట్టు పెట్టేవారని ఈ సందర్భంగా దుయ్యబట్టారు.ఏడాదిలో నగర రూపురేఖలు మార్చేస్తాంఅనంతపురం క్లాక్‌టవర్: ఏడాదిలో నగర రూపురేఖలు మార్చేస్తామని, అందుకు ప్రణాళికను అమలు చేయబోతున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. 38వ డివిజన్‌లోని విద్యారణ్య పాఠశాల వద్ద రూ.39 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భూమిపూజ చేశారు. అలాగే 27వ డివిజన్‌లో రూ.70లక్షలతో పూర్తి చేసిన అశోక్‌నగర్ మెయిన్ రోడ్డును శిలా ఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు.కూటమి వచ్చాక నగరంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. గుంతల రోడ్లును బాగు చేస్తూ.. మురుగు కాలవల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.



ఏడాదిలోపు నగర రూపురేఖలు మార్చే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ కమిషనర్ బా లస్వామి, ఎస్‌ఈ రాజశేఖర్, ఈఈ షాకీర్, ఎంపీడీఓ దివాకర్, మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రకాషనాయుడు, వీర శైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ స్వప్న,టీడీపీ జిల్లా అధికారప్రతినిధి సరిపూటి రమణ, మాజీ కార్పొరేటర్ బల్లాపల్లవి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గాజుల ఆదెన్న, భావన, రాష్ట్ర కార్యదర్శులు ఆదినారాయణ, రాయల్ మురళి, సుధాకర్‌నాయుడు, నెట్టెం బాలకృష్ణ, బీజేపీ నాయకుడు లలిత్‌కుమార్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, ఉపాధ్యక్షుడు రమేష్, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు భవానీ రవికుమార్, పీఎల్ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న, పరమేశ్వర్, శివ, పవన్‌తోపాటు నాయకులు పాల్గొన్నారు.విధుల్లోకి తీసుకోవాలని వినతనగర పాలక సంస్థలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులను వయోపరిమితి సాకుతో తొలగించడం దారుణమని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిన్ అసోసియేషన్ అధ్యక్షుడు అజయ్‌బాబు డిమాండ్ చేశారు. ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు తిరుపాలు, ఉపాధ్యక్షులు సురేషబాబు, వెంకటప్ప, చిరంజీవి, ఓబులేసు, రాఘవ, గంగాధర్, అంజి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం టోల్‌గేట్ వద్ద రివాల్వర్ కలకలం పోలీసుల విచారణ



**నంద్యాల జిల్లా, డిసెంబర్ 02:** శ్రీశైలం టోల్‌గేట్() వద్ద రివాల్వర్ కలకలం రేపుతోంది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టగా.. ఓ వ్యక్తి నుంచి 9 ఎంఎం పిస్టల్(9ఒకటి బయటపడింది. దీంతో సదరు తుపాకీ()ని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. విచారణ చేపట్టారు.కాగా.. రివాల్వర్ తీసుకువచ్చిన వ్యక్తిని మధ్యప్రదేశ్‌వాసిగా గుర్తించారు శ్రీశైలం ఆలయ అధికారులు. ఆ రాష్ట్రానికి చెందిన సైబర్ క్రైమ్ ఎస్ఐ(అని ఆయన పోలీసులకు చెప్పుకున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై విచారణలో భాగంగా.. సదరు వ్యక్తి నుంచి రివాల్వర్ సహా ఐడెంటిటీ కార్డు(ను స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టినట్టు శ్రీశైలం సీఐ ప్రసాదరావు(పేర్కొన్నారు.

# మాఫియా లేడీ డాన్ కామాక్షమ్మ ఇంటిని కూల్చివేసిన స్థానికులు

**అమరావతి, డిసెంబర్ 02:** నెల్లూరులో సీపీఎం నేత హత్య కేసులో ప్రధాన నిందితురాలు, గంజాయి మాఫియా లేడి డాన్ కామాక్షమ్మకు చెందిన ఐదు ఇళ్లను మంగళవారం స్థానికులు నేలమట్టం చేశారు. నేరస్తులను పెంచి పోషించడంతోపాటు గంజాయి మాఫియా నడుపుతూ.. కామాక్షమ్మ తమను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసిందని ఈ సందర్భంగా స్థానికులు మండిపడ్డారు. తమ పిల్లలకు గంజాయి అలవాటు చేసి.. వారి జీవితాలతో చెలగాటం ఆడిందని వారు వాపోయారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై ఆమె అనుచరులు తీవ్రంగా దాడి చేయడమే కాకుండా హత్యాయత్నాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచలయ్య హత్య కేసులో కామాక్షమ్మతోపాటు ఇతర నిందితులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని



వారు డిమాండ్ చేశారు.స్థానిక ఆర్డీటీ కాలనీలో కూల్చివేసిన ఇళ్లలో కామాక్షమ తన తల్లి సోదరులతో నివాసం ఉంటుంది. ఈ కాలనీలోని నివాసాలను కేంద్రంగా చేసుకుని ఆమె పలు అరాచకాలకు పాల్పడిందని స్థానికులు వివరించారు. సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసులో ప్రధాన నిందితులంతా కామాక్షమ్మతోపాటు ఆమె అనుచరులేనని స్థానికులు వివరిస్తు న్నారు. కొన్ని ఏళ్లుగా కామాక్షమ్మతోపాటు ఆమె అనుచరులు ఇక్కడే ఉంటూ.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా వీరంతా.. యువతకు గంజాయి అలవాటు చేసి తమ నేర సామ్రాజ్యాన్ని విస్తరించారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కామాక్షమ్మ, ఆమె మరిదితోపాటు పలువురు అనుచరులపై వివిధ నేరాల కింద పోలీసులు కేసులు నమోదు చేశారని స్థానికులు వివరించారు. ఎన్నో ఏళ్లుగా ఆమె చేస్తున్న అరాచకాలు భరిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు. దాంతో స్థానికులు, సీపీఎం నేతల ఆగ్రహం ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. దాంతో కామాక్షమ్మ తోపాటు అమె బంధువులు, అనుచరుల కూలగొట్టారు.

# మామధ్య వివాదాలు లేవు, కలిసి పనిచేస్తున్నాం సిద్ధరామయ్య క్లారిటీ

**బెంగళూరు:** కర్ణాటక ముఖ్యమంత్రి ఎస్.సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మంగళవారంనాడు కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. డీకే శివకుమార్ ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి సీఎం వెళ్లారు. నాయకత్వ మార్పుపై అందరిలోనూ గందరగోళం నెలకొన్న నేపథ్యంలో సిద్ధరామయ్య ఇటీవల తన నివాసంలో డీకేకు బ్రేక్‌ఫాస్ట్ ఇచ్చారు. రెండో రౌండ్ బ్రేక్‌ఫాస్ట్ చర్చలు ఈసారి డీకే నివాసంలో జరిగాయి. అనంతరం ఇరువురు నేతలూ ఐక్యతా సందేశాన్ని చాటుతూ మీడియా ముందుకు వచ్చారు. సమావేశం వివరాలను వెల్లడించారు. ప్రభుత్వంలోని నేతలంతా ఐక్యంగా ఉన్నామని, 2028 అసెంబ్లీ ఎన్నికలను కలిసికట్టుగా ఎదుర్కొంటామని సిద్ధరామయ్య తెలిపారు. శివకుమార్‌తో విభేదాలు ఉన్నాయనే ఆరోపణలపై స్పందిస్తూ, తమ మధ్య ఎలాంటి వివాదాలు లేవని, తాము కలిసికట్టుగానే ప్రభుత్వాన్ని నడుపుతామని చెప్పారు. అసెంబ్లీలో బీజేపీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే దానిని బలంగా



ఎదుర్కొంటామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.కాగా, ముఖ్యమంత్రికి తన నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ ఇచ్చానని, రాష్ట్రానికి సుపరిపాలన అందించడడానికి తాము కట్టుబడి ఉన్నామని, రాష్ట్రాభివృద్ధి విజన్‌ను కాంగ్రెస్ కొనసాగిస్తుందని డీకే శివకుమర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. రొటోనేషనల్ పద్ధతిలో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి పగ్గాలు అప్పగించాలని ఆయన వర్గీయులు డిమాండ్ చేస్తున్నారు. అధిష్ఠానంపై ఒత్తిడి తెచ్చేందుకు పలువురు ఎమ్మెల్యేలు ఇటీవల ఢిల్లీకి కూడా వెళ్లారు. అయితే తాను ఎమ్మెల్యేలను ఎవరినీ ఢిల్లీకి పంపలేదని, మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలున్నందున మంత్రి పదవుల కోసం వెళ్లి ఉండవచ్చని డీకే ఇటీవల తెలిపారు. నాయకత్వ మార్పుపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాము కట్టుబడి ఉంటామని సిద్ధరామయ్య, డీకే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ముందుగా ఇరువురు నేతలు కలిసి చర్చించుకోవాలని, ఐక్యతా సందేశాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కాంగ్రెస్ అధిష్ఠానం వారికి సూచించింది.

# రెండు దశల్లో 'జన గణన'- డిజిటల్ విధానంలో నిర్వహిస్తాం: కేంద్రం

**న్యూ ఢిల్లీ:** దేశంలో జనగణన రెండు దశల్లో నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2026 ఏప్రిల్ - సెప్టెంబర్ మధ్య మొదటి దశ, 2027 ఫిబ్రవరిలో రెండో దశ జన గణన జరుగుతుందని మంగళవారం లోక్‌సభకు తెలిపింది.కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నకు, హోమ్ వ్యవహారాల సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానం ఇస్తూ, జన గణన గురించి తెలిపారు. జన గణన మొదటి దశలో హౌస్ లిస్టింగ్, సెన్సస్, రెండో దశలో జనాభా లెక్కల సేకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. 'మొదటి దశ జన గణన 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు జరుగుతుంది. అయితే ఆయా రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల సౌలభ్యానికి అనుగుణంగా 30 రోజుల వ్యవధిలోనే సెన్సస్? నిర్వహణ ఉంటుందని' నిత్యానంద్ రాయ్ పేర్కొన్నారు."జన గణన 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1 మధ్యలో జరుగుతుంది. అయితే లద్దాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని మంచుతో కప్పబడే నాన్-సింక్రోనస్ ప్రాంతాల్లో జన గణన 2026 సెప్టెంబర్ నుంచి అక్టోబర్? 1 మధ్య జరుగుతుంది" అని నిత్యానంద్ రాయ్ లోక్‌సభకు తెలిపారు.ఈ ప్రక్రియకు ముందు వివిధ మంత్రిత్వశాఖలు, విభాగాలు, సంస్థలు, సెన్సెస్ డేటా యూజర్ల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు ఆధారంగా జన గణన ప్రశ్నాపత్రాన్ని రూపొందించినట్లు మంత్రి నిత్యానంద్ రాయ్?



చెప్పారు. మన దేశంలో జన గణనకు 150 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని, ఇంతకు ముందు నిర్వహించిన జనాభా లెక్కల నుంచి నేర్చుకున్న పాఠాలను తదుపరి జన గణన కోసం పరిగణనలోకి తీసుకుంటామని ఆయన అన్నారు.కుల గణన కూడామరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ఈ ఏడాది ఏప్రిల్? 30న రాజకీయ వ్యవహారాల క్యాబినేట్ కమిటీ నిర్ణయించిన విధంగా, కుల గణన కూడా ఈ జనాభా గణనలోనే జరుగుతుందని నిత్యానంద్ రాయ్ లోకసభకు తెలిపారు.డిజిటల్ విధానంలో జనగణనమరో ప్రశ్నకు జవాబిస్తూ, 2027 జనాభా లెక్కింపు డిజిటల్ వేలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొబైల్ యాప్?ల ద్వారా డేటాను సేకరిస్తామని, స్వీయ గణనకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ డిజిటల్ విధానంతో జనాభా లెక్కించేందుకు అధికారులతోపాటు ప్రజలకూ అవకాశం ఇవ్వనున్నారు. ఇంతకు మునుపే రిజిస్ట్రార్ జనరల్, జనాభా గణన కమిషనర్ కార్యాలయం పౌరులను అడగడానికి దాదాపు 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసింది. ఈ సర్వేలో ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు (సైకిల్, స్కూటర్, బైక్, కారు, జీప్, వ్యాన్), గృహోపకరణాలు (రేడియో, టీవీ, ట్రాన్సిస్టర్) వంటి వస్తువుల యాజమాన్యం గురించి ప్రజలను అడుగుతారు. తృణధాన్యాల వినియోగం, తాగునీటి వనరులు, లైటింగ్, మరుగుదొడ్ల వాడకం, స్నానం, వంటగది సౌకర్యాలు, వంట కోసం ఉపయోగించే ఇంధనం, ఎల్పీజీ/పీఎన్జీ కనెక్షన్ గురించి కూడా అడుగుతారు. ఇంటి ఫ్లోరింగ్, గోడలు, పైకప్పు కోసం ఉపయోగించిన మెటీరియల్, నివాసితుల సంఖ్య, ఇంటి గదుల సంఖ్య, ఇంటి యజమాని గురించి ప్రశ్నలు ఉంటాయి.పదేళ్లకొకసారి జనగణనమన దేశంలో సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. ఆఖరిగా 2011లో జనాభా లెక్కలు సేకరించారు. ఆ తర్వాత కొవిడ్ కారణంగా 2021లో నిర్వహించాల్సిన జనగణన నిలిచిపోయింది. త్వరలో చేపట్టనున్నది 16వ జనాభా గణన. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత లెక్కవేసుకుంటే ఇది 8వది అవుతుంది.

# పార్లమెంట్‌లో ఎస్ఐఆర్ పై చర్చిద్దాం విపక్షాలకు ఆహ్వానం

**న్యూ ఢిల్లీ :**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్)పై చర్చ కోసం పార్లమెంట్ కార్యకలాపాలు పదేపదే వాయిదా పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్‌లో నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు విపక్ష పార్టీల నేతలను చర్చలకు ఆహ్వానించింది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం వెల్లడించారు.శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి విపక్షాలు 'ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్)పై చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. దీనితో పదేపదే పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడుతూ వస్తున్నాయి. దీనితో ఈ ప్రతిష్టంభనను ముగించడానికి వివిధ పార్టీల నేతలను చర్చలకు ఆహ్వానించామని, అయితే ఈ చర్చలకు ఎటువంటి గడువును నిర్ణయించలేదని కిరణ్ రిజిజు లోక్‌సభలో చెప్పారు.9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో చేపట్టిన ఎస్ఐఆర్‌పై చర్చ చేయాలని విపక్షాలు నినాదాలు చేస్తున్న సమయంలో, కిరణ్ రిజిజు మాట్లాడుతూ, "ప్రభుత్వం ఏ అంశంపై అయినా చర్చించడానికి సిద్ధంగా ఉంది. ఇందుకోసం వివిధ పార్టీల నాయకులను చర్చలకు ఆహ్వానించాం. కానీ కేవలం ఎస్?ఐఆర్ అనే ఒక అంశంపై చర్చించడానికి పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగించలేం. చిన్న చిన్న పార్టీలు కూడా తమకు అత్యంత ముఖ్యమైన అంశాలపై చర్చించాలని అనుకుంటు న్నాయి. వాటికంటే ఎస్ఐఆర్‌పై చర్చ ఎక్కువేమీ కాదు" అని రిజిజు




పేర్కొన్నారు.బిహార్ ఎన్నికల్లో ఘోరపరాజ యం పాలైన కాంగ్రెస్‌ను కిరణ్ రిజిజు విమర్శిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "2 నుంచి 4 పార్టీలు పార్లమెంట్ కార్యకలా పాలకు అంతరాయం కలిగిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజం. కానీ ఓటమి వల్ల కలిగిన కోపాన్ని వెళ్లగక్కకూడదు. కానీ ఓడిన (కాంగ్రెస్) పార్టీ నేతలు ఇలా సభకు అంతరాయం కలిగిస్తూ, ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారు. దివంగత బీజేపీ నేత అటల్ బిహారీ వాజ్‌పేయీ కూడా ఎన్నికల్లో ఓడిపోయారు" అని రిజిజు అన్నారు.మరోవైపు, లోక్‌సభలో నిరసన తెలుపుతున్న సభ్యులను ఉద్దేశించి రిజిజు మాట్లాడుతూ, సభా మర్యాదను కాపాడాలని, చిన్న పార్టీల నేతలు చెప్పే సమస్యల గురించి కూడా వినాలని అన్నారు. "దయచేసి దేనికీ ఒక టైమ్‌లైన్ పెట్టకండి. నేను వివిధ రాజకీయ పార్టీల నేతలతో చర్చలు జరపబోతున్నాను. అవి అధికారికంగాగానీ, అనధికారి కంగా కానీ కావచ్చు. ప్రతీదీ యాంత్రికంగా ఉండకూడదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మనం చర్చల్లో పాల్గొనాలి" అని రిజిజు అన్నారు.పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభ మైనప్పటి నుంచి ప్రతిపక్ష ఎంపీలు ఎస్ఐఆర్‌పై చర్చించాలని ఉభయసభల్లో నిరసనలు చేపట్టాయి. దీనితో రెండు సభలు పదే పదే వాయిదా పడుతూ వస్తున్నాయి. మంగళవారం ఇప్పటి వరకు లోక్?సభ రెండు సార్లు, రాజ్యసభ ఒక్కసారి వాయిదా పడింది.వాస్తవానికి పార్లమెంట శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. 15 రోజుల పాటు సాగనున్న ఈ సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి. దేశ చరిత్రలోనే ఈ అతితక్కువ సమయం కొనసాగిన శీతాకాల సమావేశాలుగా ఇవి నిలవనున్నాయి. మోదీ సర్కార్ ఈ సమావేశాల్లోనే 13 బిల్లులను ఆమోదించాలని భావిస్తోంది. వీటిలో ఒకటి ఆర్డినెన్స్ స్థానంలో ఉండగా, రెండింటిని లోక్‌సభ కమిటీ ఆమోదించింది. మరోవైపు ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటులో చర్చించాలని మెజార్టీ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఢిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, ఢిల్లీలో వాయు కాలుష్యంపైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాల్సిందేనని తృణమూల్ కాంగ్రెస్ కూడా డిమాండ్ చేసింది.

# రాజ్‌భవన్ కాదు ఇక నుంచి లోక్ భవన్

**న్యూ ఢిల్లీ :**కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.. ముఖ్యంగా.. పాలన భవన కేవలం పరిపాలనాపరమైనది కాదు. ఇది సాంస్కృతిక వైభవాన్ని తెలపడంతోపాటు.. నైతికమైనది అని గుర్తుచేసేలా.. వలసవాద పేర్లు, చిహ్నాలను రద్దు చేస్తోంది.. అంతేకాకుండా.. భారత ప్రజాస్వామ్యం అధికారం కంటే బాధ్యతను, హోదా కంటే సేవను ఎంచుకుంటోంది.. అనేలా.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.. అందులో భాగంగా.. గవర్నర్‌ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్ పేర్లను ఇకపై లోక్ భవన్‌గా పిలవనున్నారు.. 'ప్రజా సేవ' అనే ప్రభుత్వ నినాదానికి అనుగుణంగా ఈ మార్పు చేయాలని కేంద్రం నిర్ణయించుకుంది.. దీనికి అనుగుణంగా.. కేంద్ర హోం శాఖ కీలక ప్రకటన చేసింది.. దేశవ్యాప్తంగా గవర్నర్ల అధికారిక నివాసం, కార్యాలయ భవనంగా ఉన్న 'రాజ్ భవన్' పేరును 'లోక్ భవన్'గా మార్పు చేస్తున్నట్లు ఈ నెల 25వ తేదీన జారీ చేసిన అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొంది.. దేశంలో ఎక్కడా 'రాజ్ భవన్' అనే పదం అధికారికంగా ఉపయోగించరాదని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. రాజ్యాంగంలో గవర్నర్ పదవి రాజన్యతకు ప్రతీక




కాదని, ప్రజల ప్రతినిధిగా పనిచేసే వ్యవస్థ అనే ఉద్దేశంతో 'లోక్ భవన్' అంటే.. ప్రజల భవనం గా కొత్త పేరును ఎంచుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయ. ఈ మార్పు ద్వారా రాజ్యాంగ గణతంత్ర విలువలను మరింత బలపరుస్తున్నట్లు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కీలక నిర్ణయాలు నిశ్శబ్దంగా.. లోతైన మార్పునకు గురవుతున్నాయి. పాలన భావన కేవలం పరిపాలనాపరమైనది కాదు. ఇది సాంస్కృతిక .. నైతికమైనది.. అంటూ మోదీ ప్రభుత్వం గుర్తుచేస్తోంది.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో, పాలనా స్థలాలు కర్తవ్యం పారదర్శకతను ప్రతిబింబించేలా పునర్నిర్మిం చబడ్డాయి. ప్రతి పేరు, ప్రతి భవనం, ప్రతి చిహ్నం ఇప్పుడు ఒక సాధారణ ఆలోచనను సూచిస్తుంది.. ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడానికి ఉంది.. అనేలా ప్రతి నిర్ణయం ప్రతిబింబి స్తోంది. అంతకు ముందు రాజ్ పథ్ .. కర్తవ్య మార్గంగా మారింది. ఒక మైలురాయి వీధి కాదు. ఇది ఒక విధి. వలసవాద పేర్లు, చిహ్నాలను రద్దు చేస్తామని ప్రధాని మోదీ చెప్పిన విధంగా.. ఇండియా గేట్ వద్ద ఉన్న నేతాజీ విగ్రహం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ఉన్న మార్గాన్ని కర్తవ్యపథ్‌గా నామకరణం చమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి అధికారిక నివాసాన్ని 2016లో మార్చారు.. ఇది ప్రత్యేకతను కాదు, సంక్షేమాన్ని తెలియజేసే పేరు. ఎన్నికైన ప్రతి ప్రభుత్వానికి ముందున్న పనికి గుర్తుగా అభిప్రాయపడ్డారు.ప్రధాని కార్యాలయాన్ని సేవా తీర్థ్ అని నామకరణం చేశారు. సేవా స్ఫూర్తిని ప్రతిబింబించేలా %-% జాతీయ ప్రాధాన్యతలు రూపుదిద్దుకునేలా కార్యాలయాన్ని రూపొందించారు.కేంద్ర సచివాలయానికి కర్తవ్య భవన్ అని పేరు పెట్టారు. ప్రజా సేవ అనేది ఒక నిబద్ధత అనే ఆలోచన చుట్టూ నిర్మించబడిన విశాలమైన పరిపాలనా కేంద్రం..

# పార్లమెంట్లో 'సంచార్ సాథీ' రగడ దేశ ప్రజల ప్రైవసీపై దాడి అంటూ విపక్షాల నిరసన

**ఢిల్లీ, నవంబర్ 2:** 'సంచార్ సాథీ' అంశం హస్తినతోపాటు, దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ (డిఫాల్ట్‌గా) చేయాలంటూ కేంద్రం ఇచ్చిన ఆదేశాలపై విపక్షాలు మండిపడుతున్నాయి.పార్లమెంట్‌లో ఈ అంశంపై తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, దీన్ని తీవ్రంగా విమర్శిస్తూ, ఇది.. ప్రైవసీ




ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీనిమీద వాయిదా తీర్మానం దాఖలు చేసి, సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేశాయి.సంచార్ సాథీ యాప్ ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ %ఖజ% వేణుగోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ఇది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమేకాకుండా. వారి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు.లోక్‌సభలో కాంగ్రెస్ రేణుక చౌదరి దీనిపై వాయిదా తీర్మానం దాఖలు చేశారు. శివ సేన ప్రియాంక చతుర్వేది దీనిపై మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోస్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు.విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు సంచార్ సాథీ యాప్ పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ ఎజెండా ప్రకారం. సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు. అటు, డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికాం (%ణశీ%) కూడా దీనిపై స్పందించింది. సంచార్ సాథీ కేవలం ప్రజల సైబర్ సెక్యూరిటీ కోసం ఉద్దేశించింది మాత్రమేనని, ఇందులో ప్రైవసీ ఉల్లంఘన లేదంది. ఈ యాప్ యూజర్ డేటా రక్షిస్తుందని తెలియజేసింది.

# కాల్పుల విరమణ విజ్ఞప్తి పాకిస్థాన్ నుంచే వచ్చింది

**న్యూ ఢిల్లీ :**ఆపరేషన్ సిందూర్ సమయంలో నౌకాదళం దాడుల ముప్పును గ్రహించే పాకిస్థాన్, కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసినట్లు నౌకాదళం వైస్ అడ్మిరల్ కె.స్వామినాథన్ తెలిపారు. నౌకాదళం వార్షికోత్సవానికి ముందు మీడియాతో మాట్లాడిన వైస్ అడ్మిరల్ స్వామినాథన్ ఆపరేషన్ సిందూర్ సందర్భంగా అతితక్కువ సమయంలో 30కిపైగా నౌకలను, జలాంతర్గాములను సమీకరించినట్లు చెప్పారు. విక్రాంత్ క్యారియర్ బ్యాటిల్ గ్రూప్‌లో భాగంగా మక్రాన్




తీరంలో నౌకలను ముందు వరుసలో నిలిపినట్లు వెల్లడించారు.'ఏప్రిల్‌లో వరుసగా ఆయుధ పేలుళ్లు విజయవంతంగా నిర్వహించటం సహా భారత నౌకాదళం మోహరింపు వల్ల పాకిస్థాన్ నౌకాదళం తన తీరప్రాంతానికే పరిమితమైంది. భారత నౌకాదళం దాడుల ముప్పును గ్రహించి పాకిస్థాన్ కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేయటానికి ఒక కారణం.' అని స్వామినాథన్ చెప్పారు.

# తీరు మార్చుకోని పాక్ భారత గగనతలంలోకి విమానాలను అనుమతించినా

**న్యూ ఢిల్లీ :** దిత్వా తుపానుతో ఇబ్బందుల్లో పడిపోయిన శ్రీలంకను ఆదుకునేందుకు భారత్ రంగంలోకి దిగింది. ఆపరేషన్ సాగర్ బంధు పేరిట మానవతాసాయాన్ని అందిస్తోంది. ఇక శ్రీలంకకు తామూ సాయం చేస్తామన్న పాక్‌కు కూడా భారత్ సహకరించింది. పాక్ విమానాలు భారత గగనతలం మీదుగా



శ్రీలంక చేరేందుకు అడిగిన వెంటనే అనుమతించిందిఅయితే, భారత్‌పై దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్న పాక్ మరోసారి తన కుయుక్తులను ప్రయోగించింది. పాక్ మీడియా భారత్‌పై ఫేక్ వార్తలను వండివార్చింది. మానవతా సాయానికి ఉద్దేశించిన విమానాలను కూడా భారత్ తన గగనతలంలోకి అనుమతించలేదంటూ వార్తలను ప్రచురించింది.పాక్ దుష్ప్రచారాన్ని భారత్ వర్గాలు వెంటనే ఖండించాయి. పాక్ అడిగిన వెంటనే కావాల్సిన అనుమతులు ఇచ్చామని తెలిపాయి. ప్రామాణిక పద్ధతులు, సాంకేతిక అంశాలు, భద్రతా పరమైన సమస్యలను పరిగణలోకి తీసుకుని అనుమతులు ఇచ్చామని తెలిపాయి.భారత వర్గాల ప్రకారం, సోమవారం మధ్యాహ్నం 1 గంటకు పాక్ అధికారికంగా అనుమతిని కోరింది. సంక్షోభంలో ఉన్న శ్రీలంక ప్రజలను దృష్టిలో పెట్టుకుని భారత్ అత్యంత వేగంగా స్పందించింది. కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే కావాల్సిన అనుమతులను జారీ చేసింది. పాక్ మీడియా వార్తలన్నీ అసత్యాలేనని భారత వర్గాలు తేల్చి చెప్పాయి.ఇక శ్రీలంకను ఆదుకునేందుకు భారత్ 53 టన్నుల వివిధ రకాల సహాయక సామగ్రిని పంపించింది. శ్రీలంక ఎయిర్ ఫోర్స్‌తో కలిసి భారత నేవీ పలు సహాయక చర్యల్లో పాల్గొంటోంది. జాతీయ విపత్తు నిర్వహణ బృందం, వైద్య బృందాన్ని కూడా శ్రీలంకకు పంపించింది. ఈ నేపథ్యంలో శ్రీలంక భారత్‌కు ధన్యవాదాలు కూడా తెలిపింది. మరో దిత్వా బారిన పడి ఇప్పటివరకూ 360 మంది కన్నుమూశారు. మరో 370 మంది గల్లంతయ్యారు. నిర్వాసితులుగా మారిన సుమారు 2 లక్షల మందిని ప్రభుత్వం తాత్కాలిక వసతి కేంద్రాలకు తరలి ంచింది. కండి, బదుల్లా, నువారా ఎలియా, మటాలే జిల్లాలో తుఫాను బీభత్సం అధికంగా ఉంది.

# విపక్ష పార్టీల ఫ్లోర్ లీడర్లతో స్పీకర్ ఓంబిర్లా సమావేశం

**న్యూ ఢిల్లీ :**పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో తొలి రెండు రోజులు ఎలాంటి చర్చ లేకుండా ముగిశాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ ఉభయసభల సభ్యులు ఆందోళనకు దిగడంతో గందరగోళం నెలకొంది. మంగళ వారం కూడా ముందుగా వందేమాతరం పై చర్చకు ప్రభుత్వం పూనుకోగా.. పై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి.తీవ్ర గందరగోళం కారణంగా లోక్‌సభ రేపటికి వాయిదాపడింది. ఇకముందు కూడా ఉభయసభలు సజావుగా సాగే అవకాశం లేకపోవడంతో స్పీకర్ ఓంబిర్లా విపక్ష పార్టీల



శాసనసభాపక్ష నేతలతో సమావేశమై పరిస్థితిని చక్కదిద్దాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పార్లమెంట్ హౌస్‌లోని స్పీకర్ చాంబర్‌లో ఈ సమావేశం జరుగనున్నట్లు సమాచారం.

# పార్లమెంటులో విపక్షం రచ్చ రాజకీయం !



పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఊహించినట్లుగానే వాయిదాలతో మొదలయ్యాయి గతానికి భిన్నాంగా సమావేశాలు ప్రారంభం కాలేదు. గతంలోనూ ఇలాగే వాయిదాల మీద వాయిదాలు పడుతూ..మధ్యమధ్యలో ప్రభుత్వం తనకు కావాల్సిన ఎజెండాను పూర్తి కానిచ్చుకుని, నిరవధికంగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇదే తంతు గత కొన్నేళ్లుగా చూస్తున్నాం. గొడవ చేయడం, తాము పట్టిన అంశంపైనే చర్చించాలని విపక్షం పట్టుబట్టడం..ప్రభుత్వం ససేమిరా అనడం..వాయిదా పడడం కూడా గత సమావేశాల్లో చూశాం. ఇప్పుడు కూడా అందుకు భిన్నంగా ఏమీ జరగడం లేదు. విపక్షాలు ఇదే పెద్ద విజయంగా భావిస్తున్నాయి. కోరుకున్న అంశంపై ఎలా చర్చించాలో తెలియని వారంతా పార్లమెంటులో ఎంపిలుగా ఉన్నారు. ఏ రూల్ కింద కోరితే చర్చకు వస్తుందో అందరికీ తెలుసు. కానీ రూల్ బ్రేక్ చేసి, పట్టుబట్టి చర్చించాలని కోరుకోవడం దుర్మార్గం. పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చించడం ద్వారా ప్రతిపక్షం ప్రధాన బాధ్యతను తీసుకోవాలి. కానీ గత దశాబ్దకాలంగా అలాంటి సంప్రదాయం తుంగలో తొక్కారు. గొడవ చేయడం విపక్షం వంతయితే..వాయిదా వేయడం ప్రభుత్వం విధానంగా మారింది. ఈ క్రమంలో సోమవారం ప్రారంభమైప పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే వాయిదాతో మొదలయ్యాయి. పార్లమెంటు కార్యకలాపాలను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లకుండా మొండిగా వ్యవహరించడంలో ఇరుపక్షాలు తమవంతు పాత్రను సమర్థంగా నిర్వహించాయి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై అత్యవసర చర్చ జరపాలని, ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం, దానిని తిరస్కరించడం ద్వారా విలువైన పార్లమెంట్ సమయం తొలిరోజు, మలిరోజు ఢిల్లీ కాలుష్యంలో కలిసి పోయాయి. సర్ ద్వారా నకిలీ, చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తే విపక్షాలకు అభ్యంతరం ఎందుకన్నది మొదట చర్చించాలి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారు ఇక్కడ ఓటు ఎలా పొందారన్నది రెండో ప్రశ్న. ఈ రెండింటికీ విపక్షాల వద్ద సమాధానం లేదు. ఒక రాజ్యాంగ సంస్థ ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే అవుతుంది. రాజ్యాంగ బుక్‌ను పట్టుకుని ఊరేగుతున్న రాహుల్, ఆయన అనుచరగణానికి ఇది కూడా తెలియకపోవడం మూర్ఖత్వంగానే చూడాలి. రాజ్యాంగ ప్రసాదించిన హక్కుల గురించి మాట్లాడుతున్న రాహుల్ పరివారం దీనిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడడం, వారు చేసే ప్రక్రియలను అడ్డుకోవడం రాజ్యాంగ రక్షణ అవుతుందా అన్నది రాహుల్ చెప్పాలి. ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎవరి ఓటయినా గల్లంతయితే నిలదీయా లి. ఇప్పటికే సుప్రీం గడప దొక్కిన రాహుల్ ఒక్క ఓటుపైనా అఫిడవిట్ దాఖలు చేసి ఆధారాలు చూపలేక పోయారు. బీహార్‌లో ఓటమి అన్నది రాహుల్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా తెలిసి చేస్తున్నవే తప్ప మరోటి కాదు. ఇందులో ప్రజలపై వారికి ఎలాంటి ప్రేమా లేదు. కేవలం అధికార దాహంతో చేస్తున్నవే. అలా కానట్లయితే పార్టమెంటులో చర్చకు నోటీస్ ఇచ్చి, తగిన సమయంలో చర్చించవచ్చు. కానీ అలా చేయడం లేదంటే..రచ్చ చేయడం వారి లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవల చనిపోయిన వారి ఆధార్ నంబర్లు దాదాపు 2కోట్లను ఉడాయ్ రద్దు చేసింది. అంటే అది తప్పుచేసినట్లుగా భావించాలా చనిపోయిన వారి ఓట్లు, ఊరుమారిన వారి ఓట్లు, అక్రమంగా దేశంలో ఓటర్లుగా నమోదైన విదేశీయుల ఓట్లను అలాగే ఉంచుమంటారా అన్నది రాహుల చెప్పాలి. నిజానికి అధికారంలోకి రావడమే లక్ష్యంగా రాహుల్ చేస్తున్న యాగీలో భాగమే ఈ ఓటు రచ్చ. ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను పక్కన పెట్టి తొలిరోజే పార్లమెంటరీ సాంప్రదాయాలను ప్రతిపక్షాలు తుంగలో తొక్కాయి. ఫలితంగా లోక్‌సభ వరుసగా రెండ్రోజులు పూర్తిగా స్తంభించిపోయింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఇది ఇలాగే కొనసాగుతుంది తప్ప కొత్తగా వీరినుంచి ఆశించడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే..ఎస్ఐఆర్‌పై పార్లమెంటు దద్దరిల్లింది. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభలో వాయిదాల పర్వం నడిచింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసాం..అని చెప్పుకోవడానికి తప్ప మరోటి కాదు. అందుకే తొలిరోజే.. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుపడుతూ ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ఇలా వారు అధికారంలో ఉ న్నప్పుడు బిజెపి కూడా చేసిన తతంగమే. ఇది కూడా తమ పోరాటంగా వారు భావిస్తున్నారు. పార్లమెంటు ను స్తంభింప చేయడం అన్నది ఓ విజయంగా భావిస్తున్నారు. సర్‌పై ఎలాగూ ప్రభుత్వం వెంటనే చర్చకు అనుమతించదు. ఎందుకంటే వాయిదా తీర్మానం అన్నది కొంపలు మునిగే సమయంలో మాత్రమే అనుమతిస్తారు. అందుకే విపక్షాలు ఇచ్చిన తీరర్మానాన్ని స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించడంతో వేదిక వద్దనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ నినదించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అన్ని అంశాలపై చర్చకు సిద్ధమే నని స్పష్టం చేశారు. ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదని స్పష్టం చేశారు.. ఇలా రెండోరోజూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. గతంలో ఆదానీ విసయంలో కూడా ఇలాగే చేశారు. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం విజయమనుకుంటే ప్రజలకు జవాబు చెప్పాలి. పార్లమెంట్ అన్నది ప్రజల సొత్తు. కవలం 20,30 మంది ఎంపిలది కాదని గుర్తించాలి. ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అంశంపై అత్యవసర చర్చకు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలిస్తున్నామని, అత్యవసర చర్చ సాధ్యం కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. ఆందోళన చేస్తున్నారంటే రాజకీయం తప్ప మరోటి కాదు. ఇలాంటి విపక్షాల వల్లనే పార్లమెంటులో ఏ సమస్యా చర్చకు రావడం లేదు. ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటోంది.

# కర్నాటకలో బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు

**డికె ఇంటికి వచ్చి అల్పాహారం చేసిన సిద్దు**

**అధిష్టానం కోరుకుంటే డికె సిఎం అవుతారని కామెంట్**



**బెంగళూరు,డిసెంబర్ 2:** కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ ఊహాగానాల వేళ బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు తెరపైకి వచ్చాయి. సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారం వేళ రెండు రోజుల క్రితం సీఎం సిద్ధరామయ్య నివాసానికి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా ఇప్పుడు డీకే ఇంటికి సీఎం సిద్దూ బ్రేక్‌ఫాస్ట్‌కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన ఇంటికి వచ్చిన సీఎంకు డీకే ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లో పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది కర్ణాటకలో సీఎం సీటుపై రగడ కొనసాగుతున్న వేళ.. మరోసారి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. మంగళవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాసానికి సీఎం సిద్ధరామయ్య వెళ్లారు. అనంతరం డీకే శివకుమార్‌కు సీఎం పదవిపై సిద్ధరామయ్య మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అధిష్ఠానం ఎప్పుడు ఆదేశిస్తే.. అప్పుడే డీకే సీఎం అవుతారన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలే పార్టీ ప్రధాన లక్ష్యమని ఇరువురు నేతలు పేర్కొన్నారు. అల్పాహారం అనంతరం డీకేతో అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, రైతుల సమస్యలు సహా పలు ఇతర విషయాలపైనా చర్చించినట్లు సిద్ధరామయ్య తెలిపారు. ఈ విషయాల్లో చర్చలు జరపడానికి పార్టీ హైకమాండ్ పిలిస్తే తాము ఇద్దరం దిల్లీకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వంలోని నేతలంతా ఐక్యంగా ఉన్నామని.. రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి పని చేస్తున్నామన్నారు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళు న్నామన్నారు. డిసెంబర్ 8న కాంగ్రెస్ ఎంపీల సమావేశం నిర్వహించడానికి ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇటీవల డీకే శివకుమార్ సిద్ధరామయ్య నివాసానికి వెళ్లి.. అల్పాహారం చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఇరువురు మీడియాతో మాట్లాడుతూ.. నాయకత్వ మార్పుపై కొద్ది రోజులుగా అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. ఇందులోభాగంగానే నేడు మరోసారి డీకే నివాసంలో భేటీ అయ్యారు.

# ఇమ్రాన్ పరిస్థితిపై ఆందోళన

**రోడ్డుపైకి వచ్చిన పార్టీ కార్యకర్తలు**

**రావల్పిండిలో ఆందోళనలు..నిషేధాజ్ఞలు అమలు**




**లాహోర్,డిసెంబర్ 2:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ మృతి చెందినట్లు వస్తోన్న వార్తల నేపథ్యంలో పాక్‌లో ప్రజాందోళన మిన్నంటింది. ఇమ్రాన్ ఖాన్‌ను ఎందుకు దాస్తున్నారంటూ ప్రజలు రోడ్డెక్కింది ఆందోళనకు దిగారు. దీంతో రావల్పిండిలో తీవ్ర ఉద్రిక్త పరిస్తితులు ఏర్పడ్డాయి. అయితే ఇమ్రాన్ మృతిని ఆ దేశ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. అయితే ఇమ్రాన్‌ఖాన్‌ను చూసేందుకు ఆయన కుటుంబసభ్యులను అనుమతించకపోవడం, అతని ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. మంగళవారం మాజీ ప్రధానికి అనుకూలంగా భారీ ర్యాలీకి రంగం సిద్ధం చేశారు. ఆందోళనకారులను అడ్డుకొనేందుకు ప్రభుత్వం రావల్పిండిలో సెక్షన్ 144 విధించింది. ప్రజా భద్రత దృష్ట్యా బుధవారం వరకు అన్ని బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని గ్రూపులు రావల్పిండిలో శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ వెల్లడించింది. ఈ పరిణామాల వేళ ఇమ్రాన్‌ఖాన్ కుమారులు ఖాసీం, సులేమాన్ మీడియాతో మాట్లాడుతూ.. తమ తండ్రి విషయంలో ఏదో జరగకూడనిది జరిగినట్లు అనుమానం వ్యక్తంచేశారు. ఆయన సురక్షితంగా ఉన్నారా, లేదా ఆరోగ్యంగా ఉన్నారా, మరణించారా అనే విషయాలు వెల్లడించకుండా జైలు అధికారులు తమను మానసికంగా హింసిస్తున్నారన్నారు. కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ.. తమ తండ్రిని చూసేందుకు అనుమతించట్లేదన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై తమకు ఎలాంటి సమాచారం అందట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత నెలన్నర రోజుల నుంచి ఆయనను ఎవరూ కలవకుండా 'డెత్ సెల్'లో ఒంటరిగా నిర్బంధించినట్లు వస్తున్న వార్తలు తమను ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి అడియాలా జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఆయన మృతి చెందినట్లు సోషల్‌మీడియాలో ఒక్కసారిగా వదంతులు తెర పైకి వచ్చాయి. బలూచిస్థాన్ రెబల్స్‌కు చెందిన 'ఎక్స్' ఖాతాలో దీనికి సంబంధించిన పోస్ట్ చేసింది. పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసీమ్ మునీర్, నిఘా విభాగం ఐఎస్ఐ కలిసి ఆయన్ని హతమార్చినట్లు వార్తలు వస్తున్నాయని రాసుకొచ్చింది. అలాగే పలు మీడియా సంస్థలు కూడా దీనికి సంబంధించి వార్తలను ప్రచురించినట్లు సామాజిక మాధ్యమాల్లో పలువురు పోస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ సోదరీమణులు ఇటీవల జైలు వద్దకువెళ్లి ఆయనను కలిసేందుకు ప్రయత్నించగా.. పోలీసులు

# గంజాయి డాన్ కామాక్షమ్మకు చెక్

**● ఆమె ఐదు ఇళ్లను నేలమట్టం చేసిన జనం**

**నెల్లూరు,డిసెంబర్ 2:** నెల్లూరులో సీపీఎం నేత హత్య కేసులో ప్రధాన నిందితురాలు, గంజాయి మాఫియా లేడి డాన్ కామాక్షమ్మకు చెందిన ఐదు ఇళ్లను మంగళవారం స్థానికులు నేలమట్టం చేశారు. నేరస్తులను పెంచి పోషించడంతోపాటు గంజాయి మాఫియా నడుపుతూ.. కామాక్షమ్మ తమను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసిందని ఈ సందర్భంగా స్థానికులు మండిపడ్డారు. తమ పిల్లలకు గంజాయి అలవాటు చేసి.. వారి జీవితాలతో చెలగాటం ఆడిందని వారు వాపోయారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై ఆమె అనుచరులు తీవ్రంగా దాడి చేయడమే కాకుండా హత్యాయత్నాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచలయ్య హత్య కేసులో కామాక్షమ్మతోపాటు ఇతర నిందితులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.స్థానిక ఆర్డీటీ కాలనీలో కూల్చివేసిన ఇళ్లలో కామాక్షమ్మ తన తల్లి సోదరులతో నివాసం ఉంటుంది. ఈ కాలనీలోని నివాసాలను కేంద్రంగా చేసుకుని ఆమె పలు అరాచకాలకు పాల్పడిందని స్థానికులు వివరించారు. సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసులో ప్రధాన నిందితులంతా కామాక్షమ్మతోపాటు ఆమె అనుచరులేనని స్థానికులు వివరిస్తున్నారు. కొన్ని ఏళ్లుగా కామాక్షమ్మతోపాటు ఆమె అనుచరులు ఇక్కడే ఉంటూ.. ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా వీరంతా.. యువతకు గంజాయి అలవాటు చేసి తమ నేర సామ్రాజ్యాన్ని విస్తరించారని పేర్కొన్నారు. నేపథ్యంలో కామాక్షమ్మ, ఆమె మరిదితోపాటు పలువురు అనుచరులపై వివిధ నేరాల కింద పోలీసులు కేసులు నమోదు చేశారని స్థానికులు వివరించారు. ఎన్నో ఏళ్లుగా ఆమె చేస్తున్న అరాచకాలు భరిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు.



# అతిశయోక్తులు, అవాస్తవాలు







విశాఖపట్టణంలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ నిర్మిస్తున్న ఒక గిగావాట్ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ఏర్పాటు గురించి నవంబర్ 19న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన గుత్తా రోహిత్ వ్యాసంలో అనేక అతిశయోక్తులు, అవాస్తవాలు ఉన్నాయి. మొదటగా గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులో అదానీ, ఎయిర్‌టెల్ కేవలం సహాయకులే (ఎనేబ్లర్లు) కానీ భాగస్వాములు కాదు. డేటా సెంటర్ స్థాపనకు అవసరమైన నిర్మాణాలు, గ్రీన్ ఎనర్జీ, మౌలిక వసతుల కల్పన అదానీ గ్రూప్ ఏర్పాటు చేస్తే, సముద్ర గర్భ కేబుల్స్, అంతర్జాతీయ డేటా ట్రాన్సిట్, అంతర్జాల సదుపాయాలను ఎయిర్‌టెల్ సమ కూరుస్తుంది. నిజానికి యూఎస్ఏలోని 50 రాష్ట్రాలలో 5,426 డేటా సెంటర్లు, చైనా, యూరోప్, సింగపూర్ తదితర దేశాలలో వందలాది డేటా సెంటర్లు ఉన్నాయి. భారతదేశంలో ప్రభుత్వ డిజిటల్ ఇండియా కార్యక్రమం, డేటా లోకలైజేషన్ విధానాలు, ఇంటర్నెట్ విస్తరణ, స్మార్ట్‌ఫోన్లు, ఈ%-%కామర్స్, డిజిటల్ సేవల విస్తరణ వల్ల డేటా ఉత్పత్తి పరిమాణం విపరీతంగా పెరిగి డేటా సెంటర్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ డేటాలో భారత్ 20శాతం ఉత్పత్తి చేస్తున్నా, ప్రపంచ డేటా సెంటర్ సామర్థ్యంలో దాని వాటా కేవలం మూడు శాతం మాత్రమే. మన డేటా వేరే దేశాల్లో ఉండకూడదని ఇటీవల ప్రభుత్వం విధించిన నిబంధన వల్ల మన దేశంలో డేటా సెంటర్ల ఏర్పాటు అనివార్యం అయ్యింది.గూగుల్ అమెరికా వెలుపల ఇంత భారీ స్థాయి పెట్టుబడులతో భారతదేశంలో తొలి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ విశాఖలో ఏర్పాటు చేయడం సామాన్య విషయం కాదు.

# రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

**● వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ ● వరంగల్‌లో బార్ అసోసియేషన్‌లో రక్తదాన శిబిరంలో పాల్గొన్న న్యాయవాదులు**






**వరంగల్ ,డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రక్త దానంతో ఎందరో ప్రాణాలను కాపాడ వచ్చని, తలసేమియా, హిమోఫీలియా లాంటి రోగులకు రక్త దానం ఎంతో మేలు చేస్తుందని, రక్త దానం చేయండి ప్రాణాలు కాపాడండని న్యాయవా దులకు వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ కోర్టు ప్రాంగణం డి ఎల్ ఎస్ సేవా సదన్ లో వరంగల్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ మరియు వరంగల్ డిస్ట్రిక్ట్ బార్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరం ప్రారంభించి ఆమె మాట్లాడారు. వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు నిర్మల గీతాంబ, పట్టాభి రామారావు న్యాయమూర్తులు ప్రసంగిస్తూ రక్తదానం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడబడుతాయని, రక్తదాన ఆవశ్యకత గురించి ప్రచారం చేసి కోర్టు ఆవరణలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. రక్తదాన శిబిరం ఒక సేవా కార్యక్రమమే కాకుండా, మానవతకి ప్రతీకని న్యాయవాదులు న్యాయం కోసం పోరాడడంతో పాటు సామాజిక బాధ్యతతో రక్తదానం చేయడం సమాజానికి మంచి సందేశం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ ప్రసంగిస్తూరక్తం కొరత తీవ్రంగా పెరుగుతున్న తరుణంలోథలసీమియా పిల్లలు, అత్యవసర శస్త్రచికిత్సలు,క్యాన్సర్, ప్రమాద బాధితులుప్రాణాలు చేతిలో పెట్టుకొని రక్తానికై ఎదురు చూస్తున్నారని,మన దేహం నుంచి వెలువడే ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలకు వెలుగునిస్తుందని రక్తం ఇవ్వండం ప్రాణాన్ని నిలబెట్టడం మనిషితనమని, మానవత్వానికి ప్రతీకని అన్నారు. ప్రతివారు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సాయి కుమార్, న్యాయమూర్తులు క్షమా దేశ్ పాండే, రామలింగం, నారాయణ బాబు, ఉషా క్రాంతి, పూజ, నందికొండ రితిక, హారిక, వెంకట చంద్ర ప్రసన్న, వరంగల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్, ప్రధాన కార్యదర్శి డి. రమాకాంత్, సంయుక్త కార్యదర్శి మునిపట్ల శ్రీధర్, మహిళా సంయుక్త కార్యదర్శి రేవూరి శశిరేఖ, హనుమకొండ బార్ మహిళా సంయుక్త కార్యదర్శి, కోశాధికారి సిరిమల్ల అరుణ, వరంగల్, హనుమకొండ గ్రంథాలయ కార్యదర్శులు గుండ కిషోర్, వెంకట్, సీనియర్ ఇ.సి మెంబర్ ఇజ్జెగిరి సురేష్, మహిళా సీనియర్ ఇ.సి కళకోట్ల నిర్మల జ్యోతి, ఇ.సీ సభ్యులు మర్రి రాజు, జాటోతు రవి, తోట అరుణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హన్మకొండ శాఖ పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె కిషన్ రావు, బ్లడ్ డోనర్ మోటివేటర్ గంధసిరి శ్రీనివాస్, మడిపల్లి ఆనంద్ గౌడ్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసారు. రక్తదానం చేసిన 60 మంది న్యాయవాదులకు ప్రతి సభ్యునికి పండ్లు పంపిణీ చేసి సర్టిఫికేట్లు ఇచ్చి అభినందనలు తెలిపారు. రక్తంతో ప్రాణాలను కాపాడే ఈ సేవలో పాల్గొన్న అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# టీబీ నియంత్రణకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి

**● హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**




**హన్మకొండ,డిసెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్) :**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పట్టణ ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన మార్గ దర్శకాలకు అనుగుణంగా స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పట్టణ పరిధిలోని బోడగుట్ట, సోమిడి వడ్డేపల్లి, లష్కర్ సింగారం, పెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రాలు, హసన్ పర్తి, కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో 1,98,000 ప్రభావిత గ్రూపులకు చెందిన వారిని పరీక్షించి అవసరమైన పరీక్షలు నిర్వహించవలసి ఉండగా1,30,049 మందికి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. స్క్రీనింగ్ తక్కువగా నిర్వహించిన వడ్డేపల్లి, లష్కర్ సింగారం , కడిపికొండ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులను ఇందుకు గల కారణాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేశంలో టీబీ నిర్మూలన లక్ష్యంగా ఈ కార్యక్రమం టీబీ ముక్త్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో టీబీ నియంత్రణ కార్యక్రమాలకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని దానికి అనుగుణంగా స్క్రీనింగ్, ఎక్స్ రే, నాట్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన మొబైల్ ఎక్స్ రే మిషన్ ను పరిశీలించి ప్రణాళిక ప్రకారం ఎక్కడైతే ఎక్స్ రే పరీక్షలు తక్కువగా నిర్వహించారో అక్కడి ప్రజలకు అవగాహన కల్పించి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్క్రీనింగ్ బాగానే చేస్తున్నప్పటికీ పట్టణ పరిధిలో మాత్రం చాలా తక్కువగా ఉందని అన్నారు. పట్టణ ప్రాంతాల లో కూడా స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. వైద్యాధి కారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని పేర్కొన్నారు. అందు బాటులో ఉన్న సిబ్బంది, వనరులతో టిబి ముక్త్ భారత్ ఎన్సిడి, మాతా శిశు సంక్షేమంతో పాటు ఇతర అన్ని ఆరోగ్య కార్య క్రమాలు లక్ష్యాలను సాధించాలని, లేనట్లయితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య టీబీ ముక్త్ భారత్, గర్భిణీ స్త్రీల నమోదు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉన్న ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎం లు, ఆశాలవారీగా సమీక్షించి కారణాలను తెలుసుకొని వాటిని అధిగమించి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. 100 శాతం ప్రసవాలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగడానికి ప్రోత్సహించిన ఆరుగురు ఆశాలను శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, పీవోడిటి డాక్టర్ ప్రభుదాస్, జ్ఞానేశ్వర్, డెమో వి. అశోక్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి



**సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ కృషి చేయాలి**

**- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్**

**నర్సంపేట డిసెంబర్ 02 :** ఈనెల 5న నర్సంపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు.నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన యుత్ కాంగ్రెస్ సమావేశంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యా, వైద్యం, రోడ్లు, త్రాగునీరు, సాగునీరు, మరియు పలు ప్రభుత్వ రంగ సంస్థల భవనాల నిర్మాణాలను చేపట్టి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే గొప్ప సంకల్పంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి వారిని ఒప్పించి మెప్పించి నియోజకవర్గ అభివృద్ధికీ 1000 కోట్ల నిధులను తీసుకొచ్చి ఈనెల 5న సీఎం రేవంత్ రెడ్డి చేతుల శంకుస్థాపన పనులను ప్రారంభోత్సవం చేసుకోబోతున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నానని అన్నారు, నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మొదటి సభను విజయవంతం చేయవలసిందిగా యూత్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు, అదే విధంగా నియోజకవర్గంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రమించాలని రాష్ట్రంలోనే అత్యధిక సర్పంచ్ స్థానాలను మన నియోజకవర్గంలో గెలిపించుకొని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గౌరవ ప్రతిష్టలు రాష్ట్రవ్యాప్తంగా చాటే బాధ్యత ప్రతి యూత్ కాంగ్రెస్ నాయకుడిపై ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్ గౌడ్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద నరేష్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లం హరీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గద్ద అఖిల్, మహమ్మద్ సల్మాన్, దేశి సాయి పటేల్, మచ్చకంటి మనోజ్ కుమార్, మంచాల హరీష్, గద్ద నిఖిల్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ అనంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

**● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హన్మకొండ,డిసెంబర్ 2 :** పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది సేవా కార్య క్రమాలకు సమయం కేటాయి ంచాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీర్ఘ కాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల మంగళవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవలందించిన పదవీ విరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బును భవిష్యత్తు అవసరాలకు భద్ర పర్చుకోవాలని సీపీ సూచించారు.ో అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీ, సురేంద్ర, ఆర్.ఐ సతీష్, స్పర్జన్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**హన్మకొండ,డిసెంబర్ 2 :** టిపిసిసి ఉపాధ్యక్షుడు బందెల రాజ భద్రయ్య ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మానాడు అధ్యక్షులు గోల అరుణ్ కుమార్ తెలంగాణ మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు బందెల యాదలక్ష్మి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజ కుమార్ సికింద్రాబాద్ అధ్యక్షులు మంచాల దామోదర్ సర్దార్ రాజశేఖర్ ఎల్లావుల రాజేందర్ యాదవ్ మానుపాటి పార్థు వల్లెపు నితిన్ రెడ్డి రాజారావు అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు ఆర్ట్ ఫెస్ట్‌కి సాగంటి చిత్రం ఎంపిక





**హన్మకొండ,డిసెంబర్ 2 :**డిసెంబర్ 3,4,5 తేదీలలో హైదరాబాద్ ఫైన్ ఆర్ట్స్ కాలేజీ కేంద్రంగా కళాయజ్ఞ సృష్టికర్త ఏలూరి శేష బ్రహ్మం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఒంగోలు ఆర్ట్ ఫెస్ట్-2025 (ఆర్ట్ ఎగ్జిబిషన్) లో హన్మకొండ కు చెందిన ప్రముఖ చిత్ర కారిణి, విద్యా కళాశాల అధ్యాపకురాలు, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మంజుల సాగంటి కుంచె నుండి ప్రాణం పోసుకున్న చిత్రం ఎంపిక అయింది. "భారత దేశ సంప్రదాయ గృహాలు" అనే ప్రత్యేక అంశం పై రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 100 మంది ప్రముఖ ఆర్టిస్టులు పాల్గొనే ఈ ప్రదర్శన కు తన చిత్రం ఎంపిక కావడం గర్వ కారణం అని మంజుల సంతోషాన్ని మీడియాతో పంచుకున్నారు. ప్రస్తుతం కాంక్రీటు గోడల్లో ఉంటున్న సమాజానికి ప్రాచీన సంప్రదాయ రీతుల్లో కట్టిన నివాసాలు ఎలా ఉండేవో తెలియజేసే ఈ ప్రదర్శనకు ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల ముఖ్య అతిథిగా రానున్నారని అందు బాటులో ఉండి, ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరు ఆహ్వానితులే అని మంజుల తెలిపారు.

# వెల్లంపల్లి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ - బీఆర్ఎస్ మధ్యే ప్రధాన పోరు




**పరకాల, డిసెంబర్ 02** పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వేడి మొదలైంది. గ్రామ రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ముందంజ ఉన్నట్లు స్థానిక వర్గాల అభిప్రాయం. గతంలో దాదాపు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి రెండో ప్రాధాన్యత ఇస్తున్నట్టుగా గ్రామస్తులు భావిస్తు న్నారు.ఇక భారతీయ జనతా పార్టీ విషయానికి వస్తే,... ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో డిపాజిట్ కూడా రాకపోవడం ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. దీనివల్ల స్థానిక ప్రజల అంచనా ప్రకారం బీజేపీ మూడో స్థానానికే పరిమితమయ్యే అవకాశం కనిపిస్తోంది.అదే సమయంలో, సర్పంచ్ పదవికి పోటీలో ఉన్న అభ్యర్థులలో స్థానికంగా ఉంటూ ప్రజలతో మమేకమై పనిచేసే అభ్యర్థికే మద్దతు ఇవ్వాలని గ్రామంలోని విద్యావేత్తలు, మేధావులు, యువతరం చర్చించుకుంటున్నారు. ప్రజల్లో మంచి పేరు, సేవా భావం ఉన్న నాయకుడే గ్రామ అభివృద్ధికి దోహదపడతాడన్న నమ్మకం వ్యక్తమవుతోంది.మరికొద్ది రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలా? లేక ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్‌కు అవకాశమివ్వాలా? అన్నది గ్రామ రాజకీయాల్లో ప్రధాన చర్చాంశంగా మారింది. ముఖ్యంగా వెల్లంపల్లి సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థులకు కనీసం 10 ఓట్లయినా పడతాయా లేదో అని ప్రజలు హేళనగా అనుకుంటున్నారు. ఎన్నికల వేళ వెల్లంపల్లి రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయో ఆసక్తికరంగా మారింది.

# గుండం వెంకటరెడ్డి నివాళులర్పించిన తన్నీరు నాగేశ్వరరావు





**డిసెంబర్ 3 ఎన్టీఆర్ జిల్లా :** వత్సవాయి మండలం భీమవరం గ్రామ పార్టీ అధ్యక్షులు గుండం రంగారెడ్డి తండ్రి వెంకటరెడ్డి దశ-దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వారితో పాటు నాయకులు మాజీ సాగర్ లెఫ్ట్ కెనాల్ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ప్రముఖ నాయకులు మారెళ్ళ సూరరెడ్డి, కాటేపల్లి రవి, నంబూరి రవి, దర్శనాల వెంకటరమణ, చింతకుంట్ల వెంకటనారాయణ రెడ్డి, వూట్ల నాగేశ్వరరావు, పాపినేని వెంకటేశ్వరరావు, గంగిపోగు రమేష్, బూడిద నరసింహారావు, పింగళి నరసింహారెడ్డి, రెంటాల నాగభూషణం, కిలారు హనుమయ్య, రాయల సూర్య నారాయణ, షేక్ నాగులుమీరా తదితరులు నివాళులర్పించారు

## పవిత్రోత్సవమ్నులో రెండో రోజైన విశ్వక్సేన పూజ పుణ్యాహం పవిత్ర శుద్ధి అగ్ని మదనం అగ్ని ప్రతిష్టాపన ప్రధాన హెూమములు కార్యక్రమం




. **ఎన్టీఆర్ జిల్లా** : జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు జరుగుచున్న పవిత్రోత్సవమ్నులో రెండో రోజైన నేడు విశ్వక్సేన పూజ పుణ్యాహం పవిత్ర శుద్ధి అగ్ని మదనం అగ్ని ప్రతిష్టాపన ప్రధాన హెూమములు నిర్వహించడం జరిగినది అనంతరం సాయంత్రం 6:00 నుండి అగ్ని ధ్యానాలు మహా శాంతి హెూమాలు ప్రధాన హెూమములు సర్వదేవత ఆహ్వానము జరుగునని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కే రవీంద్ర భరద్వాజ్ ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి నూతక్కి.సాంబశివరావు వారు తెలియజేసి ఉన్నారు

# వైద్య కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే విద్యార్థుల మధ్య ఘర్షణలు : ఏఐఎస్ఎఫ్,ప్ర ఏలూరు జిల్లా అధ్యక్షులు డి.శివకుమార్



**ఏలూరు జిల్లా :** ప్రభుత్వ వైద్య కళాశాల యాజమాన్యం నిర్లక్షం వల్లే విద్యార్థుల మధ్య ఘర్షణలు చోటుచేసు కుంటున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ విమర్శించారు. ఏలూరులోని వైద్య కళాశాలలో విద్యార్థుల పట్ల ర్యాగింగ్ కు పాల్పడటం బాధాకరమన్నారు.వైద్య కళాశాలలో చదువుతున్న విద్యార్థుల మధ్య ర్యాగింగ్ జరుగు తుందనితెలిసినప్పటికి కళాశాల యాజమాన్యం, హాస్టల్ వార్డెన్ విద్యార్థులను పట్టించుకోక పోవడం వల్లే సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ అనే పేరుతో జూనియర్ విద్యార్థులను ఇబ్బందు లకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులు చదవాలంటే ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత ఏడాది వైద్య కళాశాల హాస్టల్లో ఎలుకలు వస్తున్నాయని విద్యార్థులు ఇబ్బందికి గురవటం జరిగిందనే విషయాన్ని గుర్తు చేశారు. హాస్టల్లో భోజన సౌకర్యాలు సక్రమంగా లేవంటూ వైద్య విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివకుమార్ విమర్శించారు.అందువల్ల తక్షణమే ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో జరుగుతున్న అరాచకాలను అరికట్టడంతో పాటు జిల్లా అధికారులు కళాశాలకు పరిశీలించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని శివ కుమార్ డిమాండ్ చేశారు.

## చింతలపూడి పట్టణంలోని కొప్పుల వారి వీధిలో కూటమి నాయకులు పెంచల అందజేత



**ఏలూరు జిల్లా :**
చింతలపూడి పట్టణంలోని కొప్పుల వారి వీధిలో టిడిపి కార్యదర్శి శేషగిరిరావు కూటమి నాయకులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేశారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ చందు పెన్షన్ దారులు పాల్గొన్నారు .

# పింఛన్లను పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదే

**-రాజంపేట నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు కాడే చెంచయ్య నాయుడు**



**రాజంపేట డిసెంబరు,02** పింఛన్లను రూ.4వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిదేనని రాజంపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కాడే చెంచయ్య నాయుడు స్పష్టం చేశారు. మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ పోలీసు బెటాలియన్ వద్ద ఎన్టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ఆయన సోమవారం ప్రారంభించారు.లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల సమస్యలను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సామాజిక పింఛన్లను రూ.వెయ్యి నుంచి రూ.2వేలకు,ఆ తరువాత రూ.3వేల నుంచి ఒకేసారి రూ.4వేలకు పెంచి వారిని ఆదుకున్నారని చెప్పారు.గత ప్రభుత్వ హాయాంలో పింఛన్ను రూ.2వేలు నుంచి రూ.3వేలకు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని అన్నారు.పేదల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉండేది టిడిపి ప్రభుత్వమేనని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగుతోందని చెప్పారు. తప్పుదోవ పట్టించిన వ్యవస్థను ముఖ్యమంత్రి తన అపార అనుభవంతో గాడిన పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాడే కదిరేగారి శ్రీనివాసులు నాయుడు,సిద్ధవటం టిడిపి అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్, జిల్లా యాదవ సంఘం సెక్రటరీ కృష్ణ, పార్ల శ్రీనివాసులు, పంచాయతీ సెక్రటరీ సుధీర్ పాల్గొన్నారు.

# దివ్యాంగుల్లో దైవత్వాన్ని దర్శించలేమా !

**(03 డిసెంబర్ "అంతర్జాతీయ దివ్యాంగుల దినం" సందర్భంగా)**

ఒక వ్యక్తి దీర్ఘ-కాలం పాటు శారీరక, మానసిక, మేధో లేదా స్పర్శ బలహీనతలు కలిగి సమాజంలో తమ సామర్థ్యాలను పూర్తిగా వినియోగించుకోవడంలో విఫలం కావడాన్ని "దివ్యాంగులు, అంగవైకల్యం కల వారు లేదా వికలాంగులు" వర్గంగా చూస్తారు. ప్రపంచవ్యాప్తంగా 16 శాతం జనాభా వికలాంగులుగా జీవితాలను భారంగా గడుపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 80 శాతం దివ్యాంగులు అభివృద్ధి చెందిన దేశాల్లోనే ఉన్నారని, వీరిలో 46 శాతం వయోవృద్ధులు ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రతి ఐదుగురితో ఒక్క మహిళ, ప్రతి 10 మందిలో ఒక పిల్లాడు అంగవైకల్య వలయంలో చిక్కుకుంటున్నారు. దివ్యాంగుల్లో సగం మందికి వైద్య సదుపాయాలు అందడం లేదని, 70 శాతం మందికి వీల్చైర్ అవసరం ఉందని, 90 శాతం మందికి వినికిడి పరికరాలు అందవలసి ఉందని తేలింది. పౌర సమాజంలో దివ్యాంగులు నిరాదరణ, వివక్ష, చిన్న చూపు, చీదరింపు, అగౌరవం లాంటివని ఎదుర్కొంటున్నారు. వీరికి అందవలసిన గుర్తింపు, గౌరవం, మానవ హక్కులు, ఉద్యోగ ఉపాధులు , నాయకత్వ అవకాశాలు అందడం లేదు.

సమ్మిళిత సుస్థిర భవితకు దివ్యాంగులకు నాయకత్వ బాధ్యతలు:
దివ్యాంగుల సమస్యలను అధ్యయనం చేసిన ఐరాస-డబ్ల్యూహెచ్ఓ ప్రతి ఏట 03 డిసెంబర్న ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం" జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. అంతర్జాత దినం - 2025 ఇతివృత్తంగా "దివ్యాంగుల ఉన్నతికి సమ్మిళిత సామాజికాభివృద్ధి" అనబడే అంశాన్ని తీసుకున్నారు. సామాన్య జనానికి సమానంగా దివ్యాంగులకు వైద్య ఆరోగ్య సంరక్షణ చర్యలు వేగం పుంజుకోవాలని, ఈ దిశగా ఐరాస పలు సూచనలు, సలహా సహాయాలను అందించడానికి ముందుకు రావడం హర్షదాయకం. వికలాంగులను గౌరవించడం, విద్య అందించడం, సాధికారతను శక్తివంతం చేయడం, మానవ హక్కులను పరిరక్షించడం, దివ్యాంగ విజేతలను సన్మానించడం లాంటివి ఈ వేదికపై చర్చించడం కొనసాగుతున్నది. ప్రపంచ దివ్యాంగుల్లో 56 శాతం మహిళలు, 44 శాతం పురుషులు ఉన్నారు. దివ్యాంగుల్లో 69 శాతం వరకు గ్రామీణ జనాభా మాత్రమే ఉండడం గమనించారు.

దివ్యాంగుల్లో విజేతలు :
భారత్లో దాదాపు 8 శాతం జనాభా వికాంగులుగా నమోదు అయ్యారు. దివ్యాంగుల్లో 21 రకాల వైకల్యాలు కనిపిస్తాయి. వీటిలో ముఖ్యమైనవిగా దృష్టి దోషం (అంధత్వం, మంద దృష్టి), వినికిడి లోపం (చెవుడు, వినికిడి మందగించడం), మాట్లాడలేక పోవడం (మూగతనం, మాటల్లో స్పష్టత కొరవడడం), నడక లోపం(లిప్రసీ చికిత్స పొందిన వారు, సెరిబ్రల్ పాల్సీ, మరగుజ్జు లోపం, కండరాల లోపం, ఆసిడ్ దాడి బాధితులు), మానసిక వైకల్యం, బహు అంగవైకల్యం, రక్త రుగ్మతలు(హిమోఫిలియా, తలసేమియా, సికిల్ సెల్ రుగ్మత), నరాల బలహీనత (మల్టిపుల్ స్లిరోసిస్, పార్కిన్సన్ వ్యాధి), ఇతర వైకల్యాలు వస్తాయి. దివ్యాంగుల్లో 20 శాతం నడక లోపం, 18.9 శాతం వినికిడి లోపం, 18.8 శాతం దృష్టి దోషం, 5.6 శాతం మానసిక వైకల్యం కలిగిన వారు ఉన్నారు. వైకల్యాన్ని జయించి విజేతలుగా నిలిచిన భారతీయ ప్రముఖుల్లో శాస్త్రీయ నాట్యకారిణి సుధా చంద్రన్ (నడక లోపం), సంగీత దర్శకుడు రవీంద్ర జైన్ (దృష్టి దోషం), టీవీ నిర్వాహకులు రామకృష్ణన్ (నడక లోపం), బ్యాడ్మింటన్ ఆటగాడు గిరీష్ శర్మ (నడక లోపం), క్రికెటర్ ప్రీతి శ్రీనివాసన్ (నడక లోపం), డాక్టర్ సత్యేంద్ర జైన్ (నడక లోపం), టెన్నిస్ క్రీడాకారుడు ప్రభు (నడక లోపం), స్కైడైవర్ విశ్వనాథన్ (నడక లోపం) పర్వతారోహకురాలు అరుణ సిన్హా (నడక లోపం)లాంటి పెద్దలు ఉన్నారు.వికలాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయాలు, ఉత్తమ జీవనశైలి అందించడం, అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వడం, ఉచిత విద్య, సామాజిక భద్రత, డిజిటల్ వనరుల అందుబాటు, సమాచార కల్పన, ఉచిత వైద్యం, దివ్యాంగుల హక్కుల సంరక్షణ, ఉచిత న్యాయ సేవలు, ఉద్యోగాల్లో తగిన రిజర్వేషన్లు లాంటి చేయూతను ఇవ్వడం ప్రభుత్వ పౌర సమాజ సనీస బాధ్యత అని తెలుసు కోవాలి. దివ్యాంగుల్లో ఆనందాల వెలుగులు చూడాలి.వికలాంగుల సేవలు దేశాభివృద్ధికి తోడ్పడాలి. దివ్యాంగుల్లో దైవత్వాన్ని దర్శించాలి. మేం ఉన్నామనే భరోసాను ఇవ్వాలి. వికలాంగుల ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపజేయాలి. వారి వారి సామర్థ్యాలను బట్టి తగు అవకాశాలను కల్పించాలి. దివ్యాంగుల ముఖాలపై నవ్వుల పువ్వులు వికసించా విధం మానవ సమాజం స్పందించాలి.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

# నైపుణ్య విద్య, ఆకర్షణీయ వ్యక్తిత్వాలే ఉజ్వల భవిష్యత్తుకు పునాది - లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, వ్యక్తిత్వ వికాస నిపుణులు







**వేములవాడ, డిసెంబర్ 2:** నైపుణ్యాలతో కూడిన విద్యతో పాటు ఆకర్షణీయమైన వ్యక్తిత్వం కలిగిన యువతకు ఆకాశమే హద్దని, ఉన్నత స్థాయికి చేర్చడానికి నిచ్చెన మెట్ల వలె ఉపయోగపడతాయని ప్రముఖ కాలమిస్టు, వ్యక్తిత్వ వికాస నిపుణులు లయన్: కెప్టెన్: డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఆవరణలో నిర్వహిస్తున్న ఎన్సిసి సంయుక్త వార్షిక శిక్షణా శిబిరంలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అలవర్చుకున్న యువతకు గమ్యం చేరడం సులభం అవుతుందని అన్నారు. ప్రతి ఒక్క యువతీయువకులు సద్గుణాలు, మంచి అలవాట్లను కలిగి ఉండాలని సూచించారు. డిజిటల్ యుగంలో సామాజిక మాధ్యమాలు మన ఏకాగ్రతను భంగపరిచడంతో యువ శక్తి నిర్వీర్యం అవుతున్నదని తెలిపారు. నిర్దిష్ట లక్ష్య సాధనకు క్రమశిక్షణతో కూడిన కృషి అవసరమని పేర్కొన్నారు. చదువుకు తగిలిన స్కిల్స్, అదనపు విద్యార్హతలు, సాధించిన విజయాలు, అందరి కన్న ఒక అడుగు ముందుకు వేయడం, సర్వోత్తమ వ్యక్తిత్వం లాంటి లక్షణాలు కలిగిన యువతకు ఆకర్షణీయమైన వేతనంతో కూడిన అవకాశాలు ఎదురు చూస్తున్నాయని తెలిపారు. సభాధ్యక్షత వహించిన క్యాంపు కమాండెంట్ కల్నల్ జయంత మాట్లాడుతూ విద్యకు పరిపూర్ణ ఆటిట్యూడ్ తోడైతే ఎలాంటి అవరోధాలు లేకుండా ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కెప్టెన్: డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డిని కమాండింగ్ అధికారి కల్నల్ జయంత ప్రశంసాపత్రంతో సత్కరించారు. శిబిరంలో క్యాంపు డిప్యూటీ కమాండెంట్ కల్నల్ కృష్ణ, ఎన్సిసి అధికారి పి రాజు, సుబెదార్ మేజర్ సాగర్ సింగ్, హవల్దార్ సూర్యప్రకాశ్, ఏంన్ఓలు మహేష్, శ్యామ్, సరిత, శ్రీకళలతో పాటు 500

# వేములవాడ దేవాలయంలో సైట్ మ్యూజియం ఏర్పాటు ఆవశ్యకత!

**ఎమ్మెల్యే, ఆలయ ఈవో ను కలిసిన పురావస్తు అధికారి!**




**వేములవాడ, డిసెంబర్ 2:** దక్షిణ భారత దేశంలోనే వేములవాడ దేవస్థానం సుప్రసిద్ధ మయినది. ఇక్కడ దేవాలయ విస్తరణ, పునర్నిర్మాణ పనులు సుమారు 200 కోట్ల రూపాయలతో జరుగుతున్నాయి. ఈ దృష్ట్యా ఇక్కడి ప్రధాన దేవాలయం, అనుబంధ దేవాలయాల లోని ప్రాచీన పురావస్తు విగ్రహాలు, డజన్ కు పైగా ఉన్న శాసనాలను పదిల పరచి సైట్ మ్యూజియం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు కరీంనగర్ సహాయ పురావస్తు సంచాలకులు ఎన్. సాగర్, స్థానిక చరిత్ర కారులు సంకేపల్లి నాగేంద్రశర్మ లు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో ఎల్. రమాదేవి గార్లను కలిసి సైట్ మ్యూజియం ఏర్పాటు ఆవశక్యతను వివరించారు. సుమారు 1500 ఏండ్ల నుండి 2 వేల సంవత్సరాల చరిత్ర గల ఈ క్షేత్రాన్ని వేములవాడ చాళుక్యులు వేములవాడను రాజధానిగా చేసుకొని 223 సంవత్సరాలు పాలించారు. అంతకు ముందు బాదామి చాళుక్యుల ఆధీనంలో ఈ ప్రాంతం ఉంది. సామాన్య శకం 973 కల్యాణి చాళుక్యులు, కాకతీయుల పాలించారు. వేములవాడ రాజన్న గుడిని 1970ది74 మధ్య కాలంలో విస్తరించారు. 50 ఏండ్ల తర్వాత తదుపరి ప్రస్తుతం దేవాలయం విస్తరణ పనులు వేగవంతంగా జరుపుతున్నారు. బాదామి చాళుక్యులు కాలం నాటి వినాయక విగ్రహాలు, వేములవాడ చాళుక్య ప్రభువు రెండవ అరికేసరి సామాన్య శకం 945 లో వేయించిన శాసనం, 1083లో కల్యాణి చాళుక్యుల మహా మండలేశ్వరుడు రాజాదిత్యుడు వేయించిన శాసనాలు రెండు రాజన్న ఆలయం ఆవరణ లో ఉన్నాయి. అంతేగాక చాళుక్య రాణి విగ్రహం, అద్దాల మండపం స్తంభాలు, 50 ఏండ్ల క్రితం భీమేశ్వరాలయం లో పదిల పరచిన జైన, బౌద్ధ, ప్రాచీన హిందూ విగ్రహాలను, కోటిలింగాల స్తంభాల పై ఉన్న శాసనాలను పదిలం చేసి ఒక సైట్ మ్యూజియం నిర్మించాలని పురావస్తు సహాయ సంచాలకులు ఎన్. సాగర్ ఈవో, ఎమ్మెల్యే గార్లకు వివరించారు. పురావస్తు అధికారి సాగర్ బృందం భీమేశ్వరాలయాన్ని సందర్శించి పూజలు చేశారు. భీమేశ్వరాలయం గోడకు ఉన్న ప్రాచీన శాసనాన్ని, బాదామి చాళుక్యుల కాలం నాటి వినాయక విగ్రహాన్ని వీరు ప్రత్యేకంగా పరిశీలించారు. వేములవాడ దేవస్థానంలో సైట్ మ్యూజియం ఏర్పాటు చేయాలన్న తమ వినతిని పరిశీలించడానికి ఎమ్మెల్యే, ఈవో రమాదేవి గార్లు అంగీకరించడం పట్ల పురావస్తు అధికారి సాగర్ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. వేములవాడ క్షేత్రాన్ని, ఇక్కడి చారిత్రిక అంశాలపై గతంలో సుప్రసిద్ధ చరిత్ర కారులు డా. నేలటూరి వెంకట రమణయ్య, బీ ఎన్.శాస్త్రి, ధూపాటి వెంకట రమణ కవులు, డా.జైశెట్టి రమణయ్య తదితరులు పరిశీలించి పుస్తకాలు రాశారు. ఇక్కడి శాసనాల్లో వేములవాడ పేరు లెంబాల వాటికగా పేర్కొన్నారు. ఆలయ ఇంజనీరింగ్ అధికారులను కూడా పురావస్తు అధికారుల బృందం కలుసుకొని చర్చించారు.

sankepally Nagendra Sharma,
స్థానిక చరిత్ర కారులు,వేములవాడ.

# ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య






**ఎన్టీఆర్ జిల్లా :** జగయ్యపేట పట్టణంలోని ఈరోజు నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఉద్దేశించిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పియం.ఎ.వై.) 2.0 పథకం కింద ఇళ్ల నిర్మాణానికి మంజూరైన పత్రాలను స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఈరోజు మున్సిపల్ ఆఫీస్ కార్యాలయం లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఒక ప్రాథమిక అవసరమని, పక్కా ఇళ్లు నిర్మించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు, వారికి భద్రత, గౌరవప్రదమైన జీవితం లభిస్తాయని తెలిపారు. ఈ పథకం కింద సొంత స్థలం కలిగిన అర్హత గల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం మొత్తం రూ. 2.50 లక్షల (రెండున్నర లక్షల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోందని స్పష్టం చేశారు.ఈ రూ. 2.50 లక్షల మొత్తాన్ని ఇళ్ల నిర్మాణం పురోగతి ఆధారంగా పారదర్శకంగా, విడతల వారీగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. లబ్ధిదారులకు మొదటగా, మంజూరు పత్రం అందుకున్న తర్వాత మరియు పునాది దశలో ఉన్నప్పుడు మొదటి విడత నిధులు విడుదల అవుతాయి. ఆ తర్వాత, నిర్మాణం రూఫ్ లెవల్ (కప్పు) వరకు పూర్తయిన అనంతరం రెండవ విడత, ఇంటి నిర్మాణం పూర్తిగా పూర్తయి, కిటికీలు/తలుపులు బిగించిన అనంతరం మూడవ విడత నిధులు లభిస్తాయి. చివరగా, ఇంటి నిర్మాణం పూర్తి అయిన తర్వాత, అది పూర్తి నివాసయోగ్యంగా ఉన్నట్టు నిర్ధారించిన అనంతరం నాల్గవ మరియు చివరి విడత నిధులు అందించి, మొత్తం రూ. 2.5 లక్షల సహాయం పూర్తవుతుందని ఆయన తెలిపారు. ఈ దశలవారీ చెల్లింపు విధానం వలన నిధులు సరైన విధంగా కేవలం నిర్మాణానికి మాత్రమే ఉపయోగపడతాయని మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్, స్థానిక మున్సిపల్ అధికారులు, ముఖ్య నాయకులు, పీఎంఏవై లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ ఆయుధాలతో హత్యాయత్నం

- నిందితుడిని అరెస్ట్ చేసిన కౌటాల పోలీసులు...
- బీహార్ నుంచి ఆయుధాలు కొనుగోలు, వ్యాపారి పై హత్యకు ప్రయత్నం , పోలీసులకు చిక్కిన నిందితుడు...




**కొమరం భీమ్ ఆసిఫాబాద్:డిసెంబర్ 02** :నిందితుల నుండి ఒక పిస్తోల్, ఒక తపాంచ, రెండు మ్యాగ్జిన్లు స్వాధీనం.కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన పత్రికా సమావేశంలో వివరాలు జిల్లా ఎస్పీ నితికా పంత్, వెల్లడించారు.

అక్రమ ఆయుధాలు కొనుగోలు చేసి, బెదిరింపు లేఖలు రాసి హత్యాయత్నం చేసిన నిందితుని అరెస్టు చేసి, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ గారు, కౌటాల పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో వివరాలు వెల్లడించారు.2025సెప్టెంబర్ 18న కౌటాల మండలం కు చెందిన ఒక భాదితుడు, ఎవరో గుర్తు తెలియని వ్యక్తి జూన్ నెల 12 వ తారీకు న తనయొక్క ఫెర్టిలైజర్ షాప్ షెట్టర్ కు, 50 లక్షల రూపాయలు చంద్రపూర్, మహారాష్ట బస్ స్టాండు కి వచ్చి, సాయంత్రం కల్లా ఇవ్వాలని, లేనిచో మరియు ఇట్టి విషయాన్ని పోలీసు వారికి గాని ప్రెస్ వారికి గాని తెలిపిన చో, భాధితున్ని లేదా అతని కుటుంబ సభ్యులను తుపాకి తో కాల్చి చంపుతామని లేఖ రాసి పెట్టినాడు అని, 2025సెప్టెంబర్ 26న రోజున ఫోన్ చేసి డబ్బులు ఇవ్వకపోతే చంపుతామని బెదిరించినాడని .,సెప్టెంబర్ 152025 రోజున భాదితుని తమ్ముడు బైకు పై తన ఇంటికి వెళ్తుండగా, మార్గ మద్యలో లైటు ఫోకస్ మొఖం పై కొట్టి, ఆపడానికి ప్రయత్నించగా, ఆపకుండా వెళ్ళడం తో, పెద్దగా శబ్దం చేసి చంపడానికి ప్రయత్నించినాడని దరఖాస్తు ఇవ్వగా దాని మీద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి, నేరస్తుడు అయిన కుర్బంకర్ అజయ్, తండ్రి:బండు, వయస్సు: 31 సంవత్సరాలు, గ్రామం కౌటిసాండ్గాప్న ఈరోజు ఉదయం ముత్తమ్పేట క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న కౌటాల పోలీసులు అరెస్ట్ చేసి, నిందితుని వద్ద నుండి ఒక పిస్తోల్, ఒక తపంచా (దేశి కట్ట), రెండు మ్యాగజిన్ లు, 15 చిన్న బుల్లెట్ లు ( పిస్టోల్ కి చెందినవి), ఒక పెద్ద బుల్లెట్ (తపంచా కి చెందినది), మరియు ఐదు ఖాళీ కోకలు, సెల్ ఫోన్, ఒక బైకు మరియు ఇతర వస్తువులు స్వాదిన పర్చుకొనయినది.

నేరస్థుడు నేరం చేసిన విధానం... నేరస్తుడు అయిన కుర్బంకర్ అజయ్, తండ్రి:బండు, వయస్సు: 31 సంవత్సరాలు, గ్రామం కౌటి%-%సాండ్గాప్ అను అతను సులువుగా తక్కువ సమయం లో , ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యం తో హిందీ సినిమాలు చూసి ప్రేరణ పొంది బాగా డబ్బున్న వారిని బెదిరించి, భయపెట్టి అవసరమైతే చంపి అయినా ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించుకుని, .2025 జూన్11/12 న రాత్రి సమయం నందు బెదిరింపు లేఖలు రాసి, 50 లక్షలు ఇవ్వాలని లేనిచో బాధితుడిని మరియు అతని కుటుంబ సభ్యులను చంపుతామని, రెండు లెటర్లు రాసి భాదితుడి యొక్క ఫెర్టిలైజర్ షాప్ షెట్టర్ కు పెట్టినాడు. కానీ బాధితుడు స్పందించకపోవడంతో యూట్యూబ్ నందు పిస్టోలు, తపంచా లాంటి మారణాయుధాలు బీహార్ లో దొరుకుతాయని తెలుసుకుని, అక్కడికి జులై చివరి వారంలో వెళ్లి ఆగస్టు మొదటి వారం వరకు అక్కడే ఉండి బాబు సాహెబ్ కుమార్ అనే వ్యక్తి దగ్గర నుంచి రూపాయలు 55,000 చెల్లించి ఒక పిస్టోలు, రెండు మ్యాగజైన్లు దీనికి సంబంధించిన 20 బుల్లెట్లు మరియు ఒక తపంచ, దీనికి సంబంధించిన ఒక బుల్లెట్ కొనుగోలు చేసి అక్కడే షూటింగ్ నేర్చుకొని మూడు బుల్లెట్లు అక్కడే ప్రాక్టీస్ లో ఫైర్ చేసి అట్టి ఖాళీ కోకలను తీసుకుని తన ఇంటికి వచ్చినాడు. ప్రాణహిత నది ఒడ్డున ఒక బుల్లెట్ గాలి లోకి ఫైర్ చేసి ప్రాక్టీస్ చేసినాడు. 2025 సెప్టెంబర్ 26 రోజున కాగజ్నగర్ నుండి మహారాష్ట్రకు వెళ్ళు ట్రైన్ లో ఎక్కి అందులో ఒక గుర్తు తెలియని వ్యక్తి యొక్క ఫోన్ తీసుకొని,బాధితునికి ఫోన్ చేసి డబ్బులు చెల్లించని యడల చంపేస్తామని బెదిరించినాడు, అయినా బాధితుడు స్పందించకపోవడంతో 2025అక్టోబర్ 15 న రాత్రి 07-00 గంటలకు బాధితుని తమ్ముడిని చంపాలని ఉద్దేశంతో పిస్టోల్లో రెండు బుల్లెట్లు నింపుకొని మార్గమధ్యలో వేచి చూసి భాదితుని తమ్ముడు రాగానే అతని ముఖము పైన లైట్ ఫోకస్ పెట్టి అతను అని గ్రహించి ఒక బుల్లెట్ ఫైర్ చేసినాడు కానీ అది గురి తప్పడంతో అక్కడి నుండి పారిపోయినాడు. 2025 డిసెంబర్ 02న బాధితుడు లేదా అతని కుటుంబ సభ్యులు వారి ఫెర్టిలైజర్ షాపుకు ఉదయం వస్తారని తెలుసుకొని ఎలాగైనా కాల్చి చంపాలని, ఉద్దేశంతో పిస్టోలు మరియు మూడు బుల్లెట్లు తీసుకొని బైకుపై వెళ్తుండగా మార్గమధ్యలో ఎన్నికల సందర్భంగా వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు పట్టుబడి తన నేరాన్ని ఒప్పుదల చేసినాడు. ఇట్టి కేసు దర్యాప్తు ను కాగజ్నగర్ డిఎస్పి వహిదుద్దీన్ ఆద్వర్యం లో చేపట్టడం జరిగినది. ఇట్టి దర్యాప్తు కు కృషి చేసిన కౌటాల సీఐ బి. సంతోష్ కుమార్, కౌటాల ఎస్.ఐ డి. చంద్రశేఖర్, కాగజనగర్ రూరల్ ఎస్.ఐ సందీప్, పోలీస్ సిబ్బంది రమేష్, సాయిరాజ్, దుర్గ ప్రసాద్, దీపక్ లను ఎస్పి నితిక పంత్ అభినందించారు..

## తన ఓటు రాలేదని హైకోర్ట్ లో పిటిషన్ దాఖలు చేసిన దామారచర్ల మహిళ



**దామరచర్ల : డిసెంబర్ 2,** నల్లగొండ జిల్లా దామరచర్ల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమ ఓట్లు ఓటర్ లిస్టులో రాలేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు పిటీషనర్ బంటు రేణుక శ్రీ తరపున కోర్టులో బలమైన వాదనలు వినిపించిన హైకోర్టు సీనియర్ న్యాయవాది జి.కరుణాకర్ రెడ్డి

తక్షణమే తమ నామినేషన్లను స్వీకరించేందుకు అధికారులకు హైకోర్టు ఆదేశాలుఈ సందర్భంగా హైకోర్టు సీనియర్ న్యాయవాది జి ,కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ పిటిషనర్ బంటు రేణుక శ్రీ తరపున వాదనలు వినిపిస్తూ మహబూబ్నగర్ జిల్లా నుండి నల్గొండ జిల్లా దామరచర్ల గ్రామ పంచాయతీకి తమ ఓట్లను బదిలీ చేసుకోగా అట్టి ఓట్లను ప్రస్తుత ఓటర్ లిస్ట్ లో పేర్లు నమోదు కాకపోవడంతో బంటు రేణుక శ్రీ 2025 డిసెంబర్ 1, నాడు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా ఇట్టి పిటిషన్ పై ప్రభుత్వం తరఫున, పిటిషనర్ తరపున వాదనలు విన్న అనంతరం తక్షణమే

తన నామినేషన్ను స్వీకరించవలసిందిగా ప్రభుత్వం తరపున న్యాయవాదులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం జరిగింది

# పల్స్ పోలియో పై శిక్షణా కార్యక్రమం

- పల్స్ పోలియో ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి: డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు




**పార్వతీపురం మన్యం జిల్లా. డిసెంబర్ 2.:** పార్వతీపురం,డిసెంబర్2: ఈ నెల 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై రీ ఓరియంటేషన్ శిక్షణను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ఎన్జీఓ హెూం లో వైద్యాధికారులు,ఆరోగ్య పర్యవేక్షకులకు మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్వేలెన్స్ వైద్య అధికారి డాక్టర్ జాన్ పవర్ ప్రజంటేషన్ ద్వారా పల్స్ పోలియో కార్యాచరణపై శిక్షణ అందించారు. జిల్లాలో కార్యక్రమ నిర్వహణపై డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాదుల నుండి పిల్లలను రక్షించేందుకు వ్యాక్సిన్ ఎంతో ఆవశ్యకమైనదని,చిన్నారుల భవిష్యత్ ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వపల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదనీ , జిల్లాలో కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు ఈ శిక్షణ సద్వినియోగం కావాలని, క్షేత్ర స్థాయి వైద్య సిబ్బందికి శిక్షణను అందించి పల్స్ పోలియో శతశాతం పూర్తి చేయడమే లక్ష్యంగా వారిని సంసిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఐదేళ్ల లోపు పిల్లల జాబితా,కార్యాచరణ సంబంధిత మైక్రో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. హైరిస్క్ ప్రాంత నివాసితులు గుర్తించాలన్నారు. కోల్డ్ చైన్ నిర్వహణ సమర్థవంతంగా ఉండేలా ముందస్తుగా చూసుకోవాలన్నారు. ఇప్పటి నుండే ప్రజల్లో అవగాహన కల్పించి పల్స్ పోలియో ఆవశ్యకతపై తెలియజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిఐఓ డా. విజయ మోహన్,ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారులు డా టి. జగన్ మోహనరావు, డా. రఘుకుమార్, డా.వినోద్ కుమార్, డా.సూర్య కౌశిక్,వైద్యాధి కారులు, సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రోజూ ఈ ఆహారాలను తినండి.. మీ జుట్టు వేగంగా పెరుగుతుంది.. జుట్టు అసలు రాలదు..



ప్రస్తుతం చాలా మంది అనేక రకాల జుట్టు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. వాటిల్లో జుట్టు రాలడం కూడా ఒకటి. జుట్టు రాలిపోయేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. థైరాయిడ్, ఒత్తిడి, ఆందోళన, కాలుష్యం, దీర్ఘకాలిక వ్యాధులు ఉండడం, మందులను అధికంగా వాడడం వంటి వాటితోపాటు పోషకాహార లోపం వల్ల కూడా ఈ సమస్య వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం చాలా మంది సరైన ఆహారాలను తినడం లేదు. బయటి ఫుడ్ను ఎక్కువగా తింటున్నారు. దీని కారణంగా చాలా మందిలో పోషకాహార లోపం సమస్య తలెత్తుతోంది. ఇది జుట్టు రాలేందుకు కారణం అవుతోంది. అయితే రోజూ మనం తినే ఆహారాల విషయంలో పలు మార్పులు చేసుకుంటే జుట్టు రాలే సమస్యను చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. మనం తినే ఆహారాలే మన జుట్టు పెరుగుదలను ప్రభావితం చేస్తాయి. కనుక పోషకాలు ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది.జుట్టు రాలిపోయేందుకు ప్రధాన కారణం మన శరీరంలో తగినంత మోతాదులో మినరల్స్ లేకపోవడమే అని చెప్పవచ్చు. ముఖ్యంగా ఫోలేట్, ఐరన్తోపాటు విటమిన్లు ఎ, సి తక్కువగా ఉండడం లేదా లోపం వల్ల జుట్టు రాలిపోతుంది. కనుక ఈ పోషకాలు మనకు లభించేలా చూసుకోవాలి. ఇందుకు గాను రోజూ పాలకూర జ్యూస్ను తాగాలి. పాలకూరలో అధికంగా పోషకాలు ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్లు ఎ, సి, క్యాల్షియం, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తాయి. కనుక రోజూ పాలకూర జ్యూస్ను తాగుతుంటే ఫలితం ఉంటుంది. అలాగే రోజూ దాల్చిన చెక్కను ఆహారంలో భాగం చేసుకుంటే జుట్టు పెరుగుదలకు ఎంతో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్క పొడిని మీరు తినే ఆహారాలపై చల్లి తినవచ్చు. లేదా ఈ చెక్కను నీటిలో వేసి మరిగించి తాగవచ్చు. దీని వల్ల కేవలం జుట్టు పెరగడమే కాకుండా షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి.గింజలు, విత్తనాలు..ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే గింజలు, విత్తనాలను రోజూ తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా బాదంపప్పు, పిస్తా, వాల్ నట్స్, జీడిపప్పు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, అవిసె గింజలు, చియా సీడ్స్ను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తాయి. అలాగే గుండెను కూడా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ గింజలు, విత్తనాల్లో విటమిన్ ఇ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జుట్టును సంరక్షిస్తుంది. శిరోజాలు పెరిగేలా చేస్తుంది. అలాగే సోయాబీన్ ఉత్పత్తులను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. సోయా టోఫు, సోయా పాలు, సోయా గింజలను తీసుకోవాలి. వీటిల్లో ఉండే క్యాల్షియం, ఐరన్, ఇతర పోషకాలు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.కోడిగుడ్లు, చేపలు..రోజూ ఒక కోడిగుడ్డును ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి బయోటిన్ అధికంగా లభిస్తుంది. ఇది జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. కోడిగుడ్లలో ప్రోటీన్లు, జింక్, సెలీనియం అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి కూడా శిరోజాలను సంరక్షిస్తాయి. అలాగే వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటున్నా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఇతర ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్ డి ఉంటాయి. ఇవన్నీ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. ఇలా ఆయా తగ్గించుకోవచ్చు.

## ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రని మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆహ్వానం పలికిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు



**పార్వతీపురం మన్యం జిల్లా. డిసెంబర్ 2. :** ఈనెల 5వ తేదీన పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరగబోయే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రను కళాశాల ప్రిన్సిపాల్ శైలజరాణి,ఆకుల రాజు అధ్యాపకులు ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెగా పేరెంట్స్, టీచర్స్ 3.0 తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. దీంతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్

- ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర




**పార్వతీపురం మన్యం జిల్లా. డిసెంబర్ 2. :** ప్రజలు విన్నవించే ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ను నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్రను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో ప్రజలు ఎమ్మెల్యేకు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గంలో గల సీతానగరం, బలిజి పేట, పార్వతీపురం మండలం, పట్టణానికి సంబంధించిన పలువురు ఇల్లు,

పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, విద్యుత్ సమస్యలు, భూసమస్యలు కాలువలు పలు సమస్యలపై వినతలు అందించారు. తక్షణ పరిష్కారానికి ఈ వినతులను పరిశీలించి సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు.

## మార్చి 16 నుంచి తెలంగాణలో టెన్త్ ఎగ్జామ్స్

- సర్కార్ కు ప్రతిపాదనలు పంపిన ఎస్ఎస్సీ బోర్డు




**హైదరాబాద్ : నవంబర్ 2,** రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలను వచ్చే ఏడాది మార్చి16 నుంచి ప్రారంభించేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. పలు తేదీలతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు ఇటీవలే సర్కారుకు పంపించారు. ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి13తో మెయిన్ సబ్జెక్టుల పరీక్షలు పూర్తికానున్నాయి. ఆ పరీక్షల హడావుడి తగ్గిన వెంటనే, రెండు రోజుల గ్యాప్ ఇచ్చి మార్చి16 నుంచి టెన్త్ పరీక్షలు స్టార్ట్ చేయాలని ఆఫీసర్లు ప్లాన్ చేశారు. ఇదే నెలలో ఉగాది, శ్రీరామనవవి, రంజాన్, మహావీర్ జయంతి తదితర పండుగలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులపై ఒత్తిడి పడకుండా, చదువుకునేందుకు వీలుగా ఒక్కో పేపర్ కు మధ్యలో కనీసం ఒకటి లేదా రెండు రోజులు సెలవు ఉండేలా టైం టేబుల్ డిజైన్ చేశారు. ఈ లెక్కన మార్చి 16న మొదలయ్యే పరీక్షలు.. ఏప్రిల్ మొదటి వారం వరకు కొనసాగే అవకాశం ఉంది. అయితే, సర్కార్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే.. ఒకటి రెండు రోజుల్లో అధికారిక షెడ్యూల్ రిలీజ్ కానుంది.

## పడిపూజలో పాల్గొన్న ప్రముఖులు



**తుర్కయాంజల్ : డిసెంబర్ 2,** :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో నూతన రిసార్ట్ ఫంక్షన్ హాల్ ను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. అనంతరం అయ్యప్ప మహా పడిపూజలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖులు గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, ఆదిభట్ల మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పదవికి కొప్పు శ్రీశైలం నామినేషన్ దాఖలు





**ఆమనగల్లు : డిసెంబర్ 2,** :ఆమనగల్లు మండల పరిధిలోని చింతల పల్లి గ్రామ యూవ నాయకుడు కొప్పు శ్రీశైలం నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం మూడో రోజు నామినేషన్లలో భాగంగా తన మద్దతు దారులతో కలిసి ఆయన రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు.

# టీమ్ఇండియాలో ఏం జరుగుతోంది బీసీసీఐ ఆందోళన



ముంబై: స్వదేశంలో దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడుతున్న కీలక తరుణంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి .. టీమ్ఇండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌తో పాటు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో కీలక సమావేశం ఏర్పాటుచేసింది. బుధవారం రాయ్‌పూర్‌లో జరగాల్సిన రెండో వన్డేకు ముందు ఈ ఇద్దరితోనూ సమావేశమవనున్నట్టు బోర్డు వర్గాలు తెలిపాయి. ఏడాదికాలం వ్యవధిలో భారత టెస్టు జట్టుకు రెండు వైట్‌వాష్‌లు ఎదురవడం, డ్రెస్సింగ్ రూమ్‌లో విభేదాలకు తోడు సీనియర్లు రోహిత్, కోహ్లీతో గంభీర్ కమ్యూనికేషన్ గ్యాప్‌పై వదంతులు వ్యాపిస్తున్న వేళ ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. బీసీసీఐ సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా, సంయుక్త కార్యదర్శి ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా ఈ మీటింగ్‌కు హాజరవనున్నారు. అయితే బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ ఈ మీటింగ్‌కు హాజరవుతాడా? లేదా? అన్నదానిపై మాత్రం స్పష్టత లేదు.నిరుడు టీ20లకు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీ.. ఈ ఏడాది టెస్టులకూ గుడ్‌బై చెప్పారు. ఈ దిగ్గజాల రిటైర్మెంట్ వెనుక పరోక్షంగా గంభీర్ హస్తమున్నదని గతంలో పుకార్లు షికార్లు చేశాయి. అదీగాక ఒక్క ఫార్మాట్‌లోనే ఆడుతున్న రోకోతో గంభీర్‌కు విభేదాల కారణంగా డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం దెబ్బతింటున్నదన్న విమర్శలూ లేకపోలేదు. ఇది జట్టు ప్రదర్శనపై పడే ప్రభావం ఉండటంతో బీసీసీఐ తక్షణ చర్యలకు ఉపక్రమించినట్టు సమాచారం.అదీగాక రోకో భవిష్యత్‌పైనా ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో బుధవారం నాటి మీటింగ్‌లో దీనిపై చర్చించే అవకాశమున్నట్టు తెలుస్తున్నది. ఇక టెస్టుల్లో గంభీర్ అనుసరిస్తున్న వ్యూహాలు, జట్టు ప్రదర్శన నానాటికీ తీసికట్టుగా మారుతున్న వేళ.. బీసీసీఐ అతడి నుంచి వివరణ కోరనుందని బోర్డు వర్గాల వినికిడి! టెస్టులకు కోచ్‌గా గంభీర్‌ను తప్పించాలన్న విమర్శలు ఎక్కువవుతున్న నేపథ్యంలో ఈ సమావేశంలో ఏయే అంశాలు చర్చకు వస్తాయనేది ఆసక్తికరం.ఇదే విషయమై బీసీసీఐ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ.. 'స్వదేశంలో టెస్టుల సందర్భంగా మైదానం లోపల, వెలుపల జట్టు వ్యూహాలు గందరగోళపరిచే విధంగా ఉన్నాయి. భారత జట్టు తదుపరి టెస్టు సిరీస్ 8 నెలల తర్వాత ఆడనుంది. ఈ నేపథ్యంలో మేం మరింత స్పష్టత, ముందస్తు ప్రణాళికను కోరుతున్నాం' అని తెలిపాడు. అంతేగాక వచ్చే ఏడాది టీ20 వరల్డ్ కప్, 2027లో వన్డే వరల్డ్ కప్ జరగాల్సి ఉన్న నేపథ్యంలో ఆ టోర్నీల నాటికి జట్టు అంతర్గత సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తాము భావిస్తున్నట్టు ఆయన చెప్పాడు.

# కేంద్రం సంచలన నిర్ణయం ఇక ఇండియాలో నాలుగు బ్యాంకులే




కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. బ్యాంకింగ్ రంగంలో మరో భారీ మార్పుకు శ్రీకారం చుడుతోంది. బ్యాంకుల మలి విడత విలీన ప్రక్రియను చేపట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఐదేళ్ల క్రితం 27 ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసి 12కు తగ్గించారు. అయితే ఈ 12 బ్యాంకుల విలీన ప్రక్రియ చేపట్టి నాలుగు బ్యాంకులుగా చేయాలని కేంద్ర ఆర్థికశాఖ సమాలోచనలు చేస్తోంది. 2026-27 ఆర్థిక సంవత్సరం కల్లా ఈ నిర్ణయాన్ని అమల్లోకి తీసుకురావాలని సన్నాహాలు చేస్తోంది. బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్న కేంద్రం.. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని చూస్తోంది. అందుకనుణంగా అడుగులు వేస్తోంది.విలీనం తర్వాత కేవలం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా-యూనియన్ బ్యాంక్ విలీనం తర్వాత ఏర్పడే మరో బ్యాంక్ మాత్రమే ఉండనున్నాయి. అంటే ఇండియాలో ఇక నాలుగు ప్రభుత్వ రంగ బ్యాంకులను మాత్రమే మనం చూడనున్నామన్నమాట. తొలుత చిన్న బ్యాంకులను పెద్ద బ్యాంకుల్లో విలీనం చేయనున్నారు. ఆనంతరం వాటిని నాలుగు బ్యాంకులను ఏర్పాటు చేయనున్నారు. ఎస్‌బీఐలో ఇండియన్ బ్యాంక్, యూకో బ్యాంక్ విలీనం చేయనుండగా.. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలను కలిపి ఒకే బ్యాంక్‌గా మార్చనున్నారు. ఇక ఎస్‌బీఐ, పీఎన్‌బీ, బీఓబీల్లో విలీనం చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఆర్థికశాఖ విలీన ప్రక్రియ ఎలా చేపట్టాలనే దానిపై కసరత్తు చేస్తుండగా.. అనంతరం కేబినెట్ ఆమోదానికి పంపనున్నారు.కేబినెట్ ఆమోదం తెలిపిన తర్వాత ప్రధానమంత్రి కార్యాలయానికి ఫైల్ వెళ్లనుంది. అంతేకాకుండా బ్యాంకుల విలీనంపై సెబీ నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రణాళికలు తయారుచేస్తున్నారు. భారత్‌కు ప్రపంచస్థాయి బ్యాంకులు అవసరమంటూ ఇటీవల ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆమె వ్యాఖ్యలతో బ్యాంకుల విలీనంపై మళ్లీ చర్చ మొదలైంది. బ్యాంకుల మలి విడత విలీనం మళ్లీ ఉంటుందని నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలు మరింత బలం చేకూర్చాయి.

# కేన్ విలియమ్సన్ ఖాతాలో భారీ రికార్డు




న్యూజిలాండ్ స్టార్ ఆటగాడు కేన్ విలియమ్సన్ ఓ భారీరికార్డును సొంతం చేసుకున్నాడు. క్రైస్ట్‌చర్చ్‌లో (డిసెంబర్ 2)వెస్టిండీస్, కివీస్ మధ్య తొలి టెస్ట్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌తొలి ఇన్నింగ్స్‌లో 102 బంతుల్లో 6 ఫోర్ల సాయంతో 52 పరుగులు చేసి కేన్ విలియమ్సన్ ఔటయ్యాడు. ఈ క్రమంలో విండీస్‌పై టెస్ట్‌ల్లో 1000 పరుగులు పూర్తి చేసుకున్న రెండో న్యూజిలాండ్ ఆటగాడిగా కేన్(1022) రికార్డుల్లోకెక్కాడు. కేన్‌కు ముందు రాస్ టేలర్(1136) మాత్రమే ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ లోనే కేన్ మరో ఘనత కూడా సొంతం చేసుకున్నాడు. టెస్ట్‌ల్లో విండీస్‌పై అత్యధిక 50 ప్లస్ స్కోర్లు చేసిన ప్లేయర్‌గా నాథన్ ఆస్టల్ రికార్డును సమం చేశాడు. కేన్, నాథన్ ఇద్దరూ కరేబియన్ జట్టుపై టెస్టుల్లో చెరో 8 అర్ధ శతకాలు చేశారు.వెస్టిండీస్‌పై తరపున అత్యధిక టెస్ట్ పరుగులు రాస్ టేలర్- 1136 కేన్ విలియమ్సన్ - 1022 గ్లెన్ టర్నర్ - 855 కాంగ్డన్ - 764 నాథన్ ఆస్టల్ - 715ఇక ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. తొలి టెస్టులో న్యూజిలాండ్ తడబాటుకు లోనైంది. 120 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్ డెవాన్ కాన్వే డకౌటయ్యాక కేన్ విలియమ్సన్, కెప్టెన్ లాథమ్ (24) కాసేపు నిలకడగా బ్యాటింగ్ చేశారు. 94 పరుగుల జట్టు స్కోర్ వద్ద కేన్ ఔట్ కావడంతో పరిస్థితి మారిపోయింది. ఆ తరువాత వెంటనే లాథమ్ కూడా పెవిలియన్ చేరాడు. మరో 8 పరుగుల వ్యవధిలో రచిన్ రవీంద్ర (3) కూడా జేడెన్ సీల్స్ ఔట్ చేశాడు. మరో 17 పరుగుల తర్వాత విల్ యంగ్ (14) కూడా పెవిలియన్‌కు చేరాడు. విండీస్ బౌలర్లలో రోచ్, సీల్స్, లేన్, ఓజే షీల్డ్స్ తలో వికెట్ తీయగా.. గ్రీవ్స్ 2 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం 60 ఓవర్లకు ఆరు వికెట్లు కోల్పోయి కివీస్ జట్టు 192 పరుగలు చేసింది. ప్రస్తుతం క్రీజ్ లో బ్రేస్‌వెల్(31), నాథన్ స్మిత్(18) క్రీజ్‌లో ఉన్నారు.

# 20 ఏళ్ల హోమ్ లోన్ ఈఎంఐ 11 ఏళ్లకే క్లోజ్



సొంతింటి కల అందరికీ ఉంటుంది. మంచి ఇల్లు కట్టుకుని కుటుంబంతో హాయిగా గడపాలని కలలు కంటూ ఉంటారు. ధరలన్నీ పెరిగిన క్రమంలో సొంత ఇల్లు కట్టుకోవాలంటే లక్షలతో కూడుకున్న పని. సామాన్య, మధ్యతరగతి ప్రజలకైతే సొంతిల్లు నిర్మించుకోవడం పెద్ద కష్టమేనని చెప్పాలి. కొంతమంది అప్పు తెచ్చుకుని లేదా బ్యాంక్ నుంచి హోమ్ లోన్ తీసుకుని ఇల్లు నిర్మించుకుంటారు. హోమ్ లోన్ కావాలంటే మీ స్థిరాస్తులు తాకట్టు పెట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం చాలా ప్రాసెస్ ఉంటుంది. హోమ్ లోన్ ఈఎంఐ 20 ఏళ్ల వరకు ఉంటుంది. ఇన్ని సంవత్సరాలు కట్టాలన్నా మీకు భారమే అనిపిస్తుంది. అయితే కొన్ని ట్రిక్స్ పాటిస్తే 20 ఏళ్ల ఈఎంఐని కేవలం 11 ఏళ్లలోనే మీరు పూర్తి చేయొచ్చు. దీని వల్ల మీకు డబ్బులు కూడా ఆదా అవుతాయి.ఈఎంఐ పెంచుకోండిమీ జీతం ప్రతీ సంవత్సరం పెరుగుతుంటే.. ఈఎంఐ కూడా పెంచుకోండి. ఇలా ప్రతీ ఏడాది మీరు పెంచుకోవడం వల్ల మీ లోన్‌ను వీలైనంత తక్కువ సంవత్సరాల్లో తీర్చవచ్చు. ఏడాదికి 5 శాతం పెంచుకుంటూ వెళ్లండి. అంతేకాకుండా మీరు 20 ఏళ్లు ఈఎంఐ రూపంలో చెల్లించాలంటే వడ్డీ కూడా ఎక్కువ కట్టాల్సి ఉంటుంది. అదేకాకుండా ముందే క్లోజ్ చేసుకుంటే మీకు వడ్డీ మిగులుతుంది. ఉదాహరణకు మీరు హోమ్ లోన్ రూ.60 లక్షల లోన్ తీసుకుని కాల వ్యవధి 20 ఏళ్లు నిర్ణయించుకున్నారనుకుందాం. మీరు కట్టే ఈఎంఐలో ఎక్కువ భాగం వడ్డీకే పోతుంది. అసలు చాలా స్లోగా తగ్గుతూ ఉంటుంది. ఇలా కట్టుకుంటూ పోతే వడ్డీ పోనూ పదేళ్ల తర్వాత కూడా రూ. 42 లక్షల 60వేలు చెల్లించాల్సి ఉంటుంది. అయతే ప్రతీ ఏడాది ఈఎంఐ కట్టే అమౌంట్ పెంచుకుంటూ పోతే మీరు 11 ఏళ్లల్లోనే లోన్ కంప్లీట్ చేసే అవకాశం ఉంటుంది.అదనపు ఈఎంఐ చెల్లించండిఇక మీరు కట్టాల్సిన ఈఎంఐ కంటే ప్రతీ ఏడాదిలో ఒక అదనపు ఈఎంఐ చెల్లించండి. దీని వల్ల మీ లోన్ టెన్యూర్ తగ్గిపోవడమే కాకుండా త్వరగా చెల్లించడం ద్వారా వడ్డీ కూడా ఆదా అవుతుంది. మీరు బ్యాంక్ బ్రాంచ్‌ను సంప్రదిస్తే మీ ఈఎంఐ అమౌంట్‌ను పెంచుతారు. మీకు హోమ్ లోన్ ఉండి ఈఎంఐ ఎక్కువ కట్టే స్తోమత ఉంటే ఈ ట్రిక్ పాటించడం బెటర్. దీని ద్వారా మీకు డబ్బులు చాలా ఆదా అవ్వడమే కాకుండా లోన్ త్వరగా తీరిపోతే మీకు టెన్షన్ తగ్గుతుంది.

# ఐపీఎల్‌కు మరో స్టార్ ప్లేయర్ దూరం




పీఎల్(2026)కి ముందు మరో ఊహించని పరిణామం ఎదురైంది. కేకేఆర్ స్టార్ ఆల్‌రౌండర్ మొయిన్ అలీ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్ వేలానికి ముందు ఐపీఎల్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. ఇప్పటికే కేకేఆర్ డేంజరెస్ ప్లేయర్ ఆండ్రీ రస్సెల్‌కూడా ఐపీఎల్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా మొయిన్ అలీ కూడా అదే బాటలో వెళ్లాడు. ఇటీవల రిటెన్షన్ ప్రక్రియలో భాగంగా రస్సెల్ తో పాటు మొయిన్ అలీని కేకేఆర్ వదిలేసింది. కేకేఆర్ ఫ్రాంచైజీ తనను వదిలించుకోవడం( 2026)తో ఐపీఎల్ మొత్తానికే గుడ్‌బై చెప్పేశాడు. తదుపరి సీజన్ వేలంలోనూ తన పేరు కూడా నమోదు చేసుకోలేదుకేకేఆర్ వద్దనుకోవడంతో మొయిన్ మనస్థాపం చెందినట్లున్నట్లు సమాచారం. ఐపీఎల్ 2025)లో అతను ఆరు మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడి.. కేవలం ఐదు పరుగులు మాత్రమే చేశాడు. అలానే కేవలం ఆరు వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. ఇలా గత సీజన్ లో మొయిన్ పూర్తిగా విఫలమయ్యాడు. దీంతో రాబోయే సీజన్ కోసం అతన్ని రిటైన్ చేసుకోవకూడదని ఫ్రాంచైజీ నిర్ణయించుకుంది. గత ఐపీఎల్ మెగా వేలంలో మొయిన్ అలీని కేకేఆర్ రూ. 2 కోట్లకు కొనుగోలు చేసింది. కాగా మరోవైపు మొయిన్ అలీ ఐపీఎల్‌ను కాదని పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఈమేరకు తన ఇన్‌స్టా ఖాతాలో ఓ పోస్ట్ చేశాడు. పీఎస్ఎల్ 2026కి అందుబాటులో ఉంటానని స్పష్టం చేశాడు.ఈ ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ ఐదేళ్ల తర్వాత పాకిస్థాన్ సూపర్ లీగ్()లో ఆడనున్నాడు. 2020లో చివరిగా అతను ముల్తాన్ సుల్తాన్స్ జట్టు తరఫున ఆడాడు. కాగా, ఐపీఎల్ 2026కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ మొయిన్ అలీ, ఆండ్రీ రసెల్‌తో పాటు చాలామంది స్టార్ ఆటగాళ్లను వదిలేసింది. ఆ ఫ్రాంచైజీ విడుదల చేసిన ఆటగాళ్లలో గత సీజన్( 2025) వేలంలో రూ. 23.75 కోట్ల రికార్డు ధర దక్కించుకున్న వెంకటేష్ అయ్యర్‌ను సైతం కేకేఆర్ వదిలేసింది. వీరితో పాటు టీ20 స్పెషలిస్ట్‌లు అయిన డికాక్, స్పెన్సర్ జాన్సన్, నోర్జే, రహ్మానుల్లా గుర్బాజ్‌ను కూడా వేలానికి వదిలేసింది.

# భయపెట్టిన బంగారం, వెండి ధరలు



ప్రపంచ ఆర్థిక పరిణామాలకు అనుగుణంగా దేశీయంగా బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కొనసాగుతున్నాయి. డిసెంబర్ 2, 2025 నాటికి హైదరాబాద్, విజయవాడ, ముంబై, ఢిల్లీ, చెన్నైతో పాటు ఇతర ప్రధాన నగరాల్లో పసిడి, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి పరిశీలిద్దాం.ఈ ధరల్లో జీఎస్టీ, టీసీఎస్, ఇతర స్థానిక పన్నులు, తయారీ ఛార్జీలు చేర్చలేదు. జ్యువెలరీ షాపులను బట్టి ధరల్లో స్వల్ప (హైదరాబాద్/విజయవాడలో 1 గ్రాము ధర) ఈరోజు బంగారం ధరలు నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగాయి.24 క్యారెట్లు (1 గ్రాము): నిన్నటి ధర రూ.12,982 కాగా, నేడు రూ.13,049 (ంరూ. 67) వద్ద ట్రేడ్ అవుతోంది.22 క్యారెట్లు (1 గ్రాము): నిన్నటి ధర రూ. 11,900 కాగా, నేడు రూ. 11,960 (ంరూ. 60) వద్ద ఉంది.తెలుగు రాష్ట్రాలలోని ముఖ్య నగరాలైన హైదరాబాద్, విజయవాడతోపాటు దేశంలోని పలు నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం..ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,36,640 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,19,760 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,490 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,19,610 వద్ద ఉంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,490 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,19,610 వద్ద ఉంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,490 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,19,610 వద్ద ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,31,680 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,20,710 వద్ద ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,490 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,19,610 వద్ద ఉంది.గమనిక: పైన పేర్కొన్న ధరలు పన్నులు, తయారీ ఛార్జీలు లేకుండా ప్రామాణిక ధరలు మాత్రమే. స్థానిక నగల దుకాణాలలో ధరలు కొద్దిగా మారవచ్చు.ఈ క్రమంలో బంగారం ధరలపై మరో షాకింగ్ న్యూస్ వచ్చింది. మరికొన్ని వారాల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆరు నుంచి ఏడు వారాల తర్వాత బంగారం ధరలు మరింత చేయనున్నాయని బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గత వారం బంగారం ధరలు 3 శాతం పెరిగాయి. ఈ వారం సరికొత్త రికార్డును సృష్టించే అవకాశముందని చెబుతున్నారు. పది గ్రాములకు రూ.5 వేల వరకు పెరగొచ్చనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఇండియాలో పెళ్లిళ్ల సీజన్‌తో పాటు %ఖూ% సెంట్రల్ బ్యాంక్ త్వరలో వడ్డీ రేటును తగ్గించే అవకాశముంది. ఇక రష్యా, నాటో, ఉక్రెయిన్ మధ్య వివాదం ముదురుతోంది. ఈ కారణాలు బంగారం ధరల పెరుగుదలకు దారితీయవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి.ఈ సంవత్సరంలో బంగారం ధరలు 60 శాతం పెరిగాయి. అక్టోబర్ 17న దేశ ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది.ఈ వారంలో మరింత గరిష్ట స్థాయికి చేరుకునే ఛాన్స్ ఉందని బిజినెస్ వర్గాలు అంచనా కడుతున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే బంగారం ప్రియులకు షాక్‌గా చెప్పుకోవచ్చు.వెండి ధరలు.బంగారంతో పాటు వెండి ధరలు కూడా పెరుగుదల ధోరణిని కొనసాగిస్తున్నాయి.కిలో వెండి ధర: రూ. 1,88,0001 గ్రాము వెండి ధర: రూ. 188 మార్కెట్ ట్రెండ్స్.డిసెంబర్ 2025 నెల ప్రారంభంలోనే బంగారం, వెండి ధరలు బలమైన పెరుగుదలను కనబరుస్తున్నాయి.ధరల పెరుగుదలకు కారణాలు: పెరుగుతున్న అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు (), ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకుల () నుంచి భారీ స్థాయిలో బంగారం కొనుగోళ్లు పెరగడం, ద్రవ్యోల్బణం () భయాలు వంటివి విలువైన లోహాల ధరలను పెంచడానికి దోహదపడుతున్నాయి.భవిష్యత్ అంచనాలు: మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం, డిసెంబర్ నెలలో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నెలలో 10 గ్రాముల పసిడి ధర ఆల్ టైమ్ రికార్డును చేరుకోవచ్చని, రాబోయే రోజుల్లో రూ. 1,35,000 మార్కును కూడా దాటే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.వెండి డిమాండ్: పారిశ్రామిక రంగంలో (ముఖ్యంగా సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు) వెండికి డిమాండ్ పెరగడం వలన దాని ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి.పసిడి, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కొనుగోలు చేసే ముందు స్థానిక జ్యువెలరీ షాపులలో

బుధవారం, డిసెంబర్ 03, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# తప్పు మాది కాదు ప్రేక్షకులదే



సినిమావోళ్ల గల్లాపెట్టెలు మునుపటిలా నిండట్లేదంటే.. బాక్సాఫీసులు బొత్తిగా ఖాళీ ఐపోతున్నాయంటే.. థియేటర్లు ఖాళీ సీట్లతో బోసిపోతున్నాయంటే.. అసలు కారణం ఏమై ఉంటుంది..? ఓటీటీలు, పైరసీలు కాదు.. మరోటేదో ఉంది. ఏమిటది? ఫిలిమ్ ఇండస్ట్రీ రెవిన్యూకి గండికొట్టే ఆ విలన్లు ఎవరై ఉంటారు?అదీ మేటర్..! తప్పు మాది కాదు.. మీదే..! మీ మెదళ్లలోనే ఏదో పురుగు చేరింది.. అనేశారు ప్రొడ్యూసర్ నాగవంశీ. వారానికి వంద సినిమాలు రిలీజైనా చూసి తరించేవాళ్లు నైన్‌టీస్‌లో ఆడియన్స్. మరి, ఆ మేజిక్ ఇప్పుడేమైంది, ఎక్కడికి పోయింది.. అన్న ప్రశ్నకు ఆయనిచ్చిన ఎమోషనల్ రియాక్షన్ ఇది. నైన్‌టీస్‌లో ఆడియెన్స్ వేరు, ఇప్పటి ఆడియన్స్ వేరు.. ఇండస్ట్రీకి ద్రోహం చేసే పైరసీగాళ్లకే రాబిన్‌హుడ్స్‌గా ఎలివేషన్లిస్తున్నారంటే.. తప్పెక్కడ జరుగుతున్నట్టు? అన్నది నాగవంశీ పాయింట్. తప్పంతా సోషల్ మీడియాదే. నాసిరకం రీల్స్ చూసీచూసీ మన మెదళ్లను వాటికే అప్పగించేస్తున్నామా? అదే రియల్ ఎంటర్టైన్‌మెంట్ అనుకుని ఆ భ్రమల్లోనే బతికేస్తున్నామా? సినిమా ఒరిజినాలిటీని, థియేటర్లో సినిమా చూస్తే దక్కే ఫీల్‌ని చేతులారా పోగొట్టుకుంటున్నామా? ఎపిక్ మూవీ టీమ్ ప్రమోషనల్ ఈవెంట్‌లో కనిపించిన ఎమోషన్స్ ఇవి. మొత్తానికి తత్వం బోధపడినట్టుంది సగటు సినిమా ప్రొడ్యూసర్‌కి.మరొక్క మాటలో చెప్పాలంటే ప్రేక్షకుల బుర్రలు బాగా పాడైపోయాయి. పైరసీ బకాసురుడు ఐబొమ్మ రవికే కటౌట్లు కట్టి, హ్యాష్‌ట్యాగులు పెట్టి పైకి లేపే రేంజ్‌కి చేరింది ఆడియన్స్ మైండ్‌సెట్. మేం కరెక్టే.. ఆడియన్సే విలన్లు%ొా% సోషల్ మీడియాతోనే దెబ్బయిపోతున్నాం%ొా% అని కడుపు చించుకుని కాళ్లమీద పడేసుకున్నారు నాగవంశీ. తర్వాత సర్దుకున్నారు. టంగ్ స్లిప్పయిందంటూ లెంపలేసుకున్నారు. పైరసీతో వసూళ్లు తగ్గాయన్న బాధ కంటే, తమ కడుపుకొట్టిన ఖల్‌నాయక్ ఐబొమ్మ రవిని హీరోగా చేసిన సోషల్ మీడియాతోనే ప్రొడ్యూసర్ల కడుపు తరుక్కుపోయేలా చేసినట్టుంది.

# ఆదరించినందుకు ధన్యవాదాలు



టాలీవుడ్‌లో ప్రస్తుతం అందరి దృష్టి సమంత రెండో పెళ్లి మీదే ఉంది. నాగచైతన్యతో విడాకులు, మయోసైటిస్ నుంచి కోలుకున్న అనంతరం సమంత దాదాపుగా తెలుగు తెరకు దూరమైంది. అడపాదడపా సినిమాలు చేస్తున్నా పూర్తి స్థాయిలో మాత్రం టాలీవుడ్‌పై దృష్టిపెట్టలేదు. నాగచైతన్య కూడా హీరోయిన్ శోభిత ధూళిపాళను పెళ్లి చేసుకుని సెటిల్ అయ్యారు.తాజాగా రాజ్ నిడిమోరును పెళ్లి చేసుకుని అందరికీ షాకిచ్చింది సమంత. పెళ్లి ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి వైరల్ అయ్యాయి. కాగా, సమంత రెండో పెళ్లి చేసుకున్న తర్వాత నాగచైతన్య చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. నాగచైతన్య, సమంత విడాకుల వార్తలు బయటకు వచ్చినప్పటి నుంచి చాలా మంది సమంతను ట్రోల్ చేస్తూనే ఉన్నారు.నాగచైతన్య మంచివాడని, సమంత కారణంగానే విడాకులు జరిగాయని కూడా సోషల్ మీడియాలో చర్చ జరిగింది. ఏది ఏమైనా వారిద్దరూ విడిపోయారని, ఇక ఈ చర్చ అనవసరమని చాలా మంది కామెంట్లు చేశారు. అయితే, సమంత రెండో పెళ్లి చేసుకున్న సమయంలో ఈ చర్చ మరోసారి మొదలైంది. చైతన్య మంచివాడని, ఫ్యామిలీ మ్యాన్ 2 నుంచే సామ్ రిలేషన్‌లో ఉన్నందున చై, సామ్ మధ్య వివాదం మొదలై విడాకుల వరకు వెళ్లిందనే వార్తలు మరోసారి ఊపందుకున్నాయి.ఇక, ఈ ట్రోలింగ్స్ కొనసాగుతున్న సమయంలో నాగచైతన్య సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అయ్యింది. తాను నటించిన వెబ్ సిరీస్ దూత విడుదలై రెండు సంవత్సరాలు పూర్తయ్యింది. ఈ సందర్భంగా ఆ సిరీస్ ని హిట్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపాడు చై. 'ఒక నటుడిగా విభిన్నంగా, నిజాయితీగా కథను ఎంపిక చేసుకుని, ఉత్తమమైన నటన కనబరిస్తే ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు అని నిరూపించిన సిరీస్ దూత. సినీ ప్రేమికులు ఆ ఎనర్జీని తీసుకుని మళ్లీ తిరిగి ఆ నటుడికి అంతే బలాన్ని, ఉత్సాహాన్ని ఇస్తారు. దూత రిలీజ్ అయ్యి రెండేళ్లు అయ్యింది. దానిని సాధ్యం చేసిన టీమ్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు' అని చెప్పాడు నాగచైతన్య.కాగా, ఈ పోస్ట్‌పై పలువురు కామెంట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో పెద్దగా స్పందించని చై.. సరిగ్గా సమయానికి పోస్ట్ చేయడం సూపర్ అని ఒకరు.. సామ్‌తో విడాకులు ఎందుకు అయ్యాయో అర్థమైందని మరొకరు కామెంట్లు పెడుతున్నారు.

# తెలుగులో ఆ హీరోలంటే చాలా ఇష్టం 'బజరంగీ భాయిజాన్' ఫేమ్ హర్షాలి



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2: తాండవం' 2, 3 రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందరర్భంగా ఈ చిత్రంల కీలక పాత్ర పోషించిన హర్షాలి మల్హోత్రా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.నందమూరి నటసింహం బాలకృష్ణ? నటిస్తోన్న లేటెస్ట్ సినిమా 'అఖండ 2: తాండవం'. డైరెక్టర్ బోయపాటి శీను తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా మూవీ డిసెంబర్ 05న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఇందులో బజరంగీ భాయిజాన్ చైల్డ్ ఆర్టిస్ట్ హర్షాలీ మల్హోత్రా ఓ కీలక పాత్రలో నటిస్తోంది.ఈ చిత్రంలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది–చాలా ఎక్సైటింగ్ గా ఉంది. దాదాపు పదేళ్ళ తర్వాత మళ్లీ నేను థియేటర్స్ కి వస్తున్నాను. ఈ చిత్రంలో జనని అనే క్యారెక్టర్ లో కనిపిస్తాను. తను చాలా స్వీట్, కేరింగ్. తనకి అఖండ బ్లెస్సింగ్స్ ఉంటాయి. జనని లైఫ్ ఎప్పుడు డేంజర్ లో ఉన్న అఖండ తనకోసం వస్తారుచాలా పాత్రలు వచ్చాయి. అయితే నేను ఒక మంచి పాత్ర కోసం ఎదురు చూశాను. అలాంటి సమయంలో అఖండ2 అవకాశం వచ్చింది. లెజెండరీ నందమూరి బాలకృష్ణ? గారితో నటించడం ఒక గొప్ప అవకాశం. నేను ఇలాంటి అవకాశం కోసమే ఎదురు చూశాను. మీరు బాలకృష్ణ? గారి సినిమాలు చూశారా? నేను బాలకృష్ణ? గారి సినిమాలు చూశాను. భగవత్ కేసరి, వీరసింహారెడ్డి, డాకు మహారాజ్, అఖండ ఎలా ఎన్నో సినిమాలు చూశాను. అఖండ అదుతంగా అనిపించింది. బోయపాటి గారి డైరెక్షన్ అమేజింగ్.బాలక ృష? గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది? –బాలకృష్ణ? గారు వెరీ కూల్. ఒక లెజెండరీ యాక్టర్ తో కలిసి నటించడం అంటే మొదట చాలా నెర్వస్ ఫీల్ అయ్యాను. అయితే ఆయన చాలా కేరింగ్ పర్సన్. నన్ను ఎంతో ప్రోత్సహించారు. ఒక ఫ్యామిలీ మెంబర్ లాగానే చూసుకున్నారు. బాలకృష్ణ? గారు వెరీ ఎనర్జిటిక్, అన్ స్టాపబుల్‌షూటింగ్లో మీరు ఎదుర్కొన్న చాలెంజెస్ ఏమిటి? –మైనస్ డిగ్రీస్ ఉన్న కొన్ని లొకేషన్స్ లో సూట్ చేసాము. అంత చలి ప్రదేశాలలో షూటింగ్ వెరీ చాలెంజింగ్. అలాగే ఈ సినిమాలో యాక్షన్ స్టంట్స్ కూడా చేశాను.బజరంగీ భాయిజాన్ తర్వాత వచ్చిన గ్యాప్ లో ఎలా సమయాన్ని గడిపారు? –స్టడీస్ పై ఫోకస్ చేశాను. అలాగే కథక్ నేర్చుకున్నాను. ఒక మంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్నప్పుడు ఈ సినిమా రావడం అదృష్టంగా భావించాను.తెలుగు ఇండస్ట్రీకి రావడం ఎలా అనిపించింది? చాలా ఆనందంగా ఉంది. నా రెండో సినిమానే తెలుగు సినిమా కావడం, ఒక లెజెండరీ యాక్టర్ తో నటించడం అదుతమైన అనుభూతి.బోయపాటి గారితో పనిచేయడం ఎలా అనిపించింది? –బోయపాటి గారు ఎంతో కేర్ తీసుకున్నారు. షూటింగ్ చేస్తున్నప్పుడు నెర్వస్ గా ఫీల్ అయితే నువ్వు తప్పకుండా చేయగలవని ఎంతో ప్రోత్సహించేవారు. సన్నివేశం పూర్తయిన తర్వాత అదుతంగా చేసావని అభినందించేవారు. ఆయన ప్రోత్సాహం నాలో మరింత ఎనర్జీని నింపింది. జననీ పాత్ర కోసం బోయపాటి గారు నన్ను ఎంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానుసల్మాన్ ఖాన్ తో కలిసి నటించిన జ్ఞాపకాలు గుర్తు ఉన్నాయా? –సల్మాన్ ఖాన్ గారితో చాలా అందమైన జ్ఞాపకాలు ఉన్నాయి. మేం టేబుల్ టెన్నిస్ ఆడేవాళ్ళం .చాలా సరదాగా ఉండేది. అలాగే బాలయ్య గారితో కూడా చాలా మంచి ఫన్ మూమెంట్స్ ఉన్నాయి .ఆయన షూటింగ్లో ఎనర్జీ కోసం కషాయం తాగమని చెప్పేవారు. కానీ నాకు అల్లం అంటే ఇష్టం ఉండదు.(నవ్వుతూ) ఆయన ఒక ఫ్యామిలీ మెంబర్ లానే చూసుకున్నారు.తెలుగులో మీకు ఇష్టమైన స్టార్స్ ఎవరు? –బాలయ్య గారు, అల్లు అర్జున్ గారు, ప్రభాస్ గారు.మీకు ఎలాంటి క్యారెక్టర్స్, డైరెక్టర్స్ తో పనిచేయాలని ఉంది? –నాకు సంజయ్ లీలా బన్సాలీ గారి సినిమాలో చేయాలని ఉంది. ఆయన హీరోయిన్స్ ని చూపించే విధానం చాలా అదుతంగా ఉంటుంది. అలాగే నాకు అన్ని రకాల జానర్స్ చేయాలనీ వుంది. మంచి కాంబినేషన్స్ లో మెయిన్ లీడ్ గా చేయాలని ఉంది. అలాగే ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ చేయాలని ఉంది.

# ఏం అందంరా బాబు కంటి చూపుతోనే మాయచేస్తోందిగా

అందాల చిన్నది అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు తాజాగా స్టైలిష్ డ్రెస్‌లో తన క్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.అందాలచిన్నది టాలీవుడ్ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఈ ముద్దుగుమ్మ చాలా సింపుల్‌గా ఉంటూ వరసగా బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటూ దూసుకెళ్తుంది. ప్రేమమ్ మూవీతో తెలుగు చిత్రపరిశ్రమకు పరిచయమైన చిన్నది అనుపమ. ఈ అమ్మడు ఈ మూవీతోనే తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మ ఆఆ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించి, తన నటనతో మరోసారి అందిరినీ కట్టి పడేసింది .అందాలచిన్నది టాలీవుడ్ ముద్దుగుమ్మ అనుపమ



పరమేశ్వరన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. ఈ ముద్దుగుమ్మ చాలా సింపుల్‌గా ఉంటూ వరసగా బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటూ దూసుకెళ్తుంది. ప్రేమమ్ మూవీతో తెలుగు చిత్రపరిశ్రమకు పరిచయమైన చిన్నది అనుపమ. ఈ అమ్మడు ఈ మూవీతోనే తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మ ఆఆ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించి, తన నటనతో మరోసారి అందిరినీ కట్టి పడేసింది.ఇక ఈ మూవీ తర్వాత శతమానం భవతితో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ బ్యూటీ చేసిన ప్రతి సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు కూడా క్యూ కట్టాయి. దీంతో ఉన్నది ఒక్కటే జిందగీ, కార్తికేయ2, 18 పేజీస్, టెల్లు స్క్వేర్, పరదా, ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది.ఇక ఈ మూవీ తర్వాత శతమానం భవతితో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ బ్యూటీ చేసిన ప్రతి సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు కూడా క్యూ కట్టాయి. దీంతో ఉన్నది ఒక్కటే జిందగీ, కార్తికేయ2, 18 పేజీస్, టెల్లు స్క్వేర్, పరదా, ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది.ముఖ్యంగా చాలా రోజుల వరకు అంతగా గ్లామర్ పాత్రలు చేయని ఈ బ్యూటీ టిల్లు స్క్వేర్ మూవీతో గ్లామర్ గేట్స్ ఓపెన్ చేసింది. తన హాట్ లుక్స్‌తో వావ్ అనిపించింది. ఈమూవీలో ఈ అమ్మడు, లిల్లీ పాత్రలో నటించి, తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. ఇక ఈ మూవీ తర్వాత కూడా ఈ బ్యూటీ వరసగా సినిమాలు చేసి మంచి సక్సెస్ అందుకుంది.ముఖ్యంగా చాలా రోజుల వరకు అంతగా గ్లామర్ పాత్రలు చేయని ఈ బ్యూటీ టిల్లు స్క్వేర్ మూవీతో గ్లామర్ గేట్స్ ఓపెన్ చేసింది. తన హాట్ లుక్స్‌తో వావ్ అనిపించింది. ఈమూవీలో ఈ అమ్మడు, లిల్లీ పాత్రలో నటించి, తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. ఇక ఈ మూవీ తర్వాత కూడా ఈ బ్యూటీ వరసగా సినిమాలు చేసి మంచి సక్సెస్ అందుకుంది.ముఖ్యంగా చాలా రోజుల వరకు అంతగా గ్లామర్ పాత్రలు చేయని ఈ బ్యూటీ టిల్లు స్క్వేర్ మూవీతో గ్లామర్ గేట్స్ ఓపెన్ చేసింది. తన హాట్ లుక్స్‌తో వావ్ అనిపించింది. ఈమూవీలో ఈ అమ్మడు, లిల్లీ పాత్రలో నటించి, తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. ఇక ఈ మూవీ తర్వాత కూడా ఈ బ్యూటీ వరసగా సినిమాలు చేసి మంచి సక్సెస్ అందుకుంది.ముఖ్యంగా చాలా రోజుల వరకు అంతగా గ్లామర్ పాత్రలు చేయని ఈ బ్యూటీ టిల్లు స్క్వేర్ మూవీతో గ్లామర్ గేట్స్ ఓపెన్ చేసింది. తన హాట్ లుక్స్‌తో వావ్ అనిపించింది. ఈమూవీలో ఈ అమ్మడు, లిల్లీ పాత్రలో నటించి, తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. ఇక ఈ మూవీ తర్వాత కూడా ఈ బ్యూటీ వరసగా సినిమాలు చేసి మంచి సక్సెస్ అందుకుంది.తాజాగా పర్పుల్ కలర్ డ్రెస్‌లో స్టైలిష్ లుక్‌లో కనిపించి, ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీనికి సంబంధించిన ఫొటోస్ ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.తాజాగా కలర్ డ్రెస్‌లో స్టైలిష్ లుక్‌లో కనిపించి, ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. దీనికి సంబంధించిన ఫొటోస్ ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# హైదరాబాద్‌లో మరొక ఫిల్మ్ సిటీ



తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం వినోదం, పర్యాటకం రంగాల్లో పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 8%–%9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు దేశ%–%విదేశాల నుండి భారీ స్పందన లభిస్తోంది.బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకోనున్నారు. రిలయన్స్ గ్రూప్ తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతోంది. రిలయన్స్?కు చెందిన వెంటారా యానిమల్ రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్, వైల్డ్ లైఫ్ కన్జర్వేటరీ .. నైట్ సఫారి ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది. ఈ ప్రాజెక్టుతో రాష్ట్ర పర్యాటక రంగం రూపురేఖలు మారనున్నాయి.ఫుడ్‌లింక్ ఎఫ్ అండ్ బీ హోల్డింగ్స్ కంపెనీ రూ.3వేల కోట్లతో ఫ్యూచర్ సిటీలో మూడు హోటళ్లు నిర్మించేందుకు ఒప్పందం చేసుకోనున్నారు. ఈ కీలక ఒప్పందాలపై ఈ గ్లోబల్ సదస్సులో సంతకాలు కానున్నాయి.

# ఆ ఇద్దరూ మళ్లీ సేఫ్

బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 తుది అంకానికి చేరుకుంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాల్టీ షో ఇప్పటికే 13 వారానికి చేరుకుంది. అంటే మరో రెండు వారాల్లో ఈ షోకు ఎండ్ కార్డ్ పడనుందన్న మాట. దీంతో టాప్– 5 కంటెస్టెంట్స్ ఎవరు? గ్రాండ్ ఫినాలేకి ఎవరు వెళతారు? బిగ్ బాస్ కప్పు ఎవరు కొడతారన్న దానిపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రస్తుతం బిగ్ బాస్ హౌస్ లో ఎనిమిది మంది కంటెస్టెంట్స్ మాత్రమే మిగిలారు. ఈ వారం ఇద్దరిని ఎలిమినేట్ చేసి ఆరుగురితో గ్రాండ్ ఫినాలే నిర్వహించే అవకాశముందని తెలుస్తోంది. ఇక ఎప్పటిలాగే ఈ వారం నామినేషన్స్ కూడా హోరా హోరీగా సాగాయి. ఈసారి షుగర్‌తో చేసిన సీసాని తల మీద కొట్టి నామినేట్ చేయాలని బిగ్‌బాస్ కంటెస్టెంట్లకు చెప్పాడు. దీంతో హౌస్‌మేట్స్ మధ్య గట్టిగానే వార్ నడిచింది. ముందుగా ఇమ్మానుయేల్ రీతూ–డీమాన్ ఇద్దరినీ నామినేట్ చేశాడు. అలానే భరణి.. సంజన, డీమాన్ ఇద్దరినీ నామినేట్ చేశాడు. అలానే రీతూ ఏమో సుమన్ శెట్టిని నామినేట్ చేసింది. ఇలా మొత్తానికి నామినేషన్స్ ప్రక్రియ పూర్తయ్యేసరికి మొత్తం ఆరుగురు లిస్ట్‌లో చేరారు.కాగా ముందు భరణి ముందు నామినేషన్స్‌లో లేడు. అయితే కళ్యాణ్‌కి ఒకరిని సేవ్ చేసి నామినేషన్స్‌లో లేని మరొకరిని స్వాప్ చేసే పవర్ బిగ్ బాస్ ఇచ్చినట్లు తెలిసింది. దీంతో కళ్యాణ్.. ఇమ్మానుయేల్‌ని సేఫ్ చేసి ఆ ప్లేస్‌లో భరణిని నామినేషన్స్‌లో చేర్చినట్లు తెలిసింది. అలా ఇమ్మూ ఈ వారం నామినేషన్స్ నుంచి సేవ్ అయ్యాడు. భరణి అడ్డంగా బుక్ అయ్యాడని తెలుస్తోంది. ఇక కెప్టెన్ గా ఉన్న కళ్యాణ్ కూడా ఈ వారం ఎలిమినేషన్స్ నుంచి సేఫ్ అయినట్టే. వీరిద్దరు కాకుండా తనూజ, భరణి, డిమాన్ పవన్, సంజన, సుమన్ శెట్టి, రీతూ చౌదరి నామినేషన్స్ లో ఉన్నారు. దీనికి సంబంధించి ఇవాళ్టి రాత్రి ఎపిసోడ్ లో ఫుల్ క్లారిటీ రానుంది.డేంజర్ జోన్ లో సుమన్ శెట్టి..ఇక ఈ వారం నామినేషన్స్ లిస్ట్ గమనిస్తే రీతూ చౌదరి, సుమన్ శెట్టి డేంజర్ జోన్‌లో నిలిచే ఛాన్స్ ఎక్కువ కనిపిస్తుంది. రీతూకు బయటి నుంచి ఫ్యాన్స్ సపోర్ట్ ఎక్కువగా ఉంది.. కాబట్టి మరీ ముఖ్యంగా సుమన్ శెట్టి తన ఆట తీరును మెరుగుపర్చుకోకపోతే ఈ వారం ఎలిమినేట్ అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com